# లోకల్ గైడ్
జాతీయ దినపత్రిక
LOCAL NEWS GOBAL FOCUS
LGTV
తెలంగాణ www.localguidenews.com RNI No:APBIL/2013/50718 ఆంధ్రప్రదేశ్

ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 14, | సంచిక ,134 | పేజీలు -12 | గురువారం - 12 - మార్చి - 2026 | వెల రూ.2/-

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal, Yadadri Bhuvanagiri



లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094


## తెలంగాణ నూతన గవర్నర్‌గా శివ్ ప్రతాప్ శుక్లా ప్రమాణ స్వీకారం

- తెలుగులో ప్రమాణం చేసి అందరినీ ఆశ్చర్యపరిచిన శుక్లా
- ప్రమాణం చేయించిన హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్ కుమార్
- కార్యక్రమానికి హాజరైన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, ఉన్నతాధికారులు
- ఈ నెల 16 నుంచి ప్రారంభమయ్యే బడ్జెట్ సమావేశాల్లో గవర్నర్ ప్రసంగం



హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర నూతన గవర్నర్‌గా శివ్ ప్రతాప్ శుక్లా బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. హైదరాబాద్‌లోని రాజ్‌భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్ కుమార్ ఆయనతో ప్రమాణం చేయించారు. అయితే, ఉత్తరప్రదేశ్‌కు చెందిన శుక్లా అనూహ్యంగా మిగతా.. 2లో

## గల్ఫ్ దేశాల్లో ఉద్రిక్తతలు తెలంగాణ వాసుల పాలిట శాపంగా మారాయి



- యుద్ధ క్షేత్రంలో చిన్నపిల్లలు, సామాన్యులు ప్రాణాలు కోల్పోతున్నారని హరీశ్ ఆవేదన
- ఈ అశాంతి త్వరగా ముగిసిపోవాలని ఆకాంక్షించిన మాజీ మంత్రి
- యుద్ధం వల్ల నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటుతున్నాయన్న హరీశ్

## గ్రామీణాభివృద్ధి, చిన్నారుల సంక్షేమానికి ప్రాధాన్యం

- రాబోయే మూడు సంవత్సరాల్లో రాష్ట్రంలో శాశ్వత భవనాలు లేని గ్రామ పంచాయతీలు అన్నింటికీ శాశ్వత భవనాలు నిర్మించాలని ఆ మేరకు పంచాయతీరాజ్ శాఖ ప్రణాళికలు సిద్ధం చేసుకుని ముందుకు పోవాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు.
- డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో ప్రీ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా మంత్రులు జూపల్లి కృష్ణారావు, సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, గడ్డం వివేక్‌లతో కలిసి ఆయా శాఖల సమావేశాలు నిర్వహించారు.
- స్థలాలు అందుబాటులో ఉన్నచోట తహసీల్దార్ కార్యాలయాలు, ఎంపీడీవో కార్యాలయాలు కలిపి నిర్మించే అవకాశాలు పరిశీలించాలని సూచించారు.
- అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారుల ఆరోగ్యంపై దృష్టి పెట్టాలని సూచించారు.
- చిన్నారుల మెదడు బలంగా ఎదిగేందుకు అవసరమైన పౌష్టిక ఆహారంతో పాటు బోధనా పద్ధతులతో వారికి తర్ఫీదు ఇవ్వాలని సూచించారు.



- ఉపాధి కల్పించే విధంగా అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లలో కోర్సులు రూపొందించాలని, గ్లోబల్ సమ్మిట్ సందర్భంగా ఎంఓయూ కుదుర్చుకున్న కంపెనీలను సంప్రదించి అందుకు అనుగుణంగా ఏటీసీ సెంటర్లలో కోర్సులు ప్రవేశపెట్టాలని సూచించారు.

రాబోయే మూడు సంవత్సరాల్లో రాష్ట్రంలో శాశ్వత భవనాలు లేని గ్రామ పంచాయతీలు అన్నింటికీ శాశ్వత భవనాలు నిర్మించాలని ఆ మేరకు పంచాయతీరాజ్ శాఖ ప్రణాళికలు సిద్ధం చేసుకుని ముందుకు పోవాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో ప్రీ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా మంత్రులు జూపల్లి కృష్ణారావు, సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, గడ్డం వివేక్‌లతో కలిసి మిగతా 2లో



## దానం, కడియంలకు క్లీన్ చిట్ ఇవ్వడంపై కేటీఆర్ ఫైర్

- ఇది ప్రజాస్వామ్యంపై బహిరంగ దాడి అన్న కేటీఆర్
- కాంగ్రెస్ పార్టీ తరపున ఎంపీగా పోటీ చేసిన వ్యక్తికి క్లీన్ చిట్ ఇచ్చారని మండిపాటు
- ప్రజాస్వామ్య విలువలు ఎక్కడున్నాయని ప్రశ్న

## రాష్ట్రాన్ని చంద్రబాబు అప్పుల ఊబిలోకి నెట్టారు

- బడ్జెట్‌లో అన్నీ మోసపూరిత అంకెలే ఉన్నాయన్న జగన్
- తాము ఐదేళ్లలో చేసిన అప్పుల కంటే రెండేళ్లలో చంద్రబాబు ఎక్కువ చేశారని ఆరోపణ
- ట్రెజరీలో మినిమం బ్యాలెన్స్ కూడా ఉండటం లేదని విమర్శ



అమరావతి: ఏపీలో ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను కుప్పకూల్చిందని వైసీపీ అధినేత జగన్ మండిపడ్డారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఈరోజు నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, బడ్జెట్ గణాంకాల నుంచి అవినీతి వరకు పలు అంశాలపై గణాంకాలతో సహా విమర్శలు గుప్పించారు. మిగతా.. 2లో


## ఇరాన్, అమెరికా యుద్ధాన్ని కాంగ్రెస్ పార్టీ రాజకీయానికి ఉపయోగించుకుంటోంది

- ప్రవాస భారతీయుల పరిస్థితి దిగజారేలా కాంగ్రెస్ బాధ్యతారాహిత్య ప్రకటనలు చేస్తోందని ఆగ్రహం
- గల్ఫ్‌లోని పరిస్థితుల కారణంగా మన ఆందోళన సహజమేనన్న ప్రధానమంత్రి
- లక్షలాది మంది భారతీయులు అక్కడ పని చేస్తున్నారన్న మోదీ
- గల్ఫ్ దేశాల్లో ఉన్న భారతీయులను ఒంటరిగా వదలం అన్న నరేంద్ర మోదీ



ఢిల్లీ: ఇరాన్, అమెరికా-ఇజ్రాయెల్ యుద్ధాన్ని కాంగ్రెస్ పార్టీ మన దేశంలో రాజకీయానికి ఉపయోగించుకుంటోందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆగ్రహం వ్యక్తం చేశారు. కేరళ పర్యటనలో ఉన్న ఆయన ఎర్నాకులంలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ, పశ్చిమాసియా దేశాల్లోని ప్రవాస భారతీయుల పరిస్థితి మరింత దిగజారేలా రెచ్చగొట్టే, బాధ్యతారాహిత్య ప్రకటనలు చేస్తోందని మిగతా.. 2లో

## భారత్ వస్తున్న నౌకపై హోర్ముజ్ జలసంధి వద్ద దాడి..



- ముగ్గురు అదృశ్యం
- థాయ్ జెండా కలిగిన కార్గో నౌకపై వెనుక నుంచి దాడి
- గుజరాత్‌లోని కాండ్లా ఓడరేవుకు వస్తుండగా దాడి

## గ్యాస్ కొరత లేదు.. ఆందోళన వద్దు: కేంద్రం కీలక ప్రకటన

మధ్యప్రాచ్య సంక్షోభం నేపథ్యంలో భారత్‌కు రెండు ఎల్ఎన్‌జీ నౌకలు



- హార్ముజ్ జలసంధిపై ఆధారపడకుండా పెరిగిన ముడిచమురు దిగుమతులు
- ఎల్పీజీ సిలిండర్ల కొరత లేదు, ఆందోళన వద్దని కేంద్రం భరోసా
- గృహ, రవాణా అవసరాల గ్యాస్ సరఫరాకు అత్యవసర సేవల చట్టం అమలు

## అమెరికా మిత్ర దేశాల్లోని టెక్ స్థావరాలను లక్ష్యంగా చేసుకోనున్న ఇరాన్



- అమెరికా టెక్ కంపెనీల మౌలిక సదుపాయాలను ధ్వంసం చేయాలని ఐఆర్జీసీ నిర్ణయం
- టెక్ సంస్థల సాంకేతికతను ఉపయోగిస్తున్నందున వీటిని లక్ష్యంగా చేసుకుంటున్న ఇరాన్

## పాలనలో మార్పు రావాలి.. పరిశుభ్రతపై దృష్టి పెట్టండి

### కలెక్టర్లకు సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు

- స్వచ్ఛాంధ్రపై సీరియస్‌గా ఉండాలని, పరిశుభ్రతపై దృష్టి పెట్టాలని సూచన
- సచివాలయ సిబ్బంది బదిలీలపై కలెక్టర్లకు పూర్తి అధికారాలు
- కౌలు రైతులకు రుణాల మంజూరులో అడ్డంకులు తొలగించాలని ఆదేశం
- పాలనలో డీప్ టెక్ వినియోగం పెంచాలని దిశానిర్దేశం




అమరావతి: ఆరు జిల్లాల కలెక్టర్లతో సీఎం చంద్రబాబు నిర్వహిస్తున్న కాన్ఫరెన్స్ సమావేశం కొనసాగుతోంది. ఈ సందర్భంగా పలు శాఖల ఉన్నతాధికారులు తమ నివేదికలను ప్రజెంటేషన్ల రూపంలో సమర్పించారు. ఈ సమావేశంలో స్వచ్ఛాంధ్ర, పాలనలో మిగతా.. 2లో



## ప్రభుత్వం పని చేసేది బిలియనీర్ల కోసం కాదు

- చంద్రబాబునాయుడు ఆసక్తికర వ్యాఖ్యలు
- అమరావతి చెట్లు, పూలతో రమణీయంగా ఉందన్న ముఖ్యమంత్రి
- పాలనలో సాంకేతికతను మరింత తీసుకువచ్చేలా కార్యాచరణ ఉండాలన్న ముఖ్యమంత్రి
- ప్రభుత్వం పేదల అభ్యున్నతి కోసం పని చేస్తుందన్న చంద్రబాబునాయుడు




## భారత్ వస్తున్న నౌకపై హోర్ముజ్ జలసంధి వద్ద దాడి.. ముగ్గురు అదృశ్యం

ఢిల్లీ: హోర్ముజ్ జలసంధి గుండా ప్రయాణిస్తున్న థాయ్ జెండా కలిగిన కార్గో నౌక గుజరాత్‌లోని కాండ్లా ఓడరేవుకు వస్తుండగా దాడి జరిగింది. ఈ కార్గో నౌక యూఏఈలోని పోర్టు నుంచి బయలుదేరి హోర్ముజ్ జలసంధి మీదుగా ప్రయాణిస్తున్నప్పుడు ఈ దాడి జరిగినట్లు రాయల్ థాయ్ నేవీ వెల్లడించింది. ఈ ఘటనలో ముగ్గురు సిబ్బంది కనిపించకుండా పోయారు. మయూరీ నారీ అనే ఆ థాయ్ నౌక ఇరాన్‌కు సమీపంలో ప్రయాణిస్తున్న సమయంలో ఆ నౌక వెనుక భాగం నుండి దాడికి గురైందని రాయల్ థాయ్ నేవీ తెలిపింది. ఈ నౌక యూఏఈలోని ఖలీఫా పోర్ట్ నుంచి కాండ్లా పోర్టుకు బయలుదేరిందని, హోర్ముజ్ వద్ద దాడికి గురి కావడంతో నౌక నుంచి దట్టమైన పొగలు వచ్చాయని వెల్లడించింది. ఇందుకు సంబంధించిన దృశ్యాలను కూడా విడుదల చేసింది. ఈ దాడికి గల కారణాలపై దర్యాప్తు జరుపుతున్నట్లు రాయల్ థాయ్ నేవీ పేర్కొంది. దాడి జరిగిన సమయంలో నౌకలో 23 మంది సిబ్బంది ఉన్నారని, 20 మంది నావికులను ఒమన్ నౌకాదళం రక్షించినట్లు తెలిపింది. గల్లంతైన ముగ్గురి ఆచూకీని గుర్తించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని వెల్లడించింది. ఈ ఘటనకు సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది. ఈ దాడి ఇరాన్ చేసినట్లు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వస్తున్నాయి.

## గ్యాస్ కొరత లేదు.. ఆందోళన వద్దు.. కేంద్రం కీలక ప్రకటన

ఢిల్లీ: ఇరాన్ యుద్ధం కారణంగా మధ్యప్రాచ్యంలో నెలకొన్న తీవ్ర సంక్షోభం ఇంధన సరఫరా వ్యవస్థపై ప్రభావం చూపుతున్న వేళ, కేంద్ర ప్రభుత్వం పటిష్ఠమైన చర్యలకు ఉపక్రమించింది. దేశీయ అవసరాల కోసం రెండు భారీ ద్రవరూప సహజ వాయువు (రాచీ+) కార్గోలు భారత్‌కు బయలుదేరినట్లు ఓ సీనియర్ అధికారి వెల్లడించారు. గ్యాస్ సరఫరాలో అంతరాయం కలగకుండా చూసేందుకు, ప్రభుత్వం అత్యవసర సేవల చట్టాన్ని ప్రయోగించి కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ విషయంపై పెట్రోలియం, సహజ వాయువు మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ సుజాత శర్మ మీడియాతో మాట్లాడారు. "ప్రస్తుతం ముడిచమురు సరఫరాకు ఎలాంటి ఢోకా లేదు. గతంలో హార్ముజ్ జలసంధి మార్గం నుంచి 55 శాతం దిగుమతులు జరిగేవి. ఇప్పుడు ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా 75 శాతం దిగుమతులు చేసుకుంటున్నాం. ప్రభుత్వ రంగ చమురు కంపెనీలు వేర్వేరు దేశాల నుంచి ముడిచమురును సమీకరిస్తున్నాయి" అని ఆమె వివరించారు. మధ్యప్రాచ్య సంక్షోభంతో ప్రజలు ఆందోళన చెంది ఎల్పీజీ సిలిండర్లను ముందుగానే బుక్ చేసుకుంటున్నారని, అయితే ఆ అవసరం లేదని ఆమె స్పష్టం చేశారు. సాధారణంగా 2.5 రోజుల్లోనే సిలిండర్ డెలివరీ అవుతోందని, ఎలాంటి కొరత లేదని భరోసా ఇచ్చారు. ఇరాన్ దాడుల కారణంగా ఖతార్ గ్యాస్ ఉత్పత్తిని నిలిపివేయడంతో సరఫరాపై ఆందోళనలు మొదలయ్యాయి. భారత్‌కు అతిపెద్ద ఎల్ఎన్‌జీ సరఫరాదారు ఖతార్ కావడం గమనార్హం. ఈ పరిణామాలతో సరఫరాదారులు 'ఫోర్స్ మేజర్' నిబంధనలను అమలు చేయడంతో సుమారు 47.4 ఎఎంఎఎం గ్యాస్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. దేశ మొత్తం గ్యాస్ వినియోగం రోజుకు 189 ఎఎంఎఎం కాగా, ఇందులో 97.5 ఎఎంఎఎం దేశీయంగా ఉత్పత్తి అవుతోంది. అయితే, ప్రభుత్వం తీసుకున్న చర్యలతో దేశీయ ఎల్పీజీ ఉత్పత్తి 25 శాతం పెరిగిందని, రిఫైనరీలు 100 శాతానికి పైగా సామర్థ్యంతో పనిచేస్తున్నాయని సుజాత శర్మ తెలిపారు. మరోవైపు కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్‌దీప్ సింగ్ పూరి సైతం మంగళవారం మాట్లాడుతూ, వంట గ్యాస్‌కు ఎలాంటి కొరత లేదని ప్రజలకు హామీ ఇచ్చారు. అత్యవసర సేవల చట్టం కింద, ఇళ్లలో వినియోగించే పైప్డ్ గ్యాస్ , రవాణాకు వాడే సీఎన్‌జీ , ఎల్పీజీ ఉత్పత్తికి తొలి ప్రాధాన్యం ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశించింది. వీటిని "ప్రయారిటీ సెక్టార్-1"గా వర్గీకరించి, ఎట్టిపరిస్థితుల్లోనూ సరఫరా కొనసాగించాలని స్పష్టం చేసింది. ఇంధన భద్రతకు సంబంధించి పరిస్థితిని నిరంతరం సమీక్షిస్తున్నామని, అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని కేంద్రం పేర్కొంది.

## అమెరికా మిత్ర దేశాల్లోని టెక్ స్థావరాలను లక్ష్యంగా చేసుకోనున్న ఇరాన్

ఢిల్లీ: పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. ఇజ్రాయెల్‌తో సంబంధం ఉన్న అమెరికా టెక్ కంపెనీల మౌలిక సదుపాయాలను ధ్వంసం చేయాలని ఇరాన్ రెవెల్యూషనరీ గార్డ్ కోర్ (ఐఆర్జీసీ) నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇరాన్‌పై దాడి కోసం ఈ సంస్థల సాంకేతికతను ఉపయోగిస్తున్నందున వీటిని లక్ష్యంగా చేసుకున్నట్లు ఐఆర్జీసీ అనుబంధ వార్తా సంస్థ తస్నీం న్యూస్ ఏజెన్సీ తెలిపింది. ప్రముఖ సెర్చింజన్ సంస్థ గూగుల్, మైక్రోసాఫ్ట్, ఐబీఎం, ఎన్‌విడియా, ఒరాకిల్, పాలంటీర్ వంటి టెక్ సంస్థలు, గల్ఫ్ దేశాల్లో క్లౌడ్ ఆధారిత సేవలు అందిస్తున్న కొన్ని కార్యాలయాలు ఈ జాబితాలో ఉన్నట్లు తెలిపింది. అమెరికా, ఇజ్రాయెల్‌లకు సంబంధించిన బ్యాంకులు, ఆర్థిక సంస్థలను లక్ష్యంగా చేసుకుంటామని పేర్కొంది. ఇందుకోసం శత్రువులు తమకు స్వేచ్ఛ కల్పించారని అన్నారు. ఆయా ప్రదేశాలకు ఒక కిలోమీటరు పరిధిలో ప్రజలు ఉండవద్దని ఇరాన్ హెచ్చరించింది.

## ప్రభుత్వం పని చేసేది బిలియనీర్ల కోసం కాదు

అమరావతి: మన ప్రభుత్వం పనిచేసేది బిలియనీర్లు, ట్రిలియనీర్ల కోసం కాదనే విషయం అందరూ గుర్తుంచుకోవాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నారు. 6వ జిల్లా కలెక్టర్ల కాన్ఫరెన్సులో ముఖ్యమంత్రి కీలక వ్యాఖ్యలు చేశారు. అమరావతి ప్రాంతంలో రోడ్లకు ఇరువైపులా చెట్లు, పూలతో రహదారులు అత్యంత రమణీయంగా ఉన్నాయని, ఇతర ప్రాంతాల్లో కూడా అందంగా మార్చేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. పాలనలో సాంకేతికతను మరింత తీసుకువచ్చేలా కార్యాచరణ ఉండాలని సూచించారు. డేటా డ్రైవెన్ గవర్నెన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగం కూడా గణనీయంగా పెరగాలని అన్నారు. డిజిటల్ లిటరసీని పెంచాలని ఈ సంవత్సరం లక్ష్యంగా పెట్టుకుందామని సూచించారు. మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్‌ను కూడా ప్రజల్లోకి తీసుకువెళ్లేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు సూచించారు. సెప్టెంబర్‌లో ప్రాజెక్టులు పూర్తి చేసి యాక్షన్ టేకెన్ రిపోర్టు అందరిముందు పెడతామని ముఖ్యమంత్రి అన్నారు. అందుకు అనుగుణంగానే కలెక్టర్లు పెట్టుబడుల ప్రతిపాదనలకు సంబంధించిన ప్రాజెక్టులపై వేగంగా నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. ప్రాజెక్టులన్నీ వచ్చే బాధ్యతను జిల్లా కలెక్టర్లు తీసుకోవాలని పేర్కొన్నారు. మార్చి 23వ తేదీన ఆర్సెలార్మిట్టల్ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయబోతున్నట్లు తెలిపారు. రాయలసీమ స్టీల్ ప్లాంట్ పనులు కూడా త్వరలో ప్రారంభమవుతాయని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. 2028 మార్చిలోగా పూర్తి చేసేలా లక్ష్యం నిర్దేశించుకున్నట్లు తెలిపారు. కొప్పర్తి, ఓర్వకల్లు లాంటి ప్రాంతాలు పారిశ్రామిక క్లస్టర్లుగా తయారు కావాలని ముఖ్యమంత్రి అన్నారు. 175 నియోజకవర్గాల్లో 175 ఎంఎస్ఎంఈలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ప్రజల్లోకి ప్రభుత్వ విధానాలు సమర్థంగా వెళ్లాలని కలెక్టర్లకు సూచించారు. పాపులేషన్ మేనేజ్‌మెంట్ పాలసీపై చర్చ జరగాలని చంద్రబాబునాయుడు అన్నారు. పీ4 కూడా ఒక గేమ్ ఛేంజర్ అని, కానీ రావడానికి కొంత సమయం పడుతుందని అన్నారు. దీని వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉంటాయని తెలిపారు. కలెక్టర్లు పీ4ను మానిటర్ చేయాలని ముఖ్యమంత్రి కోరారు. 2047 నాటికి రూ.55 లక్షల తలసరి ఆదాయం మన లక్ష్యమని అన్నారు. ప్రభుత్వం పని చేసేది మిలియనీర్లు లేదా బిలియనీర్ల కోసం కాదని పేదల అభ్యున్నతి కోసమని ముఖ్యమంత్రి అన్నారు. మహిళా సంఘాలు తయారు చేసే ఉత్పత్తులు స్వయం బ్రాండ్‌తో మార్కెటింగ్ చేసేలా దృష్టి పెట్టాలని అన్నారు. ఇరాన్ సహా ఇతర ప్రాంతాల్లో జరుగుతున్న యుద్ధ ప్రభావాలు మనపై కూడా పరోక్షంగా పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రవాసాంధ్రులు వేర్వేరు దేశాల్లో విస్తరించి ఉన్నారని అన్నారు. కొన్ని ఉత్పత్తుల ధరలు పెరుగుతుంటే, గుడ్లు, అరటి పండు లాంటి ఉత్పత్తుల ధరలు పడిపోతున్నాయని అన్నారు. ప్రత్యామ్నాయ మార్కెట్లకు మన ఉత్పత్తులు చేరుకోవాలని అన్నారు.

## గల్ఫ్ దేశాల్లో ఉద్రిక్తతలు తెలంగాణ వాసుల పాలిట శాపంగా మారాయి

హైదరాబాద్: గల్ఫ్ దేశాల్లో కొనసాగుతున్న ఉద్రిక్తతలు ప్రపంచ శాంతికి ముప్పుగా మారడమే కాకుండా, అక్కడున్న భారతీయులు, తెలంగాణ వాసుల పాలిట శాపంగా మారాయని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. సంగారెడ్డిలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, యుద్ధ క్షేత్రంలో నిరపరాధులైన చిన్నపిల్లలు, సామాన్య ప్రజలు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని అన్నారు. ఈ అశాంతి త్వరగా ముగిసి అంతటా శాంతి వెల్లివిరియాలని ఆయన ఆకాంక్షించారు. ముఖ్యంగా గల్ఫ్ దేశాల్లో జీవనోపాధి పొందుతున్న భారతీయులు, అందునా తెలంగాణ వాసులు ప్రస్తుత పరిస్థితుల్లో అనేక ఇబ్బందులు పడుతున్నారని హరీశ్ రావు గుర్తుచేశారు. యుద్ధం వల్ల నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటుతున్నాయని, దీనివల్ల పేద, మధ్యతరగతి ప్రజల పరిస్థితి దయనీయంగా మారుతోందని పేర్కొన్నారు. కేవలం అంతర్జాతీయ పరిస్థితులే కాకుండా, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై కూడా ఆయన ఈ సందర్భంగా విమర్శలు గుప్పించారు. ముస్లిం సమాజానికి కాంగ్రెస్ ఇచ్చిన హామీలు కేవలం కాగితాలకే పరిమితమయ్యాయని హరీశ్‌రావు మండిపడ్డారు. ఇమామ్‌లు, మౌజన్‌లకు అందాల్సిన నెలసరి భత్యాలను ప్రభుత్వం చెల్లించకుండా ఎగ్గొడుతోందని ఆరోపించారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ముస్లిం పేదలకు రూ. 5 వేల ఆర్థిక సాయం అందించగా, కాంగ్రెస్ దానిని రూ. 10 వేలకు పెంచుతామని చెప్పి ఇప్పుడు మొహం చాటేసిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ సహా పలువురు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## దానం, కడియంలకు క్లీన్ చిట్ ఇవ్వడంపై కేటీఆర్ ఫైర్



హైదరాబాద్: ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై స్పీకర్ గడ్డం ప్రసాద్ ఇచ్చిన క్లీన్ చిట్ ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో కార్చిచ్చు రాజేసింది. దానం నాగేందర్, కడియం శ్రీహరిలపై దాఖలైన పిటిషన్లను స్పీకర్ కొట్టివేయడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిని ప్రజాస్వామ్యంపై జరిగిన బహిరంగ దాడిగా కేటీఆర్ అభివర్ణించారు. కాంగ్రెస్ పార్టీ బీఫామ్ మీద ఎంపీగా పోటీ చేసిన వ్యక్తికే క్లీన్ చిట్ ఇవ్వడం అంటే ప్రజల తీర్పును అపహాస్యం చేయడమేనని ఆయన మండిపడ్డారు. అధికారంలో ఉన్నవారికి అనుకూలంగా రాజ్యాంగ వ్యవస్థలను వాడుకుంటున్నారని, ప్రజాస్వామ్య విలువలు ఎక్కడ ఉన్నాయని ఆయన ప్రశ్నించారు. ఇది కేవలం ఒక తీర్పు కాదని, పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించే చర్య అని, ప్రజలు అన్నీ గమనిస్తున్నారని ఆయన హెచ్చరించారు.

## మల్టీ మిలియన్ డాలర్ల కంపెనీ వంటి బ్రాండింగ్ డ్వాక్రా ఉత్పత్తులకు అవసరం

అమరావతి: మన దేశంలో మల్టీ మిలియన్ డాలర్ల కంపెనీ ఉత్పత్తులకు ఎలాంటి బ్రాండింగ్ లభిస్తుందో డ్వాక్రా ఉత్పత్తులకు అదే స్థాయిలో బ్రాండింగ్ తెచ్చేలా కృషి చేస్తున్నామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నారు. 6వ జిల్లాల కలెక్టర్ల సమావేశం సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డ్వాక్రా, మెప్మాలోని స్వయం సహాయక సంఘాల మహిళలు తయారు చేసిన ఉత్పత్తులను స్వయం పేరిట బ్రాండింగ్ చేశామని అన్నారు. దీని కోసం లోగోను సిద్ధంచేశామని అన్నారు. అమూల్ తరహాలోనే సహకార విధానంలో ఉత్పత్తులకు మార్కెటింగ్ జరగాలని అన్నారు. అమూల్ పాడి రైతుల భాగస్వామ్యంతో నడుస్తోందని గుర్తు చేశారు. బిలియన్ డాలర్ల కంపెనీకి ఉన్నంత క్రెడిబులిటీ డ్వాక్రా మహిళలకు ఉందని అన్నారు. డ్వాక్రా మహిళలు తీసుకునే రుణాలను తప్పకుండా తిరిగి చెల్లిస్తారని ఆయన అన్నారు. డ్వాక్రా మహిళలకు రుణాలు ఇచ్చేందుకు బ్యాంకులు ముందుకు వస్తాయని తెలిపారు. ఇంతటి క్రెడిబులిటీ ఉన్న డ్వాక్రా మహిళల ఉత్పత్తులకు బ్రాండ్ ఎస్టాబ్లిష్ చేయగలిగితే అద్భుతంగా ఉంటుందని అన్నారు. బ్రాండ్ లేకపోతే ఉత్పత్తి విలువ సగానికి తగ్గిపోతుందని అన్నారు. గ్లోబల్ మార్కెట్టుకు చేరేలా డ్వాక్రా ఉత్పత్తుల ప్రమాణాలు పెరగాలని అన్నారు. ఈ ఉత్పత్తులకు ట్రేసబిలిటీ, సర్టిఫికేషన్ కూడా ఉండేలా చూడాలని అన్నారు. 28 జిల్లాలు, 28 బ్రాండ్లను రూపొందించి పోటీని పెంచాలని సూచించారు. స్వయం బ్రాండ్ ఎస్టాబ్లిష్ కావాలంటే నాణ్యతా ప్రమాణాలే అత్యంత కీలకమని అన్నారు.

## ఇరాన్, అమెరికా యుద్ధాన్ని కాంగ్రెస్ పార్టీ రాజకీయానికి ఉపయోగించుకుంటోంది

మొదటి పేజి తరువాయి



కాంగ్రెస్‌పై విమర్శలు గుప్పించారు. గల్ఫ్‌లోని పరిస్థితుల కారణంగా మనం ఆందోళన చెందడం సహజమేనని, అక్కడ లక్షలాది మంది భారతీయులు పని చేస్తున్నారని గుర్తు చేశారు. కానీ ఇక్కడ అధికారంలో ఉన్నది బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే అని అందరూ గుర్తుంచుకోవాలని అన్నారు. మన పౌరులు విదేశాల్లో చిక్కుకున్నప్పుడల్లా వారి క్షేమం కోసం వనరులన్నీ ఉపయోగిస్తుంటామని అన్నారు. మన పౌరులను ఎప్పుడూ ఒంటరిగా వదిలేసేది లేదని స్పష్టం చేశారు. ప్రస్తుతం పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో గల్ఫ్ దేశాల్లోని మన వారికి అవసరమైన సహాయం అందేలా ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నామని వెల్లడించారు. అక్కడి మన దేశ రాయబార కార్యాలయాలు మన పౌరులకు 24 గంటలు అందుబాటులో ఉంటున్నాయని తెలిపారు. మన మిత్ర దేశాలు భారతీయులను జాగ్రత్తగా చూసుకుంటున్నట్లు తెలిపారు. ఇలాంటి సంక్షోభ సమయంలో కాంగ్రెస్ పార్టీ మాత్రం రాజకీయ లబ్ధి కోసం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. ప్రజల్లో ఆందోళనలు రేకెత్తించేలా కాంగ్రెస్ పార్టీ మాట్లాడటం దురదృష్టకరమని అన్నారు. ఈ ప్రచారం కోసం వారు అవసరమైతే రీల్స్ కూడా చేస్తారేమోనని ఎద్దేవా చేశారు. ఆత్మనిర్భర్ భారత్‌ను నిర్మించేందుకు, మేకిన్ ఇండియాను బలోపేతం చేయడానికి పెట్రోలియం రంగాన్ని విస్తరించడం ఎంతో కీలకమని అన్నారు. ఈ యుద్ధం స్వావలంబన అవశ్యకతను మరోసారి నొక్కి చెప్పిందని అన్నారు.

## తెలంగాణ నూతన గవర్నర్‌గా శివ్ ప్రతాప్ శుక్లా ప్రమాణ స్వీకారం

మొదటి పేజి తరువాయి



తెలుగులో ప్రమాణం చేసి అక్కడున్న వారందరినీ ఆశ్చర్యపరిచారు. ఈయన తెలంగాణకు నాల్గవ గవర్నర్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, పలువురు మంత్రులు హాజరయ్యారు. వీరితో పాటు హిమాచల్ ప్రదేశ్ మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు, డీజీపీ బి.శివధర్ రెడ్డి తదితర ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు. ప్రమాణ స్వీకారం అనంతరం గవర్నర్ శుక్లాకు ముఖ్యమంత్రి, ఇతర ప్రముఖులు పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. కాగా, ఈ నెల 16వ తేదీ నుంచి రాష్ట్ర బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో అదే రోజున ఉభయ సభలను ఉద్దేశించి కొత్త గవర్నర్ ప్రసంగించనున్నారు. గతవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, హిమాచల్ ప్రదేశ్ గవర్నర్‌గా ఉన్న శుక్లాను తెలంగాణకు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటివరకు తెలంగాణ గవర్నర్‌గా ఉన్న జిష్ణు దేవ్ వర్మను మహారాష్ట్రకు గవర్నర్‌గా నియమించారు. ఉత్తరప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్‌కు చెందిన శివ్ ప్రతాప్ శుక్లా, విద్యార్థి దశ నుంచే ఏబీవీపీలో చురుకుగా పనిచేశారు. 1989లో తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచి, ఉత్తరప్రదేశ్ ప్రభుత్వంలో పలు కీలక మంత్రిత్వ శాఖలు నిర్వహించారు. అనంతరం 2016లో రాజ్యసభకు ఎన్నికై, కేంద్రంలోని మోదీ ప్రభుత్వంలో ఆర్థిక శాఖ సహాయ మంత్రిగా కూడా సేవలు అందించారు. 2023 ఫిబ్రవరిలో హిమాచల్ ప్రదేశ్ గవర్నర్‌గా బాధ్యతలు చేపట్టారు.

## రాష్ట్రాన్ని చంద్రబాబు అప్పుల ఊబిలోకి నెట్టారు

మొదటి పేజి తరువాయి

పరిపాలనాదక్షుడిగా బిల్డప్ ఇస్తున్న చంద్రబాబు, వాస్తవానికి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారని దుయ్యబట్టారు. కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో అన్నీ మోసపూరిత అంకెలే ఉన్నాయని జగన్ ఆరోపించారు. కాగ్ నివేదికను ఉదహరిస్తూ.. ప్రభుత్వం చూపిస్తున్న లెక్కలకు, వాస్తవాలకు పొంతన లేదని విమర్శించారు. "మేము ఐదేళ్లలో చేసిన అప్పుల కంటే చంద్రబాబు రెండేళ్లలోనే ఎక్కువ అప్పులు చేశారు" అని జగన్ ఫైర్ అయ్యారు. వైసీపీ హయాంలో కోవిడ్ కష్టాల్లో కూడా ఎన్బీసీ (నెట్ బారోయింగ్ సీలింగ్ ) పరిమితిని దాటలేదని, కానీ చంద్రబాబు అధికారంలోకి రాగానే నెట్ బారోయింగ్ సీలింగ్ దాటి విచ్చలవిడిగా అప్పులు చేస్తున్నారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం ఇప్పటికే రూ. 3.31 లక్షల కోట్ల అప్పులు దాటేసిందని, జీఎస్‌డీపీ లో అప్పుల శాతం 5.089కి పెరిగిందని గణాంకాలు వివరించారు. రాష్ట్రానికి రావాల్సిన ఆదాయం పడిపోవడానికి 'దోచుకో.. పంచుకో.. తినుకో..' అనే విధానమే కారణమని జగన్ విమర్శించారు. లిక్కర్ మాఫియా నుంచి భూములు కట్టబెట్టడం వరకు అన్నింటా అవినీతి జరుగుతోందని ఆరోపించారు. విశాఖలో రూ. 5 వేల కోట్ల విలువైన భూములను చంద్రబాబు తన బంధువులకు కట్టబెట్టారని, రియల్ ఎస్టేట్ సంస్థలకు తక్కువ ధరకు భూములు ఇస్తున్నారని ఆరోపించారు. ఫలితంగా ట్రెజరీలో మినిమం బ్యాలెన్స్ కూడా ఉండటం లేదని, ఏడాదిలో కేవలం 8 రోజులు మాత్రమే కనీస నిల్వలు ఉన్నాయని ఎద్దేవా చేశారు. 16 రోజుల అసెంబ్లీ సమావేశాల వల్ల ప్రజలకు జరిగిన మేలు సున్నా అని జగన్ అన్నారు. సూపర్ సిక్స్ హామీలను అమలు చేయకపోగా, గతంలో తాము ఇచ్చిన పథకాలను కూడా రద్దు చేశారని మండిపడ్డారు.

## పాలనలో మార్పు రావాలి.. పరిశుభ్రతపై దృష్టి పెట్టండి

మొదటి పేజి తరువాయి

ఈ సమావేశంలో స్వచ్ఛాంధ్ర, పాలనలో సాంకేతికత వినియోగం, సచివాలయ సిబ్బంది సర్దుబాటు, కౌలు రైతుల సమస్యలపై సీఎం చంద్రబాబు పలు కీలక ఆదేశాలు, సూచనలు జారీ చేశారు. ఇటీవల తాను కాకినాడ, సామర్లకోటలో పర్యటించినప్పుడు రోడ్ల పక్కన చెత్త కనిపించిందని, కొన్ని ప్రాంతాల్లో స్వచ్ఛాంధ్రపై సీరియస్‌నెస్ కొరవడిందని సీఎం అసంతృప్తి వ్యక్తం చేశారు. మున్సిపల్ కమిషనర్లు పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని, స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డుల కోసం నగరాలు, పట్టణాలు ఒకదానికొకటి పోటీ పడాలని సూచించారు. పరిశుభ్రత మన సంస్కృతిలో భాగమని, ఆరోగ్యానికి ఇది చాలా కీలకమని గుర్తుచేశారు. గ్రామ, వార్డు సచివాలయాల్లోని సిబ్బంది సేవలను పూర్తి స్థాయిలో వినియోగించుకోవడం లేదని, ముఖ్యంగా మహిళా పోలీసుల సేవలు వృథా అవుతున్నాయని సీఎం పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో, అవసరాన్ని బట్టి సిబ్బందిని ఆర్ అండ్ బి, హెల్త్, మున్సిపల్ వంటి ఇతర శాఖలకు సర్దుబాటు చేసే పూర్తి అధికారాలను కలెక్టర్లకు అప్పగిస్తున్నట్టు ప్రకటించారు. సిబ్బంది బదిలీలు సిఫార్సుల ఆధారంగా కాకుండా, రేషనలైజేషన్ ప్రకారమే పారదర్శకంగా జరగాలని స్పష్టం చేశారు. కౌలు రైతులకు రుణాలు మంజూరు చేయడంలో ఎలాంటి నిబంధనలు అడ్డంకిగా ఉన్నా వాటిని వెంటనే తొలగించాలని అధికారులను ఆదేశించారు. వ్యవసాయంతో పాటు ఉద్యాన, పశుసంవర్ధక రంగాల వైపు రైతులను ప్రోత్సహించాలన్నారు. యూరియా వాడకాన్ని తగ్గించేందుకు నానో యూరియాను ఉచితంగా అందించే అవకాశాన్ని పరిశీలించాలని, దీనిపై కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరపాలని సూచించారు. ఈ నెల 16, 17, 18, 23, 24, 25 తేదీల్లో 'రైతన్నా మీకోసం' కార్యక్రమాన్ని చేపట్టాలని ఆదేశించారు. పాలనలో ఏఐ, బ్లాక్ చైన్, ఐఓటీ వంటి డీప్ టెక్నాలజీ వినియోగాన్ని పెంచడం ద్వారా వేగంగా, తక్కువ వ్యయంతో ఫలితాలు సాధించవచ్చని సీఎం తెలిపారు. ప్రతి ప్రభుత్వ ఉద్యోగానికి కంప్యూటర్ పరిజ్ఞానాన్ని తప్పనిసరి అర్హతగా చేర్చాలని సాధారణ పరిపాలన శాఖను ఆదేశించారు. ప్రతి జిల్లాలో హెచ్ఆర్ ఇనిస్టిట్యూట్, ఆర్టీజీఎస్ కేంద్రాన్ని ఏర్పాటు చేసుకుని పనితీరును మెరుగుపరుచుకోవాలని కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు.

## ఉగాదికి సామూహిక గృహప్రవేశాలు.. ఏపీ సీఎం చంద్రబాబు ప్రకటన




అమరావతి: ఆంధ్రప్రదేశ్ లో ఉగాది కానుకగా సామూహిక గృహప్రవేశ కార్యక్రమం నిర్వహిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 2.50 లక్షల మందికి లబ్ది చేకూరుతుందని ఆయన తెలిపారు. ఈ మేరకు ఈ రోజు సచివాలయంలో నిర్వహించిన కలెక్టర్ల సదస్సులో ఆయన ఈ ప్రకటన చేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వ పాలనలో గడిచిన 20 నెలల్లో కీలకమైన పాలనా మార్పులు తీసుకొచ్చినట్లు చెప్పారు. 2047 స్వర్ణాంధ్ర విజన్‌లో భాగంగా 10 సూత్రాల అమలు తీసుకొచ్చామని గుర్తుచేశారు. ప్రభుత్వం తీసుకొచ్చే విధానాలు, పథకాలు దీర్ఘకాలంలో ప్రభావం చూపిస్తాయని.. సూపర్ సిక్స్ సహా వివిధ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేయాలని, పథకాల పట్ల ప్రజల్లో అవగాహన పెంచాలని కలెక్టర్లకు సీఎం చంద్రబాబు సూచించారు. నిర్దేశిత లక్ష్యాలను క్షేత్రస్థాయిలో ప్రభావవంతంగా, ఎక్కడా ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పారదర్శకంగా అమలు చేయాలని చెప్పారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో విద్యుత్ చార్జీలను మరింత తగ్గిస్తామని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో ట్రూఅప్ పేరిట ప్రజలపై విద్యుత్ ఛార్జీల భారం మోపారని చంద్రబాబు విమర్శించారు. కూటమి ప్రభుత్వం బాధ్యతలు చేపట్టాక ట్రూడౌన్ చేశామని, విద్యుత్ చార్జీల భారం మరింత తగ్గించేందుకు కట్టుబడి ఉన్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.

## గ్రామీణాభివృద్ధి, చిన్నారుల సంక్షేమానికి ప్రాధాన్యం

ఆయా శాఖల సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ, స్థలాలు అందుబాటులో ఉన్నచోట తహసీల్దార్ కార్యాలయాలు, ఎంపీడీవో కార్యాలయాలు కలిపి నిర్మించే అవకాశాలు పరిశీలించాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారుల ఆరోగ్యంపై దృష్టి పెట్టాలని సూచించారు. చిన్నారుల మెదడు బలంగా ఎదిగేందుకు అవసరమైన పౌష్టిక ఆహారంతో పాటు బోధనా పద్ధతులతో వారికి తర్ఫీదు ఇవ్వాలని సూచించారు.ఉపాధి కల్పించే విధంగా అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లలో కోర్సులు రూపొందించాలని, గ్లోబల్ సమ్మిట్ సందర్భంగా ఎంఓయూ కుదుర్చుకున్న కంపెనీలను సంప్రదించి అందుకు అనుగుణంగా ఏటీసీ సెంటర్లలో కోర్సులు ప్రవేశపెట్టాలని సూచించారు. క్యూర్, ప్యూర్, రేర్ పాలసీకి అనుగుణంగా వచ్చే పరిశ్రమలను దృష్టిలో పెట్టుకుని అందుకు అనుగుణంగా అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లలో కోర్సులు ప్రవేశపెట్టాలని, స్కిల్ యూనివర్సిటీతో అనుసంధానం చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ఇసుక మైనింగ్ ట్రైబల్ ఏజెన్సీల ద్వారా మాత్రమే జరగాలని ఈ క్రమంలో ఏజెన్సీలకు ఐటీడీఏల నుంచి పూర్తిస్థాయిలో సహకారం అందించాలని వారిని ఆర్థికంగా బలోపేతం చేసి పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని ఆదేశించారు. రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని ఉన్నత స్థాయికి తీసుకువెళ్లాలని డిప్యూటీ సీఎం సంబంధిత అధికారులకు సూచించారు. ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు.ఈ సమావేశంలో ఆర్థికశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, పంచాయతీరాజ్ శాఖ స్పెషల్ సీఎస్ సంజయ్ కుమార్, మైనింగ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీధర్, సీసీఎల్ఏ సెక్రటరీ లోకేష్ కుమార్, మహిళా, శిశు సంక్షేమ శాఖ సెక్రటరీ అనిత రామచంద్రన్, దివ్య దేవరాజ్, సమాచార శాఖ స్పెషల్ కమిషనర్ ప్రియాంక, గృహ నిర్మాణ శాఖ సెక్రటరీ గౌతం, డిప్యూటీ సీఎం స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.కోట్లాది ప్రజలతో ప్రత్యక్ష సంబంధం కలిగిన శాఖలు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పంచాయతీరాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్కలు పేర్కొన్నారు.ఈ క్రమంలో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, మహిళలు, చిన్నారుల సంక్షేమం కోసం ఈ శాఖలకు బడ్జెట్‌లో ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు. రాబోయే ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ ప్రతిపాదనలపై భట్టి విక్రమార్క, సీతక్కల ఆధ్వర్యంలో ప్రీ బడ్జెట్ సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఆయా శాఖల ఉన్నతాధికారులు హాజరై బడ్జెట్ ప్రతిపాదనలపై సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందని తెలిపారు. ప్రతి గ్రామంలో గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణం, అంగన్‌వాడీ కేంద్రాలు, మహిళా భవనాల నిర్మాణం వంటి అంశాలకు బడ్జెట్‌లో ప్రత్యేక కేటాయింపులు చేయనున్నామన్నారు. అలాగే గ్రామీణ ప్రాంతాల్లోని పాఠశాలలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మెరుగైన సేవలు అందేలా అవసరమైన నిధులు సమకూర్చే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. చిన్నారుల ఆరోగ్యం, పోషకాహారం, సమగ్ర అభివృద్ధి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటున్న అంశాలని మంత్రులు స్పష్టం చేశారు. ముఖ్యంగా చిన్నారుల సంక్షేమం, పోషకాహార కార్యక్రమాల అమలుకు గత ఏడాది బడ్జెట్‌తో పోలిస్తే మరింత ఎక్కువ నిధులు కేటాయించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఇంటిగ్రేటెడ్ పాఠశాలలతో అనుబంధంగా కొత్త అంగన్‌వాడీ కేంద్రాల నిర్మాణం చేపట్టాలని అధికారులకు సూచించారు. చిన్నారుల విద్య, పోషణ, సంరక్షణ ఒకే వేదికపై అందేలా ఈ కేంద్రాలను అభివృద్ధి చేయడం ప్రభుత్వ లక్ష్యమన్నారు. అలాగే ఉపాధి హామీ పథకానికి కేంద్ర ప్రభుత్వం కోతలు విధిస్తున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఆ లోటును భర్తీ చేసే దిశగా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు తగ్గకుండా ఉండేలా రాష్ట్రం నుంచి అవసరమైన నిధులు కేటాయించి పథకం అమలు కొనసాగేందుకు చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. గ్రామీణాభివృద్ధి, మహిళా సాధికారత, చిన్నారుల సంక్షేమం రాష్ట్ర అభివృద్ధికి బలమైన పునాది అని పేర్కొన్నారు. ప్రజల అవసరాలకనుగుణంగా ఆయా శాఖలకు బడ్జెట్ కేటాంపులుంటాయని మంత్రులు తెలిపారు.సుదీర్ఘంగా చర్చించారు.ఈ మిషన్ ద్వారా రాబోయే పదేళ్లలో రూ.50,000 కోట్ల పెట్టుబడులు ఆకర్షించడంతో పాటు, 40,000 మందికి ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యం కావాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. కేవలం వనరులను వెలికితీయడమే కాకుండా, వాటికి విలువ జోడించడం (వాల్యూ ఎడిషన్)పై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. రేర్ మినరల్స్ విషయంలో కేంద్ర ప్రభుత్వం, ఇతర రాష్ట్రాలు అనుసరిస్తున్న విధానాలను క్షుణ్ణంగా అధ్యయనం చేయాలన్నారు. రాష్ట్రంలోని వనరులపై పూర్తి అవగాహన పెంచుకోవడంతో పాటు, భవిష్యత్ డిమాండ్‌కు అనుగుణంగా స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా, రాష్ట్రంలోని తీరప్రాంతంలో లభించే బీచ్ సాండ్ మినరల్స్ దేశంలోనే అత్యంత విలువైనవని అధికారులు సీఎంకు వివరించారు. వీటిలో ప్రధానంగా ఇల్మెనైట్, రుటైల్, జిర్కాన్, మోనాజైట్, గార్నెట్, సిల్లిమనైట్ వంటి వ్యూహాత్మక ప్రాధాన్యమున్న ఖనిజాలు ఉన్నట్లు తెలిపారు. ఈ బీచ్ సాండ్ మినరల్స్ నుంచి వచ్చే ఉత్పత్తులు పెయింట్స్, కాస్మెటిక్స్, ఫార్మా రంగాలతో పాటు ఏరోస్పేస్, రక్షణ, శస్త్రచికిత్స పరికరాలు, సెరామిక్స్, ఎలక్ట్రానిక్స్, అణు ఇంధనం, అణు రియాక్టర్ల విడిభాగాల తయారీ వంటి అత్యంత కీలకమైన పరిశ్రమలకు అవసరమని అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొచ్చారు.ఈ ఖనిజ సంపదను సమర్థంగా వినియోగించుకునేందుకు రాష్ట్రంలో మూడు ముఖ్యమైన ప్రాసెసింగ్ పార్కులను ఏర్పాటు చేయాలని అధికారులు ప్రతిపాదించారు. శ్రీకాకుళంలో టైటానియం పార్క్ (ఏడాదికి 15 లక్షల టన్నుల ఉత్పత్తి లక్ష్యం), అనకాపల్లిలో రేర్ ఎర్త్ కారిడార్ (ఏడాదికి 25,000 టన్నుల ఉత్పత్తి లక్ష్యం), మచిలీపట్నంలో సమగ్ర టైటానియం, రేర్ ఎర్త్ కారిడార్‌లను ఏర్పాటు చేయాలని తమ ప్రతిపాదనలను సీఎం ముందుంచారు. ఈ సమీక్షా సమావేశంలో రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర, గనులు, ఎక్సైజ్ శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.సీఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన రాష్ట్ర సచివాలయంలో సీఆర్డీఏ అథారిటీ 59వ సమావేశం ప్రారంభమయింది.

## శ్రీ మాతా సేవా సమితి ఆధ్వర్యంలో మాతా పురస్కార్ అవార్డ్స్ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రధానం చేశారు.

### కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు విజయా రెడ్డి హాజరు



కుత్బుల్లాపూర్ మార్చి 11 ( లోకల్ గైడ్ ప్రతినిధి) రవీంద్ర భారతి లో శ్రీమాతా సేవ సమితి ఆధ్వర్యంలో మాతా పురస్కార్ అవార్డ్స్ వివిధ రంగాలలో సేవా కార్యక్రమాలు చేసిన ప్రముఖులకు ఈ అవార్డ్స్ అందజేయడం జరిగింది అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పురస్కార గ్రహీతలకు ఈ అవార్డ్స్



అందజేయడం చాలా సంతోషంగా ఉందని కృషి శ్రీ మాత సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షురాలు కుసుమ మాధవి సంతోషం వ్యక్తం చేశారు ముఖ్యంగా మాతా పురస్కార్ అవార్డు సమాజాభివృద్ధికి తోడ్పడినటువంటి ప్రముఖ వ్యక్తులకు అవార్డును రవీంద్రభారతిలో అందజేయడం చాలా సంతోషంగా ఉందని వారు చెప్పారు బి వీర రాఘవ చౌదరి సోషల్ యాక్టివిస్ట్ అవార్డుని అందుకున్నారు ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్. కుమారి, మాత సేవా సమితి వ్యవస్థాపకరాలు కుసుమ మాధవి, శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు విజయారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అవార్డు గ్రహీతలకు అవార్డుతో శాలువా తో సత్కరించారు తదితరులు పాల్గొన్నారు

## వ్యవసాయ యాంత్రికీకరణ పథకంలో రైతులకు పరికరాల పంపిణీ

### రూ.53.80 లక్షల విలువైన యంత్రాలు అందజేసిన:మంత్రి



సిద్దిపేట జిల్లా ప్రతినిధి నరేష్ (లోకల్ గైడ్ తెలంగాణ) సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెట్ట గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని ఈనెల 22వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారని, ఈ కార్యక్రమానికి రైతులు అధిక సంఖ్యలో హాజరుకావాలని



రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. బుధవారం హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో వ్యవసాయ యాంత్రికీకరణ పథకం కింద అక్కన్నపేట, హుస్నాబాద్, కోహెడ మండలాలకు చెందిన 38 మంది రైతులకు రూ.53 లక్షల 80 వేల విలువైన వ్యవసాయ పరికరాలను మంత్రివర్యులు పంపిణీ చేశారు. ఇందులో 36 రోటోవేటర్లు, 2 స్ట్రాబెలర్లు (గడ్డిని కట్టకట్టే యంత్రాలు) రైతులకు 50 శాతం సబ్సిడీపై అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రైతుల శ్రమను తగ్గించి అధిక దిగుబడులు సాధించేందుకు రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ యాంత్రికీకరణ పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు. రైతులు ఈ పథకాన్ని వినియోగించుకుని ఆధునిక వ్యవసాయ పరికరాలను పొందాలని సూచించారు. ఈనెల 22న నర్మెట్టలో నిర్మించిన ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ప్రారంభం సందర్భంగా మూడు రోజుల పాటు రైతు మేళా నిర్వహించి వ్యవసాయ పనిముట్ల ప్రదర్శన ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి రైతులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. ఇంకా రెండు మూడు రోజుల్లో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి సీఎం పర్యటన ఏర్పాట్ల నేపథ్యంలో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని పరిశీలించనున్నట్లు తెలిపారు. గతంలో రైతులకు అందని చిన్న చిన్న వ్యవసాయ పరికరాలను ఇప్పుడు ప్రభుత్వం అందిస్తున్నదని అన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో ఎస్సీ, ఎస్టీ కాంపోనెంట్ కింద మరిన్ని వ్యవసాయ పరికరాలను అందించే అవకాశం ఉందని, రైతులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సూచించారు. ప్రజా ప్రతినిధులు, వ్యవసాయ అధికారులు రైతులను వ్యవసాయ యాంత్రికీకరణ పథకం ద్వారా పరికరాలు పొందేందుకు ప్రోత్సహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి, హుస్నాబాద్ మున్సిపల్ చైర్పర్సన్ దండి లక్ష్మి, వైస్ చైర్పర్సన్ చిత్తారి పద్మ, ఆత్మ కమిటీ చైర్మన్ ఐలయ్య, జిల్లా వ్యవసాయ అధికారి స్వరూపరాణి, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, కోహెడ మార్కెట్ కమిటీ చైర్మన్, వ్యవసాయ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు. జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయం, సిద్దిపేట జిల్లా వారిచే జారీ చేయబడినది.

## ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం కుటుంబాలకు సత్తుపల్లి పాత సెంటర్ మసీదులో ముస్లిం కుటుంబాలకు

" రంజాన్ తోఫా " అందించిన శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ..

రంజాన్ తోఫా లో చీర, పైజామ్ ఇవ్వటం జరిగింది..



సత్తుపల్లి:లోకల్ గైడ్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం కుటుంబాలకు తోడుగా ఉంటుందని మీ అన్నగా ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఓ మంచి చక్కని రంజాన్ తోఫా ఇవ్వటం జరిగిందని తెలియజేసిన.రాగమయి దయానంద్ ఈ కార్యక్రమం లో కల్లూరు మున్సిపల్ చైర్మన్ రిహన బేగం కమల్ పాషా, వైస్ చైర్మన్ బొంతు సుమలత, మున్సిపల్ కౌన్సిలర్స్ , సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహ రావు, చల్లగుళ్ల కృష్ణయ్య, ముస్లిం కుటుంబ సోదరులు, మహిళలు, సత్తుపల్లి పట్టణ, మండలం కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు....

## రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ

ఆదేశాలు అఖిలభారత అసంఘటిత కార్మికులు మరియు ఉద్యోగుల కాంగ్రెస్ రాష్ట్ర చైర్మన్ కౌశల్ సమీర్ గారి పిలుపు




చింతకాని:లోకల్ గైడ్ : కార్మికులు ఉద్యోగులు,ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో సవరణలను వ్యతిరేకిస్తూ సంగ్రామ్ బచావ్ కార్యక్రమంలో భాగంగా ఖమ్మం జిల్లా చింతకాని మండలం రామకృష్ణాపురం గ్రామ పంచాయతీ గాంధీనగర్ కాలనీ గ్రామపంచాయతీలలో ఉపాధి హామీ కూలీలతో సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో కేకేసి జిల్లా అధ్యక్షులు సిహెచ్ విప్లవ కుమార్ పటేల్ గాంధీనగర్ కాలనీ గ్రామ సర్పంచ్ ఓర్సు వీరభద్రం గారు ఉపసర్పంచ్ వంగూరు రమేష్ రామకృష్ణపురం గ్రామ సర్పంచ్ గాదె నాగలక్ష్మి ఉప సర్పంచ్ రామారావు కేకేసి జిల్లా ఉపాధ్యక్షులు జంగిపల్లి ప్రసాద్ కేకేసి ఆటో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ గయాజ్ పాషా నగర అధ్యక్షులు బి సతీష్ నగర వర్కింగ్ ప్రెసిడెంట్ మెరుగు వెంకట నాయుడు రాజు గ తదితరులు పాల్గొన్నారు

## మార్షల్ ఆర్ట్స్ స్పోర్ట్స్ అసోసియేట్ వారి ఆధ్వర్యంలో మూడవ జాతీయ స్థాయి ఛాంపియన్షిప్ పోటీలు.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. మార్చి 11. (లోకల్ గైడ్) హైదరాబాద్లోని కాటేదాన్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో కిక్కర్స్ మార్షల్ ఆర్ట్స్ స్పోర్ట్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో 3వ జాతీయస్థాయి ఛాంపియన్షిప్ నిర్వహించడం జరిగింది. ఈ పోటీలకు నల్గొండ పట్టణంలోని శ్రీ చైతన్య స్కూల్ లోని షావోలిన్ షోటోఖాన్ స్పోర్ట్స్ కరాటే ఇండియాకు చెందిన విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలు ఇంటర్నేషనల్ రిఫ్రిస్ టి.రాజేష్, ఎం.కన్నన్ గౌడ్, కే.శ్రీనివాస్, ఏ.శ్రీధర్, జె.శ్రీనివాస్, మరియు కార్యక్రమ నిర్వాహకులు బి.నాగరాజు చేతుల మీదుగా జాతీయస్థాయిలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు మెడల్స్ మరియు సర్టిఫికెట్స్ అందజేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ మునుముందు మరిన్ని విజయాలు సాధించాలని అన్నారు. అలాగే జాతీయస్థాయిలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులను అభినందించారు. జాతీయస్థాయిలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థుల పేర్లు :

### బాలుర డి గ్రూప్ కటాస్ విభాగంలో

1. సిలివేరు యోగేందర్ గోల్డ్ మెడల్ కైవసం చేసుకున్నారు. బాలుర ఎఫ్ గ్రూప్ కటాస్ విభాగంలో2. తలారి చేతన్ గోల్డ్ మెడల్ కైవసం చేసుకున్నారు. బాలికల ఈ గ్రూప్ కటాస్ విభాగంలో 1. మొండి కత్తి హిమ గోల్డ్ మెడల్ కైవసం చేసుకున్నారు.శ్రీ చైతన్య స్కూల్ డైరెక్టర్స్ చిలువేరు యాదయ్య, యాస శ్రీనివాస్ రెడ్డి, గడ్డం త్రిమూర్తి, కుక్క పల్లి నాగేశ్వరరావు జాతీయస్థాయిలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులను అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ చదువుతోపాటు మార్షల్ ఆర్ట్స్ విద్యను అభ్యసించి తమ శక్తి సామర్థ్యాలు మెరుగుపరచుకొని ఉన్నత శిఖరాలు చేరుకోవాలని కోరారు. సిలువేరు నరసింహ, సిలివేరు అనిత, మొండి కత్తి పవన్, మొండి కత్తి వాణిశ్రీ, తలారి వెంకటేశం, తలారి అనిత మరియు శ్రీ చైతన్య స్కూల్ స్టాఫ్ జాతీయస్థాయిలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులను అభినందించారు. షావలిన్ షోటోఖాన్ స్పోర్ట్స్ కరాటే ఇండియా ఫౌండర్ & డైరెక్టర్ బ్లాక్ బెల్ట్ 7వ ఇండియా చీఫ్ ఇన్స్ట్రక్టర్ ఇండియా సీనియర్ ఎగ్జామినర్ నాంపల్లి కనకారావు మాట్లాడుతూ మార్షల్ ఆర్ట్స్ విద్యను ఇష్టంతో నేర్చుకుంటే ఎంతటి కష్టాన్నైనా ఎదుర్కొనవచ్చు కావున విద్యార్థులు ఏకాగ్రతతో మార్షల్ ఆర్ట్స్ విద్యను అభ్యసించాలని కోరారు. మరెన్నో విజయాలు సాధించాలని అన్నారు. అలాగే జాతీయస్థాయిలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులను అభినందించారు.

## మహిళా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత...

### రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేకానంద...

మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)రాష్ట్రంలో మహిళా సంక్షేమం,అభివృద్ధికి ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత ఇస్తుందని రాష్ట్ర కార్మిక,ఉపాధి శిక్షణ,కర్మాగార,గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు.జైపూర్ మండలం ఇందారం గ్రామంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్,మండల తహసిల్దార్ వనజా రెడ్డి,మండల పరిషత్ అభివృద్ధి అధికారి సత్యనారాయణ,డిసిసి ప్రతినిధి రఘునాథ్ రెడ్డి లతో కలిసి గ్రామైఖ్య సంఘాల భవనాలకు బుధవారం భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతు ప్రభుత్వం మహిళల సంక్షేమం,అభివృద్ధికి మొదటి ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు.ఈ క్రమంలో 30లక్షల రూపాయల వ్యయంతో 3గ్రామైఖ్య సంఘాల భవన నిర్మాణానికి భూమి పూజ చేయనున్నట్లు తెలిపారు.చెన్నూరు నియోజకవర్గంలో 3కోట్ల 50లక్షల రూపాయలతో 35భవనాల నిర్మాణానికి చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.స్వయం సహాయక సంఘాల మహిళల ఆర్థిక అభివృద్ధి దిశగా ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా సౌర విద్యుత్ ప్లాంట్,పెట్రోల్ బంకుల నిర్వహణతో పాటు ఇందిరా శక్తి క్యాంటీన్లు,పెరటి కోళ్ల పెంపకం,ఇతర అనేక వ్యాపారాలలో ప్రోత్సహిస్తు మహిళలను ముందంజలో ఉంచే విధంగా కృషి చేస్తుందని తెలిపారు.మహిళలకు వడ్డీ లేని రుణ సదుపాయం కల్పించి,బ్యాంకు లింకేజీ రుణాల ద్వారా వ్యాపార అభివృద్ధికి తోడ్పాటు అందించనున్నట్లు తెలిపారు.రుణం పొందిన స్వయం సహాయక సంఘాలు సకాలంలో చెల్లించి తిరిగి రుణం పొంది తమ వ్యాపారాలను మరింత అభివృద్ధి చేసుకోవచ్చని తెలిపారు.మహిళలు తాము చేపట్టిన వ్యాపారాలను క్రమపద్ధతిలో నిర్వహిస్తు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని తెలిపారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,రాయితీ గ్యాస్ సిలిండర్,గృహజ్యోతి పథకం ద్వారా 200యూనిట్ల ఉచిత విద్యుత్,ఇందిరమ్మ ఇండ్లు లాంటి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు.జైపూర్ మండలానికి 753ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా 200ఇండ్లు స్లాబ్ స్థాయిలో ఉన్నాయని,ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాని అర్హులైన లబ్ధిదారులకు వచ్చే విడతలో అందజేస్తామని తెలిపారు.15సంవత్సరాల వయసు కలిగిన బాలికలకు ప్రభుత్వం హెచ్ పి వి వ్యాక్సిన్ ఉచితంగా అందిస్తుందని,భవిష్యత్తులో క్యాన్సర్ వ్యాధిని సమూలంగా నిర్మూలించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు.జైపూర్ మండలంలో చేపట్టిన1వెయ్యి 250మెగావాట్ల పవర్ ప్లాంట్ ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు పేర్కొన్నారు.ప్లాంట్ ఏర్పాటులో భాగంగా భూములు కోల్పోయిన




పట్టాదారులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు.అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వం నూతన రేషన్ కార్డులు మంజూరు చేసి ప్రజా పంపిణీ వ్యవస్థలో చౌకధరల దుకాణాల ద్వారా దాదాపు13వేల కోట్ల రూపాయలతో రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.ప్రజలతో చెన్నూరు నుండి హైదరాబాద్ వరకు బస్సు సర్వీసులను నిర్వహిస్తున్నామని,అదనంగా మరో బస్సు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.అర్హులైన లబ్ధిదారులకు పింఛన్లు అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతుందని,ప్రజా సంక్షేమంలో భాగంగా గ్యారంటీ పథకాలను పూర్తిస్థాయిలో అమలు చేసేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేసే దిశగా ప్రజా ప్రతినిధులు,అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.పారిశుధ్యం,ప్రభుత్వ కార్యాలయాలలో పెండింగ్ లో ఉన్న పైళ్ల క్లియరెన్స్,ఆరోగ్యం,అరైవ్ అలైవ్,సంక్షేమం,పిల్లల భద్రత,వ్యవసాయం,విద్య,యువత,మహిళలు,పర్యావరణం తదితర అంశాలపై ప్రణాళికలు అమలు చేస్తున్నట్లు తెలిపారు.ప్రతి జిల్లాలోని గ్రామపంచాయతీల సర్పంచ్ లు,మున్సిపల్ కార్పొరేషన్,మున్సిపల్ కార్పొరేటర్లు,కౌన్సిలర్లకు జిల్లా కేంద్రాలలో శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.అనంతరం మండలంలోని 39మంది కళ్యాణలక్ష్మి,షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు.నిరుపేద ఆడపడుచులకు వివాహానికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని,మండలంలో ఇప్పటివరకు 375మంది లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసినట్లు తెలిపారు.అదేవిధంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతు ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా వ్యాపార రంగాలలో మహిళల భాగస్వామ్యాన్ని ప్రోత్సహిస్తు మహిళల ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అందించనున్నట్లు తెలిపారు.స్వయం సహాయక సంఘాల మహిళలు ఎలక్ట్రిక్ బస్సుల ద్వారా అదనపు ఆదాయం పొందే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.గ్రామపంచాయతీలలో కార్యాలయ భవనాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని,ప్రభుత్వ ఆదేశాల ప్రకారం మహిళ సమాఖ్య భవనాల ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.ప్రభుత్వం విద్య,వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తు చర్యలు చేపడుతుంని,అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలో సకల సదుపాయాలు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించనున్నట్లు తెలిపారు.ఈ క్రమంలో స్వయం సహాయక సంఘాల మహిళలను భాగస్వాములను చేసామని,తద్వారా ప్రభుత్వ పాఠశాలలను 3శాతం విద్యార్థుల సంఖ్య పెంపొందించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామైఖ్య సంఘాల మహిళలు,సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన వంట గ్యాస్ ధరల్ని తగ్గించాలి.

ప్రజలను ఆదుకోవాలి-అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం

ఐద్వా మహిళా సంఘం నల్లగొండ జిల్లా సహాయ కార్యదర్శి కొండ అనురాధ.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.మార్చి 11 . (లోకల్ గైడ్)నల్గొండ మండలం జీకే అన్నారం గ్రామంలో పెంచిన వంట గ్యాస్ ధరలు తగ్గించాలని నిరసన కార్యక్రమం చేయడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా సహాయ కార్యదర్శి కొండనురాధ మాట్లాడుతూ అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి మోడీ మహిళలకు మర్చిపోలేని గొప్ప బహుమతిని ఇచ్చాడన్నారు అమెరికా ఇజ్రాయిల్ దేశాలు ఇరాన్ పై దాడులు చేసిన నోరు విప్పని ప్రధానమంత్రి మోడీ దేశాల మధ్య యుద్ధాలు జరిగిన మన దేశానికి ఇబ్బంది లేదని చమురు నిల్వలు ఉన్నాయని భారతీయులు ఆందోళన చెందొద్దని గొప్పలు పలికిన రెండు రోజులు గడవక ముందే మహిళా దినోత్సవం రోజు మహిళలకు కానుకగా వంట గ్యాస్ సిలిండర్ ధర పెంచారు. మహిళలు మహారాణులు అంటూ ఆకాశానికి ఎత్తేస్తూ మహిళల నెత్తిన సిలిండర్ బండతో బాధేస్తున్నారు. ఇప్పటికే సిలిండర్ ధర 950 రూపాయలు పెట్టి కొనలేక పేద మధ్యతరగతి ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు గ్యాస్ సబ్సిడీ ఇస్తామని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అన్నారు, కానీ ఇంతవరకు కూడా సబ్సిడీ బ్యాంకులో ప్రభుత్వం వేయలేదన్నారు. అది అలా ఉండగా మళ్లీ సిలిండర్ పై 60 రూపాయలు 115 రూపాయలు పెంచి పేద మధ్యతరగతి ప్రజలపై అధిక భారాలు మోపింద నీ నిత్యవసర సరుకుల ధరలు పెరిగి పనులు లేక సరుకులు కొనలేక అర్ధాకలితో ప్రజలు అవస్థలు పడుతుంటే బిజెపి ప్రభుత్వం మోడీ పెనం మీద నుండి పోయిలో కి నెట్టి వేసిందన్నారు. నిత్యాసర సరుకులు తగ్గించాలని ఆందోళన చేస్తుంటే మోడీ ప్రభుత్వం పొయ్యి కింద మంటలు పెట్టి మహిళలపై భారాలు మోపింది వెంటనే పెంచిన వంట గ్యాస్ ధరల్ని తగ్గించాలని డిమాండ్ చేశారు లేనిచో బిజెపి ప్రభుత్వానికి మహిళలు తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సుమలత సాలమ్మ జయమ్మ అఖిల ఏందిరా శ్రీదేవి బక్కయ్య లాధరు జంగయ్య నిరంజన్ తదితరులు పాల్గొన్నారు

## గుడుంబా స్థావరాలపై పోలీసుల దాడులు...

1500 లీటర్ల బెల్లం పానకం స్వాధీనం...



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)కోటపల్లి మండలం అల్గాం గ్రామంలో గుడుంబా స్థావరాలపై పోలీస్,ఎక్సైజ్ శాఖల ఉమ్మడి దాడులు నాటుసారా రహిత గ్రామంగా అల్గాంను మార్చాలని,అందుకు ప్రజల సహకారం అవసరం అని చెన్నూరు రూరల్ సిఐ కృష్ణ అన్నారు.మంచిర్యాల జిల్లా కోటపల్లి మండలం అల్గాం గ్రామంలో బుధవారం పోలీస్,ఎక్సైజ్ శాఖలు సంయుక్తంగా మెరుపు దాడులు నిర్వహించాయి.గ్రామంలోని గుడుంబా ప్రభావిత ప్రాంతాల్లో గడపగడపకు తనిఖీలు చేపట్టిన అధికారులు,గుడుంబా తయారీ కేంద్రాలను ధ్వంసం చేశారు.ఈ దాడుల్లో సుమారు1500లీటర్ల బెల్లం పానకాన్ని స్వాధీనం చేసుకుని అక్కడికక్కడే ధ్వంసం చేశారు.అదేవిదంగా 4గురు మహిళల నుండి 70లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకుని,వారిపై కేసులు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సిఐ హరి పేర్కొన్నారు.ఈ సందర్భంగా చెన్నూరు రూరల్ సిఐ మాట్లాడుతు గుడుంబా మహమ్మారి వల్ల ఎంతోమంది యువకులు వ్యసనపరులై ప్రాణాలు కోల్పోతున్నారని,దీనివల్ల పచ్చని కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామంలో ఎవరైనా గుడుంబా తయారు చేసినా,విక్రయించినా అవసరమైన ముడి సరుకులు సరఫరా చేసినా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.నాటుసారా తయారీలో వాడే పాత్రలు,డ్రమ్ముల విక్రయాలపై కూడా ప్రత్యేక నిఘా ఉంచుతామని స్పష్టం చేశారు.గుడుంబా రహిత గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు గ్రామ సర్పంచ్‌లు చొరవ చూపాలని,ప్రత్యేకంగా అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి గుడుంబా నిషేధ తీర్మానాలు చేయాలని సిఐ కోరారు.ప్రజలంతా పోలీసులకు సహకరించి గుడుంబా నిర్మూలనలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ సిఐ సమ్మయ్య,కోటపల్లి ఎస్సై రాజశేఖర్,ఎక్సైజ్ ఎస్సై వెంకటరమణ సిబ్బంది పాల్గొన్నారు.

# ఛత్రపతి శంభాజీ మహారాజ్ త్యాగం హిందూ ధర్మ రక్షణకు

## -చిరస్మరణీయం..పార్ నంది శ్రీకాంత్



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): మరాఠా సామ్రాజ్యానికి గర్వకారణమైన మహా వీరుడు చత్రపతి షాంబజి మహారాజ్ వర్ధంతి సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పార్ నంది శ్రీకాంత్ ఘనంగా నివాళులు అర్పించారు. ధర్మం కోసం ప్రాణాలు అర్పించిన మహావీరుడిగా శంభాజీ మహారాజ్ చరిత్రలో నిలిచిపోయారని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా పార్ నంది శ్రీకాంత్ మాట్లాడుతూ..మొఘల్ చక్రవర్తి ఔరంగాజేబ్ 40 రోజుల పాటు అమానుషంగా హింసించి నప్పటికీ శంభాజీ మహారాజ్ హిందూ ధర్మాన్ని విడిచిపెట్ట కుండా ధైర్యంగా నిలబడి ప్రాణాలు అర్పించారని తెలిపారు. ఆయన త్యాగం భారతదేశ చరిత్రలో అపూర్వమైన సంఘటనగా నిలిచిందన్నారు. మహారాష్ట్రలో హిందూ స్వరాజ్యాన్ని స్థాపించిన మహా నాయకుడు చత్రపతి శివాజీ మహారాజ్ కుమారుడైన శంభాజీ మహారాజ్ చిన్ననాటి నుంచే ధైర్యం, పరాక్రమం, దేశభక్తితో ఎదిగారని శ్రీకాంత్ పేర్కొన్నారు. శివాజీ మహారాజ్ నిర్మించిన స్వరాజ్యాన్ని కాపాడటంలో శంభాజీ మహారాజ్ కీలక పాత్ర పోషించారని తెలిపారు. మరాఠా సామ్రాజ్యాన్ని బలంగా నిలబెట్టేందుకు శంభాజీ మహారాజ్ ఎన్నో యుద్ధాలు చేసి శత్రువులకు ధైర్యంగా ఎదురొడ్డి పోరాడారని ఆయన అన్నారు. చివరి వరకు ధర్మాన్ని కాపాడేందుకు తన ప్రాణాలను సైతం అర్పించిన మహావీరుడిగా శంభాజీ మహారాజ్ స్ఫూర్తిగా నిలుస్తారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా యువత శంభాజీ మహారాజ్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని ధైర్యం, దేశభక్తి, ధర్మం కోసం నిలబడే లక్షణాలను అలవరచుకోవాలని పార్ నంది శ్రీకాంత్ పిలుపునిచ్చారు.

# ప్రజాసేవ కోసం బ్యాంకు ఉద్యోగానికి రాజీనామా


## -గచ్చిబౌలి కార్పొరేటర్‌గా బరిలోకి..దేవరకొండ బాలకృష్ణ



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): సైబరాబాద్ నగరంలోని గచ్చిబౌలి డివిజన్‌లో ప్రజాసేవ లక్ష్యంగా ముందుకు వస్తున్న యువ నాయకుడు దేవరకొండ బాలకృష్ణ తన స్థిరమైన ఉద్యోగాన్ని వదిలి రాజకీయాలలోకి అడుగు పెట్టడం విశేషంగా మారింది. నానకరామ్‌గూడలోని కెనరా బ్యాంకులో అసిస్టెంట్ మేనేజర్‌గా పనిచేస్తున్న ఆయన, ప్రజలకు మరింత దగ్గరగా ఉండి సేవ చేయాలనే సంకల్పంతో తన ఉద్యోగానికి రాజీనామా చేశారు. ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని వాటికి పరిష్కారం చూపాలనే ఉద్దేశంతో ఆయన రాజకీయ రంగప్రవేశం చేయడం గచ్చిబౌలి ప్రాంతంలో చర్చనీయాంశంగా మారింది. జనసేన పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితుడైన దేవరకొండ బాలకృష్ణ, ఆ పార్టీ తరపున గచ్చిబౌలి కార్పొరేటర్ పదవికి పోటీ చేయడానికి సిద్ధమవుతున్నారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ..ప్రజాసేవ చేయాలనే తపన తనను ఈ నిర్ణయం తీసుకునేలా చేసిందన్నారు. ఉద్యోగం ద్వారా పరిమిత స్థాయిలో మాత్రమే సేవ చేయగలిగానని, కానీ ప్రజాప్రతినిధిగా మారితే ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి మరింత అవకాశం ఉంటుందని తెలిపారు. ముఖ్యంగా గచ్చిబౌలి ప్రాంతంలో పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యలు, కాలనీలలో మౌలిక వసతుల లోపం, డ్రైనేజ్ సమస్యలు, పార్కులు, పచ్చదనం పరిరక్షణ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టనున్నట్లు చెప్పారు. గచ్చిబౌలి ఐటీ హబ్‌గా అభివృద్ధి చెందుతున్నప్పటికీ, పలు కాలనీలలో ఇంకా మౌలిక సదుపాయాల కొరత ఉందని ఆయన పేర్కొన్నారు. స్థానిక ప్రజలతో సమన్వయం చేసుకుంటూ పారదర్శక పాలన అందించడం తన లక్ష్యమని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారమే తన రాజకీయ ప్రయాణానికి ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. జనసేన పార్టీ సిద్ధాంతాలు అయిన పారదర్శకత, అవినీతి రహిత పాలన, యువతకు అవకాశాలు కల్పించడం వంటి అంశాలు తనను బలంగా ప్రభావితం చేశాయని దేవరకొండ బాలకృష్ణ తెలిపారు. ప్రజలకు సేవ చేయడమే తన ధ్యేయమని, గచ్చిబౌలి అభివృద్ధికి తన శక్తివంచన లేకుండా కృషి చేస్తానని చెప్పారు. స్థిరమైన బ్యాంకు ఉద్యోగాన్ని వదిలి ప్రజాసేవ కోసం రాజకీయాలలోకి రావడం యువతకు ఆదర్శంగా నిలుస్తుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ప్రజల మద్దతుతో గచ్చిబౌలి డివిజన్‌ను మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్లాలనే లక్ష్యంతో దేవరకొండ బాలకృష్ణ తన రాజకీయ ప్రయాణాన్ని ప్రారంభించారు.

# శ్రీ వైశ్య కుల గురువు 22వ పట్టాభిషేక మహోత్సవం

## -హల్దీపూర్ గురు మట్ వార్షికోత్సవంలో వెయ్యి మందికి అన్నప్రసాద వితరణ



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): చందానగర్ హుడాలోని శ్రీ వైశ్య కుల గురువు శ్రీ శ్రీ వామనాశ్రమ స్వామీ హల్దీపూర్ గురు మట్ వారి 22వ పట్టాభిషేక మహోత్సవం, వార్షికోత్సవ వేడుకలు భక్తి, ఆధ్యాత్మిక వాతావరణంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురుమఠంలో ప్రత్యేక పూజలు, హోమాలు, మంగళహారతులు, భజనలు నిర్వహించి భక్తులు స్వామీజీ ఆశీస్సులు పొందారు. ఈ మహోత్సవంలో హోమం కార్యక్రమాన్ని హోమం చైర్మెన్ పోల కోటేశ్వర రావు శాస్త్రోక్తంగా నిర్వహించారు. వేద మంత్రాల నాదాల మధ్య జరిగిన హోమం కార్యక్రమం భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని కలిగించింది. భక్తులు భక్తి శ్రద్ధలతో పాల్గొని స్వామీజీ కృపాకటాక్షాలను కోరుకున్నారు. అలాగే మహోత్సవం సందర్భంగా సుమారు వెయ్యి మందికి పైగా భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని పవన్, ప్రియాంక దంపతులు, హోమం పోల వాణి కోటేశ్వర రావు సేవాభావంతో నిర్వహించారు. భక్తులకు స్వయంగా అన్నప్రసాదం వడ్డిస్తూ సేవ చేయడం ద్వారా వారు భక్తి భావాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమానికి వైశ్య సమాజానికి చెందిన ప్రముఖులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై పూజలలో పాల్గొని స్వామీజీ ఆశీర్వాదాలు పొందారు. భజనలు, పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలతో గురుమఠం మొత్తం భక్తి మయంగా మారి, మహోత్సవం అత్యంత భక్తి శ్రద్ధలతో విజయవంతంగా ముగిసింది.

# హైదరాబాద్‌లో హాస్టళ్లకు కమర్షియల్ గ్యాస్ కొరత

## -ప్రభుత్వ జోక్యం కోరిన ఐటీ కారిడార్ హాస్టల్ అసోసియేషన్



సైబరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): హైదరాబాద్ నగరంలో హాస్టళ్లకు కమర్షియల్ గ్యాస్ సరఫరా నిలిచిపోవడంతో వేలాది హాస్టల్ నిర్వాహకులు, లక్షలాది మంది అతిథులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని తెలంగాణ రాష్ట్ర ఐటీ కారిడార్ హాస్టల్ అసోసియేషన్ (టీఎస్ఐటి సిహెచ్ఏ) ఆందోళన వ్యక్తం చేసింది. ఈ విషయంపై అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పత్రికా విలేకరుల సమావేశంలో సంఘం అధ్యక్షులు అమర్ నాథ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి తాతా కరుణాకర్ మాట్లాడుతూ.. సమస్య తీవ్రతను వివరించారు. హైదరాబాద్ వ్యాప్తంగా సుమారు 11 వేల హాస్టళ్లు ఉండగా, వాటిలో దాదాపు 10 లక్షల మంది అతిథులు నివసిస్తున్నారని తెలిపారు. అయితే అంతర్జాతీయంగా అమెరికా, ఇజ్రాయెల్, ఇరాన్ దేశాల మధ్య ఉద్రిక్తతలు, యుద్ధ పరిస్థితుల ప్రభావంతో కమర్షియల్ గ్యాస్ సరఫరా నిలిచిపోయిందని చెప్పారు. గ్యాస్ డీలర్లు ఇప్పటికే సుమారు 35 శాతం ధర పెంచినప్పటికీ, నిన్నటి నుంచి సరఫరాను పూర్తిగా నిలిపివేశారని ఆవేదన వ్యక్తం చేశారు. హాస్టల్ నిర్వహణలో గ్యాస్ ప్రాణవాయువులాంటిదని, గ్యాస్ లేకపోవడం వల్ల వంటలు చేయడం అసాధ్యంగా మారిందని అన్నారు. ఒక సిలిండర్ ద్వారా రోజుకు సుమారు 309 మందికి మాత్రమే భోజనం తయారు చేయగలమని, ప్రస్తుతం సరఫరా లేకపోవడం వల్ల అల్పాహారం, భోజనాల ఏర్పాటులో తీవ్ర సమస్యలు ఏర్పడ్డాయని తెలిపారు. దీనివల్ల లక్షలాది మంది విద్యార్థులు, ఉద్యోగులు ఇబ్బందులు పడే పరిస్థితి నెలకొంది. డీలర్లతో చర్చలు జరిపినా సమస్యకు సరైన పరిష్కారం దొరకలేదని, కనీసం నామమాత్రంగా అయినా గ్యాస్ సరఫరా చేయాలని కోరామని చెప్పారు. అవసరమైతే డొమెస్టిక్ గ్యాస్ ద్వారా అయినా హాస్టళ్లకు తాత్కాలికంగా సరఫరా చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హాస్టళ్లను ప్రాధాన్యత రంగంగా గుర్తించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణ చర్యలు తీసుకొని సరిపడ గ్యాస్ అందించాలన్నారు. అంతర్జాతీయ పరిస్థితుల ప్రభావంతో ఏర్పడిన ఈ సమస్యను ప్రభుత్వము అత్యవసరంగా పరిష్కరించాలని అసోసియేషన్ ప్రతినిధులు కోరారు. ఈ సమావేశంలో అసోసియేషన్ ట్రెజరర్ మహిధర్, నాయకులు జయరామిరెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, మధు, సూర్య, ప్రతాప్ రెడ్డి, వర్మ, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# గాత్ర సంస్కృతిపై గీతం విద్యార్థులకు అవగాహన



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): గీతం స్కూల్ ఆఫ్ హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ (జీఎస్ హెచ్ఎస్), హైదరాబాదులోని కళలు, ప్రదర్శన కళల విభాగం ఆధ్వర్యంలో బుధవారం గాన సంస్కృతి (వాయిస్ కల్చర్)పై హైబ్రిడ్ విధానంలో కార్యశాల నిర్వహించారు. చెన్నైలోని కే.ఎం.మ్యూజిక్ కన్జర్వేటరీ (ఏ.ఆర్.రెహమాన్ ఫౌండేషన్) లోని హిందూస్థానీ మ్యూజిక్ ఫ్యాకల్టీ డాక్టర్ హంబుల్ షైన్ ఈ కార్యశాలలో ప్రధాన శిక్షకుడిగా పాల్గొన్నారు. దీనిని ఆయన ఆన్ లైన్ లో నిర్వహించి, స్వర శిక్షణ యొక్క శాస్త్రీయ, కళాత్మక అంశాలపై విలువైన అంతర్దృష్టు లను విద్యార్థులకు అందించారు. ఒక గాయకుడు తమ గొంతును ఉపయోగించే వివిధ స్థాయిలు లేదా శ్రేణులు (రేంజెస్) గొంతు కదలికలు, నాణ్యతలో మార్పులను బట్టి మారతాయని హంబుల్ షైన్ చెప్పారు. ఛాతీ స్వరం (ఛెస్ట్ వాయిస్) తక్కువ స్థాయి స్వరాలు, మధ్యమ స్థాయి, హెచ్చు స్థాయి స్వరాలు (హెడ్ వాయిస్), సాధారణ స్వరాలు (ఫాల్సెట్టో), అత్యంత హెచ్చు స్వరస్థాయి లేదా ఈల వంటి ధ్వని (విజిల్ రిజిస్టర్)లతో సహా వివిధ స్వర స్థాయిల గురించి ఆయన వివరించారు. గాయకులు రాగాలను తగిన స్వర శ్రేణిలో ఎలా సమర్థవంతంగా పాడగలరో తెలుపుతూ, అదే సమయంలో స్వరంలో హెచ్చుతగ్గులు (మాడ్యులేషన్), స్వరాన్ని స్పష్టంగా లేదా దూరం వరకు వినిపించేలా (ప్రొజెక్షన్) చేసే నియంత్రణా పద్ధతులను కూడా ప్రదర్శించారు. ఈ కార్యశాలలో సందర్భాను సారం శైలి (రిజిస్టర్ బ్లెండ్), రెండు అచ్చులు కలిసి ఒకే శబ్దాన్ని పలికే విధానం (వోవల్ బ్లెండ్) వంటి స్వర మిశ్రమ పద్ధతులను కూడా వివరించారు. ఇవి గానంలో శబ్ద సమతుల్యత (టోనల్ బ్యాలెన్స్), సున్నితమైన పరివర్తనలను సాధించడానికి అవసరమన్నారు. సాంకేతిక అంశాలతో పాటు, గానం యొక్క మానసిక కోణాలను ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు. గాత్ర ప్రదర్శనలో మానసిక సంసిద్ధత, నిరీక్షణ, ఏకాగ్రత, భావోద్వేగ సంబంధం యొక్క ప్రాముఖ్యతలను విశదీకరించారు. ఈ కార్యశాల చివర్లో విద్యార్థులు తమ సందేహాలను అడిగి నివృత్తి చేసుకోవడానికి ప్రోత్సహించారు. ఆయన చేసిన ఆచరణాత్మక సూచనలు, ప్రభావవంతమైన స్వర స్థాయిల యొక్క సూక్ష్మ నైపుణ్యాలను అర్థం చేసుకోవడానికి విద్యార్థులకు సహాయపడింది. ఈ కార్యశాలను లలిత, ప్రదర్శన కళల విభాగ అధ్యాపకులు ఆనందు మురళి, దర్భా మృదురవళి నిర్వహించి, సమన్వయం చేశారు. ఈ కార్యక్రమం విద్యార్థులకు వృత్తిపరమైన గాత్ర శిక్షణ పద్ధతులకు విలువైన అవగాహనను అందించడమే గాక, సంగీత ప్రదర్శనలో గాత్ర సంస్కృతిపై వారి అవగాహనను పెంచింది.

# నానకరంగూడ జేబీఎం కాలనీ ఎంట్రన్స్ వద్ద వీధి వ్యాపారస్తుల అడ్డంకులు

## -వాహన రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు గురించి వినతి..దేవరకొండ బాలకృష్ణ బృందం



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): నానక రామ్ గూడ గ్రామంలోని జేబీఎం కాలనీ ఎంట్రన్స్ వద్ద వీధి వ్యాపారస్తులు, అనధికారిక వాహనాలు నిలిపివేయడంతో కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రతిరోజూ ముఖ్యంగా ప్రతి ఆదివారం కూరగాయల షాపులు, "హరే ఏక్ మాల్" స్టాళ్లు, పండ్ల దుకాణాలు ఏర్పాటు చేయడం తో పాటు అనధికారిక వాహనాలు నిలిపివేయడం వల్ల కాలనీకి వెళ్లే ప్రవేశద్వారం పూర్తిగా బ్లాక్ అవుతోంది. దీంతో కాలనీ వాసులు తమ ఇళ్లకు వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పలుమార్లు వ్యాపారస్తులకు చెప్పినప్పటికీ వారు పట్టించుకోవడం లేదని స్థానికులు తెలిపారు. అంతేకాకుండా వారిని ప్రశ్నించినప్పుడు కొందరు వ్యాపారస్తులు దాడికి దిగేలా ప్రవర్తిస్తున్నారని, దాంతో ప్రతి వారం గొడవలు జరుగుతున్నాయని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేశారు. తమకు జీహెచ్ఎంసీ అనుమతి ఉందని, మండల కార్యాలయానికి ప్రతి వారం ఒక్కో షాపు చొప్పున కొంత మొత్తాన్ని చెల్లిస్తున్నామని వ్యాపారస్తులు చెప్పి గొడవకు దిగుతున్నారని స్థానికులు పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రతి ఆదివారం జరిగే వారాంతపు సంత కారణంగా ట్రాఫిక్ సమస్య మరింత పెరుగుతోందని వారు తెలిపారు. ఈ నేపథ్యంలో శేరిలింగంపల్లి పరిధిలోని ఏఈ, ఈఈ అధికారులకు కాలనీ వాసులు వినతి పత్రం సమర్పించారు. కాలనీ ఎంట్రన్స్ వద్ద ట్రాఫిక్ ను నియంత్రించి సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ వినతి పత్రానికి కాపీలను గచ్చిబౌలి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, గచ్చిబౌలి పోలీస్ స్టేషన్, జీహెచ్ఎంసీ కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయానికి అందజేసిన కాలనీవాసులు.

# చట్టసభలలో ఓంకార్ పాత్రపై రవీంద్రభారతిలో జరిగే సభను జయప్రదం చేయండి

## -జిల్లా కార్యదర్శి మైదం శెట్టి రమేష్



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): ఎంసిపిఐ(యు) వ్యవస్థాపక నేత, వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు, మాజీ ఎమ్మెల్యే అమరజీవి కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ శతజయంతి సందర్భంగా మార్చి 17న హైదరాబాదులోని రవీంద్రభారతిలో "చట్టసభలలో ఓంకార్ పాత్ర" అనే అంశంపై రాష్ట్ర స్థాయి సభ నిర్వహించ నున్నట్లు యంసిపి ఐ(యు) జిల్లా కార్యదర్శి కామ్రేడ్ మైదం శెట్టి రమేష్ తెలిపారు. ఈ సభను జయప్రదం చేయాలని కోరుతూ మియాపూర్ స్టాలిన్ నగర్‌లోని ఎంసిపిఐ(యు) పార్టీ జెండా వద్ద గ్రేటర్ హైదరాబాద్ కమిటీ ఆధ్వర్యంలో గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి కామ్రేడ్ మైదం శెట్టి రమేష్ మాట్లాడుతూ.. నర్సంపేట నుంచి ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ భూ సమస్యలు, విద్య, వైద్యం, ఉద్యోగాలు, నీళ్లు-నిధుల వంటి ప్రజా సమస్యలపై అసెంబ్లీలో ధైర్యంగా మాట్లాడి ప్రజల గొంతుకగా నిలిచారని చెప్పారు. బూటకపు ఎన్‌కౌంటర్లను వ్యతిరేకిస్తూ శాసనసభలో రెండున్నర గంటల ప్రసంగంతో భార్గవ కమిషన్ ఏర్పాటుకు కారణమైన నాయకుడని పేర్కొన్నారు. మార్చి 17న ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరిగే ఈ సభకు రాష్ట్ర మంత్రులు శ్రీధర్ బాబు, సీతక్క, జూపల్లి కృష్ణారావు తో పాటు వామపక్ష పార్టీ జాతీయ, రాష్ట్ర నాయకులు హాజరవుతారని తెలిపారు. ప్రజాతంత్రవాదులు, వివిధ రాజకీయ వర్గాలు, కవులు, కళాకారులు, మేధావులు, మహిళలు, యువజనులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ సహాయ కార్యదర్శి తుడుం అనిల్ కుమార్, కార్యదర్శి వర్గ సభ్యులు తాండ్ర కళావతి, ఇస్లావత్ దశరథ్ నాయక్, కమిటీ సభ్యులు పి భాగ్యమ్మ, స్థానిక పార్టీ సభ్యులు యం రాణి, విజయలక్ష్మి, కిషన్, గంగాధర్ లక్ష్మి, వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# విహార యాత్రలో పేట న్యాయవాదులు



నారాయణపేట మార్చి 11(లోకల్ గైడ్). నారాయణపేట బార్ అసోసియేషన్ కాలపరిమితి ముగుస్తున్న సందర్భంగా న్యాయవాదులు విహార యాత్ర కు బయలు దేరారు.న్యాయవాదులంతా వివిధ పుణ్య క్షేత్రాలను దర్శిస్తూ పర్యాటక కేంద్రం గోవా లో పర్యటించి తిరిగి రానున్నారు.ఈ విహార యాత్రలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దామోదర్ గౌడ్, ఉపాధ్యక్షుడు నందు నామాజీ,ప్రధాన కార్యదర్శి చెన్నారెడ్డి,న్యాయవాదులు నారాయణ,విజయభాస్కర్,శివరాజ్,నవీన్,నర్సింలు,ప్రభంజన్,రామచంద్రయ్య తదితరులు ఉన్నారు.

# పదవ తరగతి పరీక్షలకు విద్యార్థులు సిద్ధం కావాలి - కుప్పల నిరంజన్



చర్ల : లోకల్ గైడ్ :చర్ల మండలంలో 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో విద్యార్థులు ఇప్పటి నుంచే పూర్తిస్థాయిలో సిద్ధం కావాలని బీఆర్ఎస్ చర్ల మండల యూత్ కార్యదర్శి కుప్పల నిరంజన్ సూచించారు. ప్రతి విద్యార్థి సమయపాలనతో చదువుతూ పాఠ్యాంశాలను పునశ్చరణ చేయాలని ఆయన తెలిపారు.విద్యార్థులు మోడల్ పేపర్లు, గత సంవత్సరాల ప్రశ్నాపత్రాలను సాధన చేయడం ద్వారా పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించవచ్చని ఆయన చెప్పారు. తల్లిదండ్రులు కూడా పిల్లలకు అనుకూలమైన చదువు వాతావరణం కల్పించి వారిని ప్రోత్సహించాలని కోరారు. పరీక్షలకు వెళ్తున్న విద్యార్థులకు ప్రజలు కూడా సహకరించి వారికి తోడుగా నిలవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పరీక్షల సమయంలో విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాయడానికి సమాజం మొత్తం సహకరించాలని అన్నారు. కష్టపడి చదివి 10వ తరగతి పరీక్షల్లో మంచి మార్కులు సాధించి పాఠశాలలకు, తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలని కుప్పల నిరంజన్ విద్యార్థులకు ఆకాంక్షించారు.

# రాయచూర్ బంద్ నేపథ్యంలో వాహనాల మళ్లింపు



మాగనూర్ మార్చి 11లోకల్ గైడ్ : కర్ణాటక రాష్ట్రంలోని రాయ చూర్ జిల్లాలో రిజర్వేషన్ల కోసం కొనసాగుతున్న బంద్ నేపథ్యంలోతెలంగాణకర్ణాటక సరిహద్దు ప్రాంతాల్లో పోలీసుల ద్వారా ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసినట్లు మక్తల్ సీఐ రామ్ లాల్ తెలిపారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడు తూ రాయచూర్ వైపు వెళ్లే వాహనాలను కృష్ణ మండలం గుడేబల్లూర్ శివారులోని టై రోడ్ జంక్షన్ వద్ద నిలిపి యాద్గిర్ వైపు మళ్లిస్తూ ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపడుతున్నామని తెలిపా రు. బంద్ కారణంగా రాయ చూర్ వైపు ప్రయాణించే వాహనాలు ఇబ్బందులు పడకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే ప్రయా ణం చేయాలని సూచించారు. రాయచూర్ వైపు వెళ్లాల్సిన వారు ప్రత్యామ్నాయ మార్గాలుఉపయోగించుకోవాలని అధికారుల సూచనలు పాటించాలని కోరారు.ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పోలీసులు అక్కడే బందోబస్తు నిర్వ హిస్తూ ట్రాఫిక్‌ను క్రమబ ద్ధీకరిస్తున్నారని తెలిపారు. శాంతి భద్రతలకు భంగం కలగకుండా పోలీసులు అప్రమత్తంగా విధులు నిర్వహిస్తున్నారని చెప్పారు.ఈ బందోబస్తులో ఎస్సై లు ఎస్.ఎం. నవీద్, భాగ్యలక్ష్మి రెడ్డి, రేవతి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# జనాభా అన్నిటికి ప్రామాణికం.

## జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. మార్చి 11. (లోకల్ గైడ్). జనాభ అన్నింటికీ ప్రామాణికం అని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో 2027 జనగణన పై ఏర్పాటు చేసిన 3 రోజుల శిక్షణ కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఒక దేశానికి జనగణన అతి ముఖ్యమని, ముఖ్యంగా దేశ అభివృద్ధి జనాభా పైనే ఆధారపడి ఉంటుందని, ప్రజలకు అవసరమైన పథకాల రూపకల్పనలో, అలాగే ఇతర అంశాలలో జనాభా కీలక పాత్ర వహిస్తుందని అన్నారు.అన్నింటికీ ప్రామాణికం జనాభానే అని, ఆ ప్రాంత జనాభాను బట్టి నిధుల కేటాయింపు, అభివృద్ధి ఆధారపడి ఉంటుందని, అందువల్ల జన గణను అందరూ సీరియస్ గా తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత మొదటిసారిగా జన గణన చేపట్టడం జరుగుతున్నదని, జనగణ కై ప్రభుత్వం జారీ చేసిన నియమ నిబంధనలు, హ్యాండ్ బుక్స్ అన్నిటిని జాగ్రత్తగా చదువుకోవాలని చెప్పారు.జనగణన రెండు విభాగాలుగా నిర్వహించడం జరుగుతుందని, కుటుంబాలు,మనుషుల లెక్కలు సేకరించడం జరుగుతుందన్నారు.2027 జన గణనలో భాగంగా డిజిటల్ పద్ధతిలో జనగణన నిర్వహించడం జరుగుతుందని, సరైన సమాచారంతో జనగణన చేపట్టాలని ఆయన కోరారు. జిల్లాలోని తిప్పర్తి మండలంలో పైలట్ ప్రాజెక్టు పద్ధతిన జనగణన నిర్వహించడం జరిగిందని, ఎన్నికల మాదిరిగానే జనగణనను నిర్వహించాల్సిన అవసరం ఉందని తెలిపారు. జనగణనకు గాను అవసరమైన టెక్నికల్ అసిస్టెంట్లు, సూపర్వైజర్లు, ఎన్యుమరేటర్లను నియమించాలని, చురుకైన వ్యక్తులను నియమించాలని ఆయన ఆదేశించారు. రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ మాట్లాడుతూ తహసిల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు చార్జ్ ఆఫీసర్లుగా ఉన్నందున సరైన వ్యక్తులను సూపర్వైజర్లుగా నియమించాలని, ఆరుగురు ఎన్యూమరేటర్లకు ఒక సూపర్వైజర్ ను నియమించాలని, మార్చి 31 నాటికి వీరిని నియామకం పూర్తిచేయాలని, అలాగే ఈ నెల 12లోగా టెక్నికల్ అసిస్టెంట్లను నియమించాలని, ఈనెల 21 నుంచి 23 వరకు టెక్నికల్ అసిస్టెంట్లకు శిక్షణ ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. ప్రతి 600 నుండి 700 జనాభాకు ఒక ఏన్యూమరేటర్ ను నియమించడం జరుగుతుందని ఆయన వెల్లడించారు. రాష్ట్ర సెన్సెస్ డైరెక్టర్ కార్యాలయ జాయింట్ డైరెక్టర్ రఘు మాట్లాడుతూ జన గణనలో సూపర్వైజర్ తో పాటు, ఎన్యూమరేటర్లు, చార్జ్ ఆఫీసర్ల పాత్ర కీలకమని అన్నారు. జనగణనను ఎలాంటి ఇబ్బంది లేకుండా నిర్వహించేందుకు ఎప్పటికప్పుడు మానిటర్ చేయాలని, 2011లో నిర్వహించిన జనగణన 16 సంవత్సరాల తర్వాత తిరిగి ఇప్పుడు నిర్వహించడం జరుగుతున్నదని, ఈ విడత యాప్ లో ఎన్యుమరషన్ చేయడం జరుగుతుందని, సూపర్వైజర్లు కూడా ఆన్లైన్లోనే వీటిని సరి చూసుకోవచ్చు అని, పోర్టల్ లో డీటెయిల్స్ అన్ని నమోదు చేయవలసి ఉంటుందని, జనగణన డేటా కరెక్ట్ గా ఉండేలా చూసుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, తాసిల్దార్లు, తదితరులు ఉన్నారు.



# అడవి సత్యారంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదా రులకు ప్రొసీడింగ్స్ పంపిణీ



నారాయణపేట మార్చి 11(లోకల్ గైడ్). మాగనూరు మండలం అడవి సత్యవార్ గ్రామంలో బుధవారం రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు సర్పంచ్ ఆనందమ్మ అధ్యక్షతన ఇందిరమ్మ ఇళ్ల అబ్బిదారులకు ప్రొసీడింగ్లు అందజేశారు .గ్రామ పంచా యతీ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాగ నూరు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆనంద్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు శివరాంరెడ్డి మాగనూరు మండల బిజెపి మండల అధ్యక్షుడు జయ నంద్ రెడ్డి , పంచాయతీ కార్యదర్శి ఏడుకోండలు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, పైలెట్ గ్రామం అడవి సత్య వర్, పెగడ బండ గ్రామ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదా రులకు ఇండ్ల పత్రాలు పంపిణీ చేశారు.

# నేడు కల్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ



నారాయణపేట మార్చి 11(లోకల్ గైడ్).మాగనూర్ మండలంలో కల్యాణ లక్ష్మీ, షాది ముబారక్ లబ్ధిదారులకు ఈ నెల 12న మంత్రి శ్రీహరి ఆదేశాల మేరకు ఉదయం 9 :30 నిమిషాలకు మాగనూర్ తాసిల్దార్ కార్యాలయంలో చేక్కులు పంపిణీ చేస్తున్నట్లు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అశోక్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు.కార్యక్రమానికి మండలంలోని వివిధ గ్రామాలసర్పంచులు ,ఉపసర్పంచ్లు, వార్డ్ మెంబర్లు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు వివిధ శాఖల అధికారులు కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.

# వేసవిలో కూరగాయల సాగు అద్భుతం శాసన పల్లి గ్రామం

వ్యవసాయ అధికారి దివాకర్



నారాయణపేట మార్చి 11(లోకల్ గైడ్).వేసవి కాలంలో నారాయణపేట జిల్లా శాసన పల్లి గ్రామంలో కూరగాయల సాగు అద్భుతంగా జరుగుతుందనీ వ్యవసాయ అధికారి దివాకర్ అన్నారు.గ్రామంలో అందరు రైతులు నారాయణపేట పట్టణం సమీపంగా ఉన్నందున కూరగాయల సాగు అధికంగా శాసన్ పల్లి గ్రామంలో విస్తరించడం ప్రతి రైతు బోరు బావులున్న రైతులు టమాటా వంకాయ మిరపకాయ ఆకుకూరలు బీరా బెండ సాగుకు ప్రాధాన్యత నిచ్చి ప్రతిరోజు కూరగాయల మార్కెట్ కు తాజా కూరగాయలు అందిస్తున్నరని అన్నారు.బుధవారం ఆయన శాసనపల్లి గ్రామం సందర్శించారు. ప్రతి పొలంలో కూరగాయలను చూసి వంకాయ తోటలో సస్యరక్షణ భాగంగా పురుగులు రాకుండా ముందు దృష్టి పెట్టి మందులు పిచికారి చేయాలనీ సూచించారు. తోటను ఆరోగ్యంగా కాపాడాలి ఈ తోట సంవత్సరం వరకు పంట పండుతుంది రక్షించుకుంటే మంచి లాభంగా ఆర్థికంగా బాగుంటుందని తెలిపారు.కూరగాయల సాగుకు శాసనపల్లి భూములు చాలా అనుకూ లంగా ఉన్నవనీ వేసవికాలంలో మంచి దిగుబడినిచ్చే రకాలు మొక్కలు ఎన్నుకొని నాటుకోవాలన్నారు అధిక దిగుబడి నిచ్చే పంటలు పండించి ఆర్థికంగా బాగుండాలని తెలిపారు. ప్రతి కుటుంబానికి రోజు ఆర్థికంగా లాభం రావాలంటే కూరగాయల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలనీ అన్నారు.ఈ కార్యక్రమంలో మండల భారతీయ కిసాన్ సంగం అధ్యక్షులు గణప శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 12న ప్రజా పాలన ప్రగతి ప్రణాళికపై ప్రజా ప్రతి నిధులకు శిక్షణ

అదనపు కలెక్టర్ ఫణీందర్ రెడ్డి

నారాయణపేట మార్చి 11(లోకల్ గైడ్). ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నూతనంగా ఎన్నికైన సర్పం చులు, మున్సిపల్ కౌన్సిలర్ లకు ఈ నెల 12న నిర్వహి స్తున్న ఒకరోజు శిక్షణ తరగ తులను సద్వినియోగం చేసు కోవాలని జిల్లా అదనపు కలెక్టర్ ఫణిందర్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నారాయణపేట లోని గాయత్రి ఫంక్షన్ హాల్ లో నూతనంగా ఎన్నికైన నారాయణపేట జిల్లాలోని సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్ల కు జిల్లా స్థాయిలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం పై ఒక రోజు ఓరియంటేషన్ శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా రాష్ట్ర పశుసంవర్ధక,పాడి పరిశ్రమ అభివృద్ధి, మత్స్య, క్రీడలు యువజన సర్వీసుల శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి హాజరవుతున్నారని ఆయన తెలిపారు.కాగా ఈ కార్యక్రమం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు నిర్వ హించబడుతుందని, ఈ శిక్షణ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ఇతర అభివృద్ధి పనులు, 99 రోజుల పాటు నిర్దేశిత తేదీలలో షెడ్యూల్ ప్రకారం నిర్వహించే వివిధ కార్యక్రమాలపై వారికి జిల్లా అధికారులు, నిష్ణాతులైన మాస్టర్లచే పూర్తిస్థాయిలో అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమానికి జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల సర్పంచులు, నాలుగు మున్సిపాలిటీల కౌన్సిలర్లు హాజరై శిక్షణ తరగతులు సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ కోరారు.

# న్యాయం జరుగుతుందనే నమ్మకాన్ని బాధితుల్లో కలిగించాలి: జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్



నారాయణపేట మార్చి 11(లోకల్ గైడ్).బాధితులకు పోలీస్ స్టేషన్ కు వెళితే న్యాయం జరుగుతుందన్న నమ్మకాన్ని బాధితులకు కల్పించాలని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ అన్నారు. బుధవారంనారాయణపేట రూరల్ పోలీస్ స్టేషన్ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం జరుగుతుందనే నమ్మకాన్ని కలిగించాలని వారికి పోలీసులంటే భరోసా భద్రత కలిగేలా సమర్థవం తంగా పనిచేయాలని ఎస్పీ తెలిపారు.ఈ సందర్భంగా స్టేషన్ పరిసరాలు, రిసెప్షన్, స్టేషన్ రికార్డులు, నమోదు అవుతున్న కేసుల వివరాలు పరిశీలించారు.కేసుల దర్యా ప్తులో అలసత్వం వహించ వద్దని, కేసు నమోదు అయిన వెంటనే బాధితులకు రిసిప్ట్ మరియు ఎఫ్ ఐ ఆర్ కాపీ తప్పనిసరిగా ఇవ్వాలని సూచించారు. ఘటనలపై సమాచారం అందిన వెంటనే బాధితుల వద్దకు వెళ్లి ఆన్ సైట్ ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయాలని ఆదేశించారు.ప్రజ ల ఫిర్యాదులపై వెంటనే స్పందిస్తూ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలని తెలిపారు. డయల్-100 కాల్స్‌కు బ్లూ కోల్ట్, పెట్రో కార్ సిబ్బంది వెంటనే స్పందించి సంఘట నా స్థలానికి చేరుకోవాలని సూచించారు.స్టేషన్ పరిధిలో విజిబుల్ పోలీసింగ్ పెంచు తూ గ్రామాలను తరచూ సందర్శించాలని, పాత నేర స్థులపై నిఘా ఉంచాలని, నేరాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ ముఖ్యంగా యువతకు మాదకద్రవ్యాలు, ట్రాఫిక్ నియమాలు, సైబర్ నేరాల నివారణపై అవగాహన కార్యక్రమాలునిర్వహించాలని సూచించారు.అదేవిధంగా అక్రమ ఇసుక రవాణా, రేషన్ బియ్యం, మత్తు పదార్థాల అక్రమ రవాణాను అరిక ట్టేందుకు ప్రత్యేక డ్రైవ్ నిర్వ హించి వాహనాల తనిఖీలు ముమ్మరం చేయాలని ఆదేశించారు. పోలీస్ శాఖ ఉపయోగిస్తున్న నూతన టెక్నాలజీపై పూర్తి అవగాహ న కలిగి ఉండాలని సిబ్బం దికి సూచించారు. పోలీస్టేషన్ను పరిశుభ్రంగా ఉంచుకుంటూ క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలని, స్టేషన్ పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ తెలిపారు.ఈ తనిఖీల్లో నారాయణపేట రూరల్ ఎస్ఐ రాముడు పోలీ సు సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు డయల్ యువర్ ఎస్పీ



నారాయణపేట మార్చి 11:(లోకల్ గైడ్).ప్రజల సమస్యలను తెలుసు కోవడం, పరిష్కరించడంలో భాగంగా ఈ నెల 12 న జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ డయల్ యువర్ ఎస్పీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు, పిర్యాదుదారులు కాల్ చేయాలనుకునే వారు ఎస్పీ ఆఫీస్ నంబర్: 0850 6281182 కు ఉదయం 11:00 నుండి మధ్యాహ్నం 12:00 వరకు కాల్ చేయాల ని ఎస్పీ తెలిపారు.ఈ సంద ర్భంగా ఎస్పీ స్వయంగా ప్రజలతో మాట్లాడి ఫిర్యాదు లు, సూచనలు, అభ్యంత రాలు స్వీకరించి తక్షణ పరిష్కార మార్గాలను సూచి స్తారు. ప్రజలు ఈ అవకాశా న్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ తెలిపారు.

# దివ్యాంగులకు ప్రైవేటు సంస్థలలో జీవనోపాధి కల్పించాలి

సిపిఐ బంటు వెంకటేశ్వర్లు



మిర్యాలగూడ మార్చి 11 (లోకల్ గైడ్ తెలంగాణ)భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కి మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి కి మిర్యాలగూడ డివిజన్ పరిధిలో దివ్యాంగులకు ప్రైవేటు సంస్థలలో జీవనోపాధి కల్పించాలని మెమోరాండం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మిర్యాలగూడ డివిజన్ పరిధిలో దివ్యాంగులు అందు లు శారీరక బదిరిలు మొదలైన వారు ఉపాధి లేకుండా ఉన్నారని వారికి ప్రభుత్వ సంస్థలలో మూడు శాతం రిజర్వేషన్ కల్పించింది అర్హత ఉన్న దివ్యాంగులకు ప్రభుత్వ కార్యాలలో ఉద్యోగ నియామకాలు చేసుకుని వారికి జీవనోపాధి కల్పిస్తున్నది అదేవిధంగా మిర్యాలగూడ పట్టణంలో ప్రైవేటు సంస్థలు స్థానిక రైస్ మిల్లులు.సిఎంఆర్ మాల్ చెన్నై షాపింగ్ మాల్ జీవి మాల్ డి మార్ట్ రిలయన్స్ మార్ట్ లలిత జ్యువెలరీ మలబార్ గోల్డ్ జ్యువలరీ మొదలైనవి మన మిర్యాలగూడలో అనేక మాల్స్ ఉన్నాయని వారన్నారు తెలంగాణ రాష్ట్రంలో బదిరులకు నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మండలం అవంతిపురం గ్రామంలో ప్రభుత్వ బది రుల పాఠశాల కలదు అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో. ఏకైక ప్రభుత్వ బదిరుల జూనియర్ కళాశాల కూడా కలదు అందువలన మన మిర్యాలగూడ డివిజన్ పరిధిలో ఎక్కువగా బధిరులు ఉన్నారని వారన్నారు మన మిర్యాలగూడలో 25 సంవత్సరాలు పైబడిన వారు ఎక్కువగా ఉన్నారని వారు అన్నారు వీరు ఆర్థికంగా చాలా వెనుకబడి ఉన్నారు . వీరు శారీరకముగా దృఢంగా ఉంటారు పనిలో మంచి క్రమశిక్షణ కలిగి నిబద్దతు యాజమాన్యం చెప్పిన పని చేసేందుకు వారు సిద్ధంగా ఉన్నారని వారు యాజమాన్యానికి వేలాంటి ఇబ్బందులు కలగకుండా ఉంటారని వారన్నారు వీరందరికీ సబ్ కలెక్టర్ గారు స్థానిక మన ఎమ్మెల్యే గారు ప్రైవేట్ యాజమాన్యంతో మాట్లాడి వారందరికీ ఉపాధి అవకాశం కల్పించవలసినదిగా మిర్యాలగూడ భారత కమ్యూనిస్టు పార్టీ వారికి సవినయంగా మనవి చేస్తున్నాను సమర్పించిన వారిలో సిపిఐ పార్టీ మండల లు అంజన్న పెల్లి రామలింగం జిల్లా యాదగిరి. బదిరిల్లు రిటైర్మెంట్ ప్రిన్సిపాల్ సాలె జగన్ జిల్లా సహాయ కార్యదర్శి బిల్లా కనకయ్య ఎస్కే షమీం పరమేష్ వేణు అనంతరాజు ఎంఏ అజిత్ సిహెచ్ సిద్ధార్థ మహేష్ మధు శ్రీనివాస్ నాయక్ మౌనిక కవిత రాజు రవి రంజిత్ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి.

జిల్లా విద్యాధికారి బిక్షపతి.



మిర్యాలగూడ మార్చి 11( లోకల్ గైడ్ తెలంగాణ) మిర్యాలగూడ పట్టణంలోని రైతు వేదిక నందు మిర్యాలగూడ డివిజన్ లోని పదవ తరగతి పరీక్ష నిర్వహణ కోసం నియామకమైన ఇన్విజిలేటర్ అందరికీ పరీక్ష నిర్వహణ కొరకు వారికి ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. వారు మాట్లాడుతూ పరీక్ష ప్రశాంత వాతావరణంలో జరిగేటట్లు మరియు ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పరీక్ష కేంద్రంలో సెల్ ఫోన్ తో పాటు,



ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతించబడవు. కావున చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్మెంట్ ఆఫీసర్స్, మరియు ఇన్విజిలేటర్స్ పరీక్ష నిర్వహణలో ఎటువంటి లోపాలు లేకుండా బాధ్యత వహించాలని పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. విద్యార్థులు ఒక పరీక్ష అయిపోయిన తర్వాత మరో పరీక్ష కోసం పాఠశాలకు వెళ్లి సంసిద్ధులు అయ్యేటట్లు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు బాధ్యత తీసుకోని అత్యుత్తమ ఫలితాల సాధన కొరకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ఎగ్జామినేషన్ అధికారి యూసుఫ్,డి సి ఈ బి సెక్రటరీ కొమ్ము శ్రీనివాస్, మండల విద్యాధికారులు ధీరావత్ ధర్మానాయక్, లక్ష్మణ్ నాయక్, రవి నాయక్, వెంకన్న, వరలక్ష్మి, ఉపాధ్యాయులు కొర్ర కృష్ణ కాంత్ నాయక్, తావుర్యా, తిరుపతి, సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, సాజిద్ అలీ, దస్తగిరి, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# శీతాకాల ప్రత్యేక శిబిరం.

అధికారిక విద్య లేదా సాధారణ ఉపాధిలో లేని యువత సర్వే.



మిర్యాలగూడ మార్చి 11 (లోకల్ గైడ్ తెలంగాణ ) కేఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల మిర్యాలగూడెం ఎన్ఎస్ఎస్ యూనిట్ 1 ఎన్ఎస్ఎస్ యూనిట్ 2 ఆధ్వర్యంలో శీతాకాల ప్రత్యేక శిబిరం ఐదవరోజు మిర్యాలగూడ మండలం గూడూరు కృష్ణాపురం గ్రామాలలో అధికారిక విద్య లేదా సాధారణ ఉపాధిలో లేని యువత సర్వే, సర్వేలో భాగంగా గ్రామాలలో విద్యకు దూరంగా ఉన్నటువంటి యువత ఉపాధి లేనటువంటి యువత గురించి సమాచారాన్ని సేకరించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ భీమార్జున్ రెడ్డి, ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ నాగరాజు,డాక్టర్ శివకృష్ణ, డాక్టర్ నరేష్, నాగరేఖా రాణి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ శ్రీనివాసరావు, డాక్టర్ ఆర్ స్వప్న, కళాశాల అధ్యాపక అధ్యాపకేతర్లు ఎన్ఎస్ఎస్ వాలంటరీలు పాల్గొన్నారు.

# ఆడపిల్లలను కాపాడటం పై వ్యాసరచన పోటీ.



మిర్యాలగూడ మార్చి 11(లోకల్ గైడ్ తెలంగాణ)ఐసిడిఎస్ మిర్యాలగూడ అర్బన్ ప్రాజెక్ట్ పరిధిలోని గాంధీ నగర్ సెక్టార్ లో గల జడ్.పి.హెచ్ షాబునగర్ ఇంగ్లీష్ మీడియంమిర్యాలగూడ నందు సిడిపిఓ రేఖల మమత మేడం ఆదేశాల మేరకు బేటీ బచావో బేటి పడావో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా సేవ్ ద గర్ల్ చైల్డ్ పై పిల్లలకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు .పోటీలో ప్రతిభ కనబరిచిన బాలికలకు ప్రథమ, ద్వితీయ,తృతీయ బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా సూపర్వైజర్ నజీమ బేగం మహమ్మాద్ మాట్లాడుతూ...ఆడపిల్లలను గర్భంలో ఉన్నప్పుడు చిదిమివేయరాదు. భ్రూన హత్యలను నివారించాలి.పురిటిలోనే ఆడపిల్లలను చంపరాదు. ఆడపిల్లలు పుట్టినచో వద్దు అనుకుంటే ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ఊయలలో వేయాలి అంతేగానీ అక్రమ దత్తత ఇవ్వరాదు . ఆడపిల్లలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉంది.అలాగే ఈ మధ్యకాలంలో మొబైల్ లొ అనేకరకాల యాప్స్ లలో ఫ్రెండ్స్ రిక్వెస్ట్ పేరిట ఎన్నో మోసాలకు గురి అవుతూ తనువును కూడా చాలిస్తున్నారు .దీనికి కారణం తెలిసి తెలియని వయస్సులో అవతలి వ్యక్తి చెప్పే మాయమాటలకు లొంగిపోవడం జరుగుతుంది. ఇలాంటి క్రైమ్స్ కుఆడపిల్లలు దూరంగ ఉండాలని ఎవరైనా తెలియని వ్యక్తి మీ వివరాలు అడిగినట్లయితే వారికీ ఎటువంటి వివరాలు ఇవ్వకుండా 100 కు కాల్ చేసి అక్కడి సమాచారాన్ని పోలీస్ వారికి చేరావేయాలని ఆలాగే బాల్యవివాహలను అరికట్టాలని, ఆడపిల్లలకు 18సంవత్సరాలు , మగపిల్లలకు 21 వ సంవత్సరాల వయస్సు పూర్తి అయ్యేంత వరకు వివాహలు చేయరాదనీ తెలిపారు.అలా చేసిన వివాహలను బాల్య వివాహాలు అంటారు.అలాంటి బాల్యవివాహాలకు పాల్పడిన వారికీ చట్ట పరమైన శిక్ష లకు అర్హులు అవుతారని ఆడపిల్లల్ని కాపాడుకోవడం మన అందరి బాధ్యత, అలాగే ఆడపిల్లలు చదువుకోవడానికి ప్రభుత్వం ఎన్నో సదుపాయాలు కల్పిస్తుంది. ఆడపిల్లలకి ఎలాంటి ఆపద వచ్చినా అక్కున చేర్చుకోవడానికి బాలసదనాలు ఉన్నాయి. టోల్ ఫ్రీ నెంబర్లు 1098 , 181,112, 100 లకు కాల్ చేసి తెలియపరచాలని గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి, ఆడపిల్లల చదువు గురించి, ఆడపిల్లల భద్రత గురించి, అక్రమ దత్తత గురించి ,పిల్లలు డ్రాప్ ఔట్ కాకుండా, అందరూ చదువుకోవాలి అని, బాల్య వివాహాలు చేసుకోకూడదు అని , అందరూ చదువుకొనేల చూడాల్సిన బాధ్యత మనందరి పైన ఉంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ : నజీమ బేగం మహమ్మద్ జడ్.పి.హెచ్.ఎస్ శాబునాగర్ ఇంగ్లీష్ మీడియం హెడ్ మాస్టర్ వీరయ్య టీచర్స్ కల్పన, జ్యోతి,లక్ష్మి బాయ్,మనోహరి,జ్యోతి, నాగయ్య ,నరేందర్ , విజయ భాస్కర్ స్కూల్ స్టాఫ్అంగన్వాడీ టీచర్స్: షమీమ్ ,నసీమా స్కూల్ పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# పులిగుండాల గ్రామంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం ఉత్సాహంగా

6వ రోజు శుభ్రత కార్యక్రమంలో గ్రామస్తుల భాగస్వామ్యం

క్లీన్ అండ్ గ్రీన్ లక్ష్యంతో పులిగుండాలలో స్వచ్ఛత కార్యక్రమం

యువత, మహిళలతో కలిసి గ్రామ శుభ్రత కార్యక్రమం

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పులిగుండాల గ్రామంలో 6 వ రోజు స్వచ్ఛభారత్



భద్రాద్రి జిల్లా, చర్ల : లోకల్ గైడ్ :ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా 6వ రోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, చర్ల మండల పరిధిలో ఉన్న పులిగుండాల గ్రామపంచాయతీలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మాజీ సర్పంచ్ సోడి చలపతి ఆధ్వర్యంలో గ్రామంలోని ఆర్ అండ్ బీ రోడ్లు, సీసీ రోడ్లపై గ్రామ యువత, విద్యార్థులు, మహిళలు కలిసి శుభ్రత కార్యక్రమాన్ని చేపట్టారు.గ్రామంలో ప్రతి ఒక్కరూ స్వచ్ఛభారత్ కార్యక్రమంలో పాల్గొని గ్రామాన్ని క్లీన్ అండ్ గ్రీన్‌గా ఉంచేందుకు బాధ్యత తీసుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు. ప్రజా ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యం ఇస్తూ వివిధ కార్యక్రమాలను చేపడుతోందని, వాటి గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, యూత్ ప్రెసిడెంట్ సోడి నాగరాజు, వార్డు సభ్యులు మడకం ఆదిలక్ష్మి, మడకం లక్ష్మణ్, విద్యా కమిటీ చైర్మన్ సోడి శ్రీను, అంగన్‌వాడీ టీచర్ సోడి రాధ, గంగరాజు, నాని బాబు తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్‌కు నో చెప్పిన విద్యార్థులు పేటలో ప్రహరీ క్లబ్ అవగాహన విజయ వంతం

నారాయణపేట మార్చి 11(లోకల్ గైడ్). సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో ప్రహరీ క్లబ్ సభ్యులకు మాద కద్రవ్యాల దుర్వినియోగ నివారణపై నిర్వహించిన జిల్లా స్థాయి ఓరియంటేషన్ కార్యక్రమం బుధవారం విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమం జిల్లా పోలీస్ విభాగంలోని ఈగల్ విభాగం సహకారంతో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో 2025 సంవత్సరానికి సంబంధిం చిన ఎస్ ఎం డి పి రిపోర్ట్‌లో కేసులు నమోదు అయిన పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎంపిక చేసిన 20 పాఠశాలల నుండి ప్రహరీ క్లబ్ ఇన్‌చార్జ్ ఉపాధ్యాయులు, విద్యా ర్థులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ దుష్ప్రభావాలపై అవగాహన

ఈ సందర్భంగా ఎక్సైజ్ ఎస్ఐ శిరీష విద్యార్థులకు మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే ప్రమాదాలు, ఆరో గ్యంపై మరియు భవిష్యత్తుపై వాటి దుష్ప్రభావాల గురించి వివరంగా అవగాహన కల్పిం చారు. డ్రగ్స్ వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం దెబ్బతిం టుందని, విద్యార్థుల చదువు, జీవిత లక్ష్యాలు కూడా దెబ్బతింటాయని తెలిపారు. స్నేహితుల ప్రభా వం లేదా ఆసక్తి వల్ల డ్రగ్స్‌కు అలవాటు పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు. మంచి స్నేహితులను ఎంచు కోవడం, సమయాన్ని సద్వి నియోగం చేసుకోవడం తల్లిదండ్రులు,ఉపాధ్యాయులతో సన్నిహితంగా ఉండడం ద్వారా డ్రగ్స్ నుండి దూరం గా ఉండవచ్చని సూచించా రు.



## పోలీస్ శాఖ వ్యూహాలపై సూచనలు

ఎస్ఐ వెంకటేశ్వర్లు మాట్లా డుతూ మాదకద్ర వ్యాల నియంత్రణలో పోలీస్ శాఖ తీసుకుంటున్న చర్యలను వివరించారు. పాఠశాల స్థాయిలో డ్రగ్స్ నివారణకు అనుసరించాల్సిన వ్యూహా లను వివరించి, అనుమానా స్పద పరిస్థితులు గమనించి నప్పుడు వెంటనే ఉపాధ్యా యులకు లేదా పోలీసులకు తెలియజేయాలని విద్యా ర్థులకు సూచించారు.

## ప్రహరీ క్లబ్‌ల పాత్ర కీలకం

ఏఎంఓ విద్యాసాగర్ మాట్లా డుతూ విద్యార్థి దశలో మంచి అలవాట్లు పెంపొందిం చుకోవడం అత్యంత ముఖ్య మని అన్నారు. డ్రగ్స్ వంటి చెడు అలవాట్లు వ్యక్తి ఆరో గ్యం, చదువు, కుటుంబ భవిష్యత్తును దెబ్బతీస్తా యని తెలిపారు. విద్యార్థులు తమ సమయాన్ని చదువు లు, క్రీడలు , సృజనాత్మక కార్యక్రమాలలో వినియో గించుకోవాలని సూచించా రు. పాఠశాలల్లో ఏర్పాటు చేసిన ప్రహరీ క్లబ్‌లు విద్యా ర్థులను చెడు అలవాట్ల నుండి దూరంగా ఉంచడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తా యని చెప్పారు.

## విద్యార్థులే మార్పుకు దూతలు

సీఎంఓ రాజేందర్ కుమార్ మాట్లాడుతూ మాదకద్ర వ్యాల నివారణలో విద్యా ర్థుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. ప్రహరీ క్లబ్ సభ్యు లు తమ పాఠశాలల్లో ఇతర విద్యార్థులకు కూడా అవగా హన కల్పించేలా ముందుం డాలని సూచించారు. ఉపా ధ్యాయులు, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు కలిసి పని చేస్తే పాఠశాలల్లో ఆరో గ్యకరమైన వాతావరణం ఏర్పడుతుందని తెలిపారు.

## డ్రగ్ నిర్మూలన ప్రతిజ్ఞ

కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు ప్రశంసా పత్రా లు అందజేశారు. చివరగా విద్యార్థులు, ఉపాధ్యాయు లు అందరూ కలిసి డ్రగ్ నిర్మూలన ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమాన్ని ఏఎంఓ విద్యా సాగర్, సీఎంఓ రాజేందర్ కుమార్ సమన్వయం చేసి నిర్వహించారు.

# అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు.

- ఇసుక కోసం ప్రభుత్వ అనుమతులు తప్పనిసరి.
- అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ సీజ్.
- పెద్దేముల్ ఎస్సై ప్రశాంత్ వర్ధన్.



లోకల్ గైడ్/ తాండూర్: ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఎవరైనా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పెద్దేముల్ ఎస్సై ప్రశాంత్ వర్ధన్ హెచ్చరించారు.ఎస్సై తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి..బుధవారం జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఆదేశాల మేరకు, పికెట్ నిర్వహించగా.. రుక్మాపూర్ గ్రామంలో ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ను గమంచి, అనుమతి పత్రాలను అడగగా, ఎలాంటి అనుమతి లేవు.ఈ క్రమంలో అక్రమంగా ఇసుకను తరలిస్తున ట్రాక్టర్ డ్రైవర్ కుర్వ కిరణ్ కుమార్ తో పాటు అట్టి ట్రాక్టర్ ను పోలీస్ స్టేషన్ తీసుకొచ్చి కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై ప్రశాంత్ వర్ధన్ వెల్లడించారు.ఇసుక కోసం తప్పకుండా అనుమతులు పొందాలని సూచించారు.అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

# 40 శాతం రాయితీతో వ్యవసాయ డ్రోన్లు.

- అర్హులైన వారు ఏఈఓ లను సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలి.
- మండల వ్యవసాయ అధికారి పవన్ ప్రీతం.



లోకల్ గైడ్/ తాండూర్: ఆరుగాలం శ్రమించే రైతన్నలకు వ్యవసాయంలో ఆధునికతను జోడించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రైతులకు సబ్సిడీ ద్వారా వ్యవసాయ డ్రోన్లు అందించేందుకు ప్రణాళిక సిద్ధం చేసింది. గరిష్ఠంగా రూ.4 లక్షల వరకు సబ్సిడీ అందించనుంది. ముఖ్యంగా డ్రోన్ల ద్వారా వ్యవసాయ పనులను త్వరితగతిన పూర్తి చేయడమే కాకుండా రైతులకు అధిక ఖర్చులను తగ్గించుకునేందుకు అవకాశం ఉంటుంది. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారితో మాట్లాడుతూ... వ్యవసాయంలో డ్రోన్ల వినియోగం వలన పురుగుల మందులు, సూక్ష్మ పోషకాలను పంటలకు అందించేందుకు డ్రోన్లను విధిగా వినియోగిస్తున్నారని తెలిపారు. ఇందుకోసం రైతు సహకార సంఘాలు వ్యవసాయ సంఘాలు, మండల కేంద్రంలోని రైతు వేదికలో వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

# పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి

- వేతనాలు చెల్లించే వరకు విధుల్లోకి రాము.
- మెడికల్ అధికారికి ఆశ వర్కర్ల వినతి పత్రం.



లోకల్ గైడ్/తాండూర్: తమ రెండు నెలల పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని, లేనిపక్షంలో విధుల్లోకి రామని పలువురు ఆశా వర్కర్లు, పెద్దేముల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి శ్వేతకు బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు ఆశ వర్కర్లు మాట్లాడుతూ... గత రెండు నెలల నుంచి జీతాలు లేకపోవడంతో కుటుంబాన్ని పోషించడం ఇబ్బందికరంగా మారింది. తక్షణమే రెండు నెలల పెండింగ్ వేతనాలను చెల్లించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో నేటి నుంచి విధులకు హాజరు కాలేమని తెలిపారు. ఇదిలా ఉంటే రాత్రి పగలు అని తేడా లేకుండా, గర్భిణీ స్త్రీలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఆసుపత్రికి తీసుకెళ్లడం, సురక్షితమైన ప్రసవం కోసం వెన్నంటి ఉండడం, చిన్నపిల్లలకు అవసరమైనప్పుడల్లా టీకాలు వేయించడం, స్థానిక ప్రజలకు ఆరోగ్యం పై అవగాహన కల్పించడం వంటి అనేక కార్యక్రమాలలో చురుగ్గా ఉండే ఆశ వర్కర్లకు ప్రభుత్వం సకాలంలో జీతాలు చెల్లించకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ కార్యక్రమంలో అనూష, ఇందిరా, అరుణ, పుష్ప, తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ జిల్లా బార్ అసోసియేషన్‌లో మహిళా న్యాయవాదులకు 30 శాతం రిజర్వేషన్

వరంగల్ జిల్లా బార్ అసోసియేషన్ సర్వ సభ్య సమావేశంలో తీర్మానం




హనుమకొండ జిల్లా ప్రతినిధి మార్చి11(లోకల్ గైడ్ న్యూస్):సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు వరంగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు వలస సుధీర్ అధ్యక్షతన బుధవారం కోర్టు హాల్ లో జరిగిన వరంగల్ బార్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశంలో మహిళా న్యాయవాదులకు 30 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తూ ఐదు పదవులను మహిళలకు కేటాయించినట్లు ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ సమావేశంలో బార్ అసోసియేషన్ కార్యవర్గ కమిటీ తీసుకున్న నిర్ణయాలను సర్వసభ్య సభ ముందుకు తీసుకువచ్చారు. సభ్యుల చర్చల అనంతరం సర్వత్రిక సభ పలు తీర్మానాలను ఆమోదించింది.మహిళ న్యాయవాదులకు ఉపాధ్యక్షురాలు, కోశాధికారి పదవులను ఈసారి కొత్తగా ఇవ్వడంతో పాటు గతంలో ఉన్న సంయుక్త కార్యదర్శి, సీనియర్ కార్యవర్గ సభ్యురాలు, జూనియర్ కార్యవర్గ సభ్యురాలు మొత్తం కలిపి ఐదు పదవులను మహిళలకు కేటాయించినట్లు అధ్యక్షులు వలస సుధీర్ తెలిపారు. మహిళా పదవులతో కలిపి మొత్తం 16 పోస్టులకు వరంగల్ బార్ అసోసియేషన్ ఈ నెల చివరిలో ఎన్నికలు నిర్వహించబడుతాయని తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు వలుస సుధీర్ మాట్లాడుతూ మహిళలు బలహీనులు కాదని, వారికి అవకాశం కల్పిస్తే అసాధ్యాన్ని కూడా సాధ్యం చేస్తారని అన్నారు.మహిళా న్యాయవాదులకు రిజర్వేషన్లు కల్పించడం పట్ల పలువురు న్యాయవాదులు అభినందనలు తెలిపారు. ఈ సమావేశంలో వరంగల్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి దండాపంతుల రమాకాంత్, ఉపాధ్యక్షులు మైదం జయపాల్, సంయుక్త కార్యదర్శులు ముసిపట్ల శ్రీధర్ గౌడ్, రేవూరి శశిరేఖ, క్రీడా సంయుక్త కార్యదర్శి నలిగంటి శివప్రసాద్, కార్యనిర్వాహక సభ్యులు ఇజ్జగిరి సురేష్, కలకోట్ల నిర్మల జ్యోతి, మర్రి రాజు, మడిపెల్లి మహేందర్, తోట అరుణ తదితర కార్యవర్గ సభ్యులు సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

# గిరిజన విద్యార్థులకు సేవా హస్తం.... పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించాలి.....

ఆసిఫాబాద్ ఏఎస్పి చిత్తరంజన్....



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)10వ తరగతి పరీక్షలు విద్యార్థుల జీవితంలో ఒక ముఖ్యమైన మైలురాయి అని ఆసిఫాబాద్ ఎఎస్పి చిత్తరంజన్ పేర్కొన్నారు.ఆసిఫాబాద్ డివిజన్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల10వ తరగతి విద్యార్థులకు10వేల పెన్నులు,2500 పరీక్ష ప్యాడ్లు,వాటర్ బాటిల్స్ బుధవారం ఎఎస్పి అందజేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఈ దశలో కష్టపడి చదివితే భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగడానికి ఇది బలమైన పునాది అవుతుందని తెలిపారు.గ్రామీణ,గిరిజన ప్రాంతాల విద్యార్థులు కూడా పట్టుదలతో చదివితే ఉన్నత స్థానాలను అధిరోహించవచ్చని సూచించారు.పరీక్షల సమయంలోవిద్యార్థులు ఎలాంటి భయాందోళనలు లేకుండా ధైర్యంగా పరీక్షలను రాయాలని,క్రమశిక్షణతో చదివి మంచి ఫలితాలు సాధించాలని సూచించారు.తల్లిదండ్రులు,ఉపాధ్యాయుల ఆశలను నెరవేర్చేలా ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు.పోలీసులు మీకోసం కార్యక్రమంలో భాగంగా10వ తరగతి పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు పరీక్షా సామగ్రిని పంపిణీ చేయడం ఎంతో సంతోషం కలిగించిందని అన్నారు.డివిజన్ పరిధిలోని అన్ని జిల్లా పరిషత్ హై స్కూల్స్,ఆశ్రమ పాఠశాలలు,కేజీబీవీ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు పరీక్షా సామగ్రిని అందజేశారు.జైనూర్ సర్కిల్ పరిధిలో మొత్తం 750మంది విద్యార్థులకు పరీక్షా సామగ్రి అందజేశారు. అందులో జైనూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో 450మంది,సిర్పూర్ (యు) పోలీస్ స్టేషన్ పరిధిలో 230మంది,లింగాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో 70మంది,వాంకిడి సర్కిల్ పరిధిలోని వాంకిడి పోలీస్ స్టేషన్ పరిధిలో 400మంది,కెరమేరి పోలీస్ స్టేషన్ పరిధిలో 250మంది విద్యార్థులకు,రెబ్బెన సర్కిల్ పరిధిలోని రెబ్బెన పోలీస్ స్టేషన్ పరిధిలో 340మంది,తిర్యాని పోలీస్ స్టేషన్ పరిధిలో 260మంది విద్యార్థులకు,ఆసిఫాబాద్ సర్కిల్ పరిధిలో 423మంది విద్యార్థులకు పరీక్షా సామగ్రి పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సిఐలు రమేష్,సత్యనారాయణ,సంజయ్,బాలాజీ వరప్రసాద్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రైతుబంధు నిలిపివేస్తాం అనడం సిగ్గుచేటు...



బెల్లంపల్లి (లోకల్ గైడ్)రైతుబంధు నిలిపివేస్తాం అది ఒక వేస్ట్ స్కీం అని రైతులను అవమానించినందుకు బెల్లంపల్లి పట్టణంలో పాత బస్టాండ్ చౌరస్తా వద్ద బిజెపి పట్టణ అధ్యక్షురాలు ధార కళ్యాణి ఆధ్వర్యంలో బుధవారం ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు కోడి రమేష్ మాట్లాడుతు ముఖ్యమంత్రి పదవిలో ఉండి రేవంత్ రెడ్డి రైతు బంధు నిలిపి వేస్తున్నాం అది ఒక వేస్ట్ స్కీం అని,అంతేకాకుండా రైతులందరు రైతుబంధు వలన తాగుబోతులు అవుతున్నారని సంబోధించడం తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.ఇదే ముఖ్యమంత్రి మొన్న సర్పంచ్,మున్సిపల్ ఎన్నికల ముందు ముందు ఇదే మాట అంటే రైతులే తగిన గుణపాఠం చెప్పేవారని అన్నారు.రైతులే రాజులని కొలిచే మన దేశంలో రైతులను తాగుబోతులు అని సంబోధించిన ముఖ్యమంత్రి బహిరంగంగా రైతులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు గోమాస కమల,కోడి సురేష్,నల్లులు సంగీత,సంతోష్ అగర్వాల్,తోటపల్లి ఓం సాయి,ఎర్రోజు శ్రీనివాస్,చింతకింది లావణ్య,సుక్క మల్లేష్,గాదే సూర్య తేజ,జంగంపల్లి సాగర్,సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం..

బెల్లంపల్లి (లోకల్ గైడ్)నేడు బెల్లంపల్లి పట్టణంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని బెల్లంపల్లి విద్యుత్ శాఖ అధికారులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.గురువారం ఉదయం 9గంటల నుండి12వరకు11కెవి టౌన్1ఫీడర్ లో మరమ్మత్తుల కారణంగా,ఫీడర్ పరిధిలోని అశోక్ నగర్,రామ్ నగర్,65డీప్ ఏరియా,ఎఎం సి ఏరియా,రామయ్య రాడగంబాల,అంబేద్కర్ రాడగంబాల,బూడిదగడ్డ,నెంబర్ 2ఇంక్లైన్,శేషగిరి నగర్,సుభాష్ నగర్,శాంతిఖని,కాల్టెక్స్,గాంధీ నగర్,గంగారాం నగర్ ఏరియాలలో విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ వినియోగదారులు అందరు సహకరించాలని కోరారు.

# మున్సిపల్ వార్డు సభ్యులు సర్పంచులు వార్డు నెంబర్స్ కార్యచరణ ప్రణాళిక పై అవగాహన కార్యక్రమం



వికారాబాద్ లోకల్ గైడ్ తెలంగాణ జిల్లా ప్రతినిధి :ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఈ నెల 12వ తేదీన గౌళి కార్ ఫంక్షన్ హాలు లో సర్పంచులు, మున్సిపల్ వార్డు సభ్యులు, చైర్మన్లకు నిర్వహించనున్న శిక్షణా కార్యక్రమానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న అభివృద్ధి , సంక్షేమ కార్యక్రమాలు, అలాగే 99 రోజుల కార్యాచరణ ప్రణాళికపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించేందుకు గురువారం (ఈ నెల 12వ తేదీన) కొత్తగా ఎన్నికైన స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించనున్నామ ని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి ఒక ప్రకటన లో తెలిపారు.ఈ శిక్షణ కార్యక్రమం ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు కొనసాగుతుందన్నారు.ఈ సందర్భంగా వివిధ శాఖల కార్యక్రమాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు , 99 రోజుల కార్యాచరణ ప్రణాళికకు సంబంధించిన అంశాలపై సమగ్ర అవగాహన కల్పించనున్నట్లు కలెక్టర్ తెలిపారు.డిసెంబర్ 9 న ముఖ్యమంత్రి చేతుల మీదుగా గృహ ప్రవేశాలు జరుపుకోవాలి.... డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి, తుమ్మలదళారులకు చెక్ పెడుతూ అర్హులకు అండగా నిలిచిన ప్రభుత్వంవెలుగుమట్ల భూ నిర్వాసితుల్లో అర్హులకు ఇళ్ల పట్టాలు, ఇందిరమ్మ ఇండ్లు311 మందికి భూదాన్ భూమిలో భూమి పట్టాతో పాటు ఇందిరమ్మ ఇండ్లు101 మంది అర్హులకు వారి సొంతూర్లలో ఇందిరమ్మ ఇండదళారుల నుంచి బాధితులకు డబ్బు వసూలు చేసి అందిస్తాం

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షా శిబిరం.




మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శాంభవి ఐ విజన్ సెంటర్‌లో ఉచిత కంటి పరీక్ష శిబిరం నిర్వహించారు.ఈ శిబిరానికి సుమారు 70మంది హాజరై తమ కంటి ఆరోగ్య పరిస్థితులు పరీక్షించుకున్నారు.కంటి శస్త్రచికిత్సకు అర్హులైన 8మందిని గుర్తించి,వారిని బెల్లంపల్లిలోని లయన్స్ క్లబ్ ఐ ఆసుపత్రికి రిఫర్ చేసారు.అర్హులైన వారికి ఉచిత కంటి శస్త్రచికిత్స అందజేయనున్నట్లు కంటి వైద్య నిపుణులు లయన్ కొంకటి అంజయ్య తెలిపారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన బెల్లంపల్లి వన్ టౌన్ సిఐ కె శ్రీనివాస్ రావును శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు లయన్స్ క్లబ్ చేపడుతున్న ఉచిత వైద్య శిబిరాల ద్వారా ప్రజలు అనేక లాభ పడుతున్నారని పేర్కొన్నారు.లయన్స్ క్లబ్ అందజేస్తున్న సేవలు మరువలేనివి అని అన్నారు.కేవలం గుర్తింపు కోసం కాకుండా సేవే పరమావధిగా భావించి వారు అందిస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు.ఎన్నో సంవత్సరాలుగా కంటి పరీక్ష నిపుణులు అందిస్తున్న సేవలకు గుర్తింపుగా నంది అవార్డు పొందిన అంజయ్య ను సిఐ ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో క్లబ్ జాయింట్ సెక్రటరీ కుక్కల నర్సయ్య,సభ్యులు పట్టిజయచందర్,తాజ్ బాబా సేవా సమితి అధ్యక్షులు ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు.

# విలేకరిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు తొలగించాలి....




మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజకవర్గంలోని కన్నెపల్లి మండల కేంద్రంలో కెజిబివి పాఠశాల ప్రహారీ గోడ నిర్మాణంలో అక్రమాలు జరిగాయని,నాణ్యత లేకుండా నిర్మిస్తున్నారని వార్త రాసిన రిపోర్టర్ చంద్రశేఖర్ పై పోలీసులు ఎలాంటి విచారణ చేయకుండా ఎస్సి,ఎస్టి అట్రాసిటీ కేసు పెట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని,ఆయనపై పెట్టిన తప్పుడు కేసు వెంటనే రద్దు చేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,జడ్పిటిసి ల సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షుడు కొయ్యల ఏమాజి డిమాండ్ చేశారు.ఈమేరకు కన్నెపల్లి ఎస్ఐ భాస్కరరావుకు బిజెపి నాయకులు ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు అధికార కాంగ్రెస్ నాయకుల ఒత్తిడి వల్ల పోలీసులు తప్పుడు కేసు పెట్టారని అన్నారు.కాంగ్రెస్ నాయకులు దాడి చేస్తే వారిపై పెటీ కేసు పెట్టారని అన్నారు.బాధితునికి రక్షణ కల్పించాల్సిన పోలీసులు అన్యాయంగా కేసు పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు.విలేకరిపై తప్పుడు కేసు రద్దు చేయకుంటే పోలీస్ కమిషనర్ కు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.బాధితుడి ఇంటికి వెళ్ళి పరామర్శించారు.విచారణ చేయకుండా కేసు ఎలా నమోదు చేస్తారని ఎస్ఐని ప్రశ్నించారు.కేసు విషయంలో తప్పుడు ఫిర్యాదు చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అదేవిదంగా నాసిరకంగా పని చేస్తున్న కాంట్రాక్టర్ లైసెన్స్ రద్దు చేసి,కాంట్రాక్ట్ పనులు ఇతరులకు అప్పగించాలని డిమాండ్ చేశారు.వినతి పత్రం అందజేసిన వారిలో బిజెపి సీనియర్ నాయకులు కేశవరెడ్డి,అజ్మీరా శ్రీనివాస్,గోవర్ధన్,శ్రావణ్ కుమార్ తదితరులు ఉన్నారు.

# మిట్ట కంకల్ లో ఘనంగా శ్రీ అభయాంజనేయ స్వామి మూడవ వార్షికోత్సవం



పూడూరు, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): మిట్ట కంకల్ గ్రామంలోని శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో మూడవ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు భేరి రామచంద్ర యాదవ్ పాల్గొని స్వామివారికి పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గ్రామ ప్రజలు ఐకమత్యంతో ఉండి సుఖశాంతులతో జీవించాలని కోరారు. గ్రామంలో పాడిపంటలు బాగా పండాలని, అందరికీ ఆయురారోగ్యాలు కలగాలని స్వామివారిని ప్రార్థించారు. సర్పంచ్ రావుల గోపాల్, మాజీ సర్పంచ్ మొర్రి శ్యాం కుమార్, ఉప సర్పంచ్ మొర్రి బందయ్యా ఆధ్వర్యంలో ఉత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్కే సాయన్న ముదిరాజ్, మురళి, రాఘవేంద్ర శర్మ, బేరి ఆంజనేయులు యాదవ్, బేరి కృష్ణ యాదవ్, వడ్డె లక్ష్మయ్య, ఎల్లయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్నదాన ప్రసాదం పంపిణీ చేశారు.


# రామవరం గ్రామాన్ని సోలార్ పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక హర్షనీయం : గ్రామ సర్పంచ్ బొమ్మ శ్రీశైలం



హుస్నాబాద్ , మార్చి 11,లోకల్ గైడ్: అక్కన్నపేట మండలంలోని రామవరం గ్రామాన్ని సోలార్ పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి రామవరం గ్రామ సర్పంచ్ బొమ్మ శ్రీశైలం కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ మేరకు బుధవారం ఆయన,రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిసి మ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా రామవరం గ్రామ సర్పంచ్ బొమ్మ శ్రీశైలం మాట్లాడుతూ మన గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిన ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి, మన మంత్రి పొన్నం ప్రభాకర్ కు,రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు అన్నారు. మన గ్రామంలోని అన్ని ఇండ్ల పైన సోలార్ ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అక్కన్నపేట మండలం ఇన్చార్జి పెద్ద ప్రవీణ్, రైతు ఆత్మ డివిజన్ చైర్మన్ జంగపల్లి ఐలయ్య, సొసైటీ మాజీ డైరెక్టర్ బుర్ర ప్రభాకర్, ఉప సర్పంచ్ లింగాల కనకయ్య, సోషల్ మీడియా కోఆర్డినేటర్ పంగ రాకేష్, ఎండి బషర్, మైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత...

మున్సిపల్ చైర్ పర్సన్ దావా స్వాతి.




మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)పరిసరాల పరిశుభ్రత ప్రతిఒక్కరి బాధ్యత అని,మన చుట్టు పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే అందరం ఆరోగ్యంగా ఉంటామని బెల్లంపల్లి ఎమ్మెల్యే చైర్ పర్సన్ దావ స్వాతి సూచించారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ల సూచనల మేరకు ప్రజా ప్రభుత్వంలో 99రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా బెల్లంపల్లి మున్సిపాలిటీ 34వార్డులలో నిర్వహిస్తున్న పారిశుధ్య నిర్వహణపై స్పెషల్ డ్రైవ్ లో భాగంగా మున్సిపల్ వైస్ ఛైర్మెన్ రాగంశెట్టి సత్యనారాయణ,మున్సిపల్ కమిషనర్ సంపత్ రెడ్డి,కౌన్సిలర్ లతో కలిసి మున్సిపాలిటీలోని 5,11,28వ వార్డులలో పర్యటించారు.ఈ సందర్భంగా ఆయా వార్డులలో డ్రైనేజీ లు,పారిశుధ్య నిర్వహణ తీరు,జరుగుతున్న పారిశుద్ధ పనులను ఆమె పరిశీలించారు.అనంతరం పారిశుధ్యం,పరిసరాల పరిశుభ్రత,తడి చెత్త పొడి చెత్తపై ప్రజలకు అవగాహన కల్పించారు.అనంతరం ఆయా వార్డులలో నెలకొన్న సమస్యల గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఆమె మాట్లాడుతు చెత్తను మీ విధులలోకి వచ్చే మున్సిపల్ చెత్త బండిలో మాత్రమే వేయాలని ప్రజలకు తెలిపారు.పట్టణాన్ని సర్వాంగ సుందరంగా,స్వచ్ఛ బెల్లంపల్లిగా మార్చేందుకు అన్ని వార్డుల ప్రజలు సహకరించాలని కోరారు.

# మార్కెట్ కమిటీ ఛైర్మన్ మహేశ్ ప్రసాద్ ప్రమాణ స్వీకారం...




మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా చెన్నూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా మహేశ్ ప్రసాద్ తివారీ బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు.ఈ కార్యక్రమానికి కార్మిక,మైనింగ్ శాఖల మంత్రి వివేక్,జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్‌తో కలిసి హాజరయ్యారు.మార్కెట్ కమిటీ కార్యాలయం ప్రాంగణంలో నిర్వహించిన ప్రమాణ స్వీకార కార్యక్రమంలో మహేశ్ ప్రసాద్ తివారీతో పాటు కమిటీ సభ్యులు కూడా పదవీ ప్రమాణం చేశారు.ఈ సందర్భంగా కొత్తగా బాధ్యతలు చేపట్టిన చైర్మన్,కమిటీ సభ్యులకు మంత్రి అభినందనలు తెలిపారు.రైతులకు మరింత మెరుగైన సేవలు అందించేలా మార్కెట్ కమిటీ పని చేయాలని సూచించారు.ఈ ప్రమాణ స్వీకార మహోత్సవానికి స్థానిక ప్రజాప్రతినిధులు,నాయకులు,కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

# కక్షిదారులు లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి...

బెల్లంపల్లి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి జూనియర్ సివిల్ కోర్టు న్యాయస్థానం ఆవరణలో ఈనెల 28న నిర్వహించబోయే మెగా లోక్ అదాలత్ ను కక్షీదారులు సద్వినియోగం చేసుకోవాలని బెల్లంపల్లి సివిల్ కోర్టు న్యాయమూర్తి జె ముకేష్ కోరారు.ఈ మేరకు బుధవారం బెల్లంపల్లి సివిల్ కోర్టు న్యాయమూర్తి సమక్షంలో డివిజన్ పరిధిలోని పలువురు సిఐలు,ఎస్ఐలతో లోక్ అదాలత్ కో ఆర్డినేషన్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతు కోర్టులో లోక్ అదాలత్ నిర్వహించబడును న్నట్లు తెలిపారు.పెండింగ్,కాంప్రమైజ్ చేయగల,అడ్మిసిబుల్ కేసులు ఉన్నవారు లోక్ అదాలత్‌కు హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఉన్నత న్యాయస్థానాల ఆదేశాల మేరకు నిర్వహించనున్న ఈ మెగా లోక్ అదాలత్ ప్రతి ఒక కక్షిదారుడు వినియోగించుకుని తమ విలువైన సమయాన్ని లబ్ధి పొందాలని కోరారు.

# జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్



మహబూబ్ నగర్ మార్చ్ 11 (లోకల్ గైడ్ ప్రతినిధి జీ.వి గౌడ్)నూతన జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తాను బుధవారం డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ నేతృత్వంలో కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమెకు పూలబొకె అందజేసి శాలువాతో సత్కరించారు. జిల్లా అభివృద్ధిలో తమవంతు సహకారం ఉంటుందని తెలిపారు. అదే విధంగా నూతన రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ జేఎల్ బి హరిప్రియను కూడా మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతినిధి జహీర్ అఖ్తర్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కరి అనిత, మీడియాసెల్ కన్వీనర్ సీజే బెనహర్, కార్పొరేటర్ ఉమేర్ కొత్వాల్. నాయకులు రాజేందర్ రెడ్డి, మహ్మద్ అవేజ్ అహ్మద్. బండి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ గవర్నర్‌గా శివ ప్రతాప్ శుక్ల బాధ్యతలు

-స్వీకరించిన సందర్భంగా ప్రజలకు సందేశం



హైదరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): తెలంగాణ రాష్ట్ర గవర్నర్‌గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా రాష్ట్ర ప్రజలకు గవర్నర్ సందేశం అందించారు. ఈ బాధ్యతలను వినమ్రతతో, గౌరవ భావంతో స్వీకరిస్తున్నానని తెలిపారు. తెలంగాణ గవర్నర్‌గా సేవ చేసే అవకాశం లభించడం గొప్ప సత్కారంగా భావిస్తున్నానన్నారు. ఈ కీలక బాధ్యతలను తనపై నమ్మకంతో అప్పగించిన భారత రాష్ట్రపతి, భారత ప్రధాన మంత్రికి గవర్నర్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ ప్రజలకు సేవ చేయడం తనకు గర్వకారణమని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం గొప్ప సాంస్కృతిక సంపద, సంప్రదాయాలు, అసాధారణ అభివృద్ధికి ప్రతీకగా నిలిచిందన్నారు. గతంలో హిమాచల్ ప్రదేశ్ గవర్నర్‌గా పని చేసిన అనుభవం తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ఉపయోగపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజల అచంచల సంకల్పం, రాష్ట్రంలోని సమృద్ధ వనరులు, వ్యూహాత్మక దృష్టి సమగ్ర అభివృద్ధికి బలమైన పునాది అవుతాయని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వానికి, కేబినెట్ సభ్యులకు గవర్నర్ అభినందనలు తెలిపారు. ప్రజాస్వామ్య విలువలు, రాజ్యాంగ లక్ష్యాలను గౌరవిస్తూ తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు అందరం కలిసి ముందుకు సాగాలని గవర్నర్ పిలుపునిచ్చారు. గవర్నర్‌గా సమగ్రత, సమైక్యత, సమగ్ర అభివృద్ధిని ప్రోత్సహించేందుకు కట్టుబడి ఉంటానని తెలిపారు. తన విధులను న్యాయబద్ధంగా, నిజాయితీతో, భారత రాజ్యాంగానికి అనుగుణంగా అంకితభావంతో నిర్వహిస్తానని గవర్నర్ స్పష్టం చేశారు. సమిష్టి కృషితో సుసంపన్నమైన తెలంగాణ రాష్ట్రాన్ని నిర్మించుకుందామని పిలుపునిచ్చారు.

## అభివృద్ధి పదంలో ముందడుగులో యూవ సర్పంచ్

-నునవత్ కిరణ్ కుమార్



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, మార్చి 11 : సింగరేణి మండలం గంగారం తండా యూవ నేత సర్పంచ్ నునవత్ కిరణ్ కుమార్ ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం లో భాగంగా గ్రామ పంచాయతీ విధుల్లోని చెత్త, ముళ్ల కంపలను, గ్రామ వాటర్ ట్యాంక్ చుట్టు ప్రక్కల ఉన్న చెత్త చేదరాన్ని శుభ్రం చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమం లో సర్పంచ్ కిరణ్ కు వెన్నటు ఉండే గ్రామ యూవత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి కిరణ్ కుమార్ తో మమేకమై గ్రామ విధుల్లోని చెత్త, చెదారన్ని శుభ్రం చేసే కార్యక్రమం లో నిమగ్నమైనారు. ఈ కార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శి వెంకటేష్, పంచాయతీ సిబ్బంది, గ్రామ యూవత, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## మాదారం గ్రామ పంచాయతీ లో ముమ్మారంగా పారిశుద్ధ్య పనులు

-సర్పంచ్ అజ్మీరా ఉమారాణి నరేష్



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, మార్చి 11 : కారేపల్లి మండలం మాదారం గ్రామ పంచాయతీ లో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామలా అభివృద్ధి కై ప్రతిష్టమ్మకంగా తలపెట్టిన కార్యక్రమం ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రోగ్రాం లో భాగంగా సర్పంచ్ అజ్మీరా ఉమారాణి కార్యాచరణ పనుల్లో ఏమాత్రం జాప్యం జరగకుండా తనుకూడ పంచాయతీ సిబ్బంది తో మమేకమై మాదారం గ్రామం నుండి గోవిందు తండా గ్రామం వరకు రహదారికీ ఇరువైపులా ఉన్న ముళ్ల పొదలను, చెత్త చేదరాన్ని శుభ్రం చెయ్యడం జరిగింది. అదేవిధంగా మాదారం గ్రామ వీధుల్లో ఉన్న డ్రైనేజీ లో పేరుకుపోయి ఉన్న కలుషితమైన మురికినీరు, వ్యర్థ లను ప్రజల ఆరోగ్యం దృష్ట్యా వర్ష కాలం సీజన్లో దోమల బారిన పడి ప్రజల ఆరోగ్య దెబ్బ తినకుండా, వారి క్షేమమే మాకు ముఖ్యమని ముందస్తు గా డ్రైనేజీ క్లీన్ చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమం లో మాదారం కాంగ్రెస్ పార్టీ యూవ నాయకుడు అజ్మీరా నరేష్, పంచాయతీ సెక్రటరీ విజయ్, ఉపసర్పంచ్ లాలు మంగ, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ అభయ ఆంజనేయ స్వామి ఆలయానికి నగదు వితరణ

-ధాత పగడాల మంజుల మోహన్ కృష్ణ



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, మార్చి 11 : కారేపల్లి మండలం అప్పాయిగూడెం గ్రామ పంచాయతీ తులిస్య తండా గ్రామం లో ఉన్న శ్రీ అభయ ఆంజనేయ స్వామి ఆలయ ప్రహరీ గోడ నిర్మాణం కొరకు కారేపల్లి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళ నాయకురాలు పగడాల మంజుల మోహన్ కృష్ణ దంపతులు 5,000 / రూపాయలను దేవస్థాన నిర్మాణ కర్త కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ముఖ్య అనుచరుడు ఎస్. ఎన్ నాయక్ కు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో భూక్యా రాములు, పల్తీయా శివాజి, గుగులోత్ వీరన్న, వంకుడోత్ లక్క తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతి శ్రీ వారి సేవలో గేట్ కారేపల్లి భక్తులు

-టీం లీడర్. కుసుమ సుమలత నాగరాజు



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, మార్చి 11 : తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీవారి సేవా కార్యక్రమం లో సింగరేణి మండలం గేట్ కారేపల్లి గ్రామానికి చెందిన శ్రీవారి భక్తులు ఉత్సాహం తో వివిధ సేవా కార్యక్రమాలలో పాల్గోని నిర్వర్తించడం జరుగుతుంది. టీం లీడర్ కుసుమ సుమలత నాగరాజు ఆధ్వర్యంలో 10 మంది శ్రీ వారి భక్తులు వారం రోజుల పాటు తిరుమల దేవస్థానంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. వారి మనస్సుల్లో ఆ ఆపద మొక్కులవాడు ఏడుకొండల వెంకన్న స్వామి పైన ప్రేమ, భక్తి మెండుగా ఉండటం వల్లనా వారు చేస్తున్న శ్రీవారి సేవలకు గ్రామ, మండలం ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా కుసుమ సుమలత నాగరాజు మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ ఆధ్యాత్మిక సేవా కార్యక్రమంలో పాల్గోని స్వామి పై భక్తి భావాన్ని పెంపోందించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం కుసుమ నాగరాజు , పొట్లకాయల హుస్సేన్ నాయుడు , బాలాజీ, జ్యోతి, లక్ష్మి , పి. లక్ష్మి , సుజాత , నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# ఇరవైరెండేళ్ల గ్రామ రహదారి కళకు ఎమ్మెల్యే రాందాస్ నాయక్ శుభం పలికే


-సహాయక సహకారం అడ్డగోడ ఐలయ్య ,
ఎక్స్ ఎం పీ టి సీ దేవాల్ల నాయక్,
సర్పంచ్ మోతె వీరస్వామి

-గ్రామ పంచాయతీ ప్రజలు హర్ష వ్యక్తం



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, మార్చి 11 : కారేపల్లి మండలం రేగులగూడెం గ్రామ పంచాయతీ లోనీ అనంతరం గ్రామంలోని బి టి రోడ్డు నుండి కారేపల్లి మండలా కేంద్రం నుండి డోర్నకల్ వెళ్ళు బైపాస్ రోడ్డు లో గాల గేట్ కారేపల్లి మొండి గేట్ వరకు రహదారి నిర్మాణం కొరకు శాంక్షన్ పత్రాలను స్థానిక ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ప్రత్యేక చొరవతో తెలంగాణ పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూర్య ( సీతక్క )సహాయం సహకారం తో కారేపల్లి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మాజీ సోసైటీ, దేవస్థాన చైర్మన్ అడ్డగోడ ఐలయ్య, కారేపల్లి మండల ఎక్స్ఎం పీ టి సీ దేవాల్ల నాయక్ లాకు ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ నందు అందజేయడం జరిగింది.

### ఎమ్మెల్యే రాందాస్ నాయక్ హామీ ఇస్తూ :-



MALOTH RAMDAS NAYAK
115 - WYRA - MLA
+ Member of the Wildlife Board Govt. of Telangana
+ Member of Assembly Financial Committee on Estimates
+ Member of Oil Palm Advisory Committee
+ Hon'ble President of TG GENCO & TRANSCO (SSTEWA)

Add : MLA Camp Office, Back Side of Haritha Restaurant, Wyra Municipality - 507165 Khammam District - Telangana
Tel : 98492 14577
Email : ramdasnayakmlawyra@gmail.com

To The ENC PR put up the file immediately

Lr.No 1095/MLA-WYRA/2025, Dt:- 18-11-2025

To
Smt. D.Anasuya Seethakka Garu,
Honorable Minister for Panchayat Raj & Rural Development, Women & Child Welfare and Tribal Welfare
Dr.BR Ambedkar Secretariat,
Government of Telangana. Hyderabad.

Respected Madam,

Subject: Request for Modification of certain works under ST-SDF 2024-2025 grant in Wyra Constituency – Regarding.

Reference: - 1. GO.Rt No 71, PR&RD Dt:- 27-01-2025

--- 000 ---

Kind attention of Hon'ble Minister Madam is invited to the subject cited above, I am writing to request modifications to the SDF-2024-25 works sanctioned vide reference 1st cited

Cancellation works

| S. N | Name of the work to be Cancelled | Est. cost. In Rs Lakhs |
|---|---|---|
| 1 | BT R/F Ranguarallabodu to Saiannanagar yellandu x road of Singareni Mandal, Khammam District | 350.00 |
| 2 | BT R/F Mooduthanda to Etyathanda of Singareni Mandal, Khammam District | 200.00 |
| | TOTAL | 550.00 |

New Proposal works

| S. N | Name of the work to be Proposed | Est. cost. In Rs Lakhs |
|---|---|---|
| 1 | BT R/F Baswapuram to Karepalli of Singareni Mandal, Khammam District | 350.00 |
| 2 | BT R/F PWD Road to Anantharam[illegible] of Singareni Mandal, Khammam District | 120.00 |
| 3 | BT R/F Venkatyathana to Ballunagar thanda of Singareni Mandal, Khammam District | 80.00 |
| | TOTAL | 550.00 |

I would appreciate it if you could expedite the approval process for these modifications, enabling the timely implementation of the scheme. I kindly request you to consider the following modifications which are enclosed here under.

With warm regards,

Yours Sincerely,

MALOTH RAMDAS
Member of Legislative Assembly
115-Wyra Constituency
Khammam Dist, Telangana

Scanned with OKEN Scanner

కారేపల్లి మండల ప్రజలకు ఇప్పటికే కాదు ఐలన్న అంటూ సంభోదిస్తూ రానున్న రోజుల్లో నైనా కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల పక్షాన , ప్రజలతో ఉంటు మమేకమై నిత్యం సమస్యలపై పోరాటం చేస్తూ వాటినీ నెరవేర్చడంలో ముందుకు సాగుతుంది. అదేవిధంగా రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, మన జిల్లా లో ఉన్న ముగ్గురు మంత్రులు మనకు అండగా ఎప్పుడు ఉంటారు. అనునిత్యం ప్రజల సమస్యలను తీర్చటం కొరకు కేంద్రం తో పోరాడి రాష్ట్ర నీకి తగు నిధులను మంజూరు చెయ్యడం లో ముందుంటారని. కారేపల్లి మండల ప్రజలకు మీ రాందాస్ నాయక్ ఎల్లా వెళ్ళలా మీకు సహాయక సహకారం నిధులు మంజూరు చెయ్యడం లో మీ ప్రాంతాలకు వెనకడుగు వేసే ప్రసక్తే లేదు అంటూ ఐలయ్య ను భుజం తట్టి హామీ ఇస్తూ, రహదారి శాంక్షన్ పత్రాన్ని (కాపీ ) అందించడం జరిగింది.

### అడ్డగోడ ఐలయ్య మాట్లాడుతూ :-

గత 25 సంవత్సరాలనుండి ఈ మొండి గేట్ - అనంతరం బి టి రోడ్ వరకు ఎందరో మంత్రులను, ఎమ్మెల్యే లను కలిసినం అయినా ఫలితం దక్కలేదు. మంత్రుల అపాయింట్మెంట్ కొరకు వారి క్యాంపు ఆఫీస్ లా ముందు పడిగాపులు కసి నిద్రలేమి రాత్రులను గ్రామ పంచాయతీ ప్రజల కొరకు పోరాడవాస్సి వచ్చింది. 2004 లో శీలపాలకం వేసిన అప్పటి ఉమ్మాడి ఆంధ్రప్రదేశ్ మంత్రి రాంరెడ్డి వెంకట్ రెడ్డి ప్రారంభించినప్పటికి కొన్ని అనివార్య కారణాల వల్ల ఈ రహదారి మారమ్మతులు చెప్పటి గుత్తేమ్ దారులు రహదారిని మధ్యలోనే అపి వదిలివెళ్లాడం జరిగింది. తెలంగాణ రాష్టన్ని ప్రజల కోరిక మేరకు తెచ్చుకున్న గత ప్రభుత్వ హాయంలో ఈ రహదారి సమస్యకు ఎటువంటి స్పందనుకు తావ్ లేకుండా పోయింది. ప్రజలు అఖంక్షించి ఎన్నుకున్న ఇందిరమ్మ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన వెంటనే , అనే హామీలను ప్రజల ముందుకు తెచ్చి వాటినీ నెరవేర్చుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజల మన్నలను మెండుగా సంపాదించుకుంటుంది. మన ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ కారేపల్లి మండల ప్రజలపై ఎటువంటి పార్టీ విభేదాలు తలెత్త కుండా అందరిన్ని ఒక్కతాటిపై తెచ్చి ప్రజలందరికి కాంగ్రెస్ ప్రభుత్వం పథకాలను అందజేయడం జరుగుతుంది. రేగులగూడెం గ్రామ పంచాయతీ ప్రజల కొరకు ఎమ్మెల్యే చొర్వతీసుకొని మొన్న జరిగిన గ్రామ పంచాయతీ ఎలక్షన్స్ లో రహదారి నిర్మాణం మారమ్మత్తులకై హామీ ఇవ్వడం జరిగింది. జరిగిన పంచాయతీ, పుర పోరు ఎలక్షన్స్ కోడ్ ఉన్నందున నిధులను మంజురు చెయ్యడం ఆలస్యం అయిందని. ఈ రోజు బుధవారం ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ కు తానే స్వయంగా పిలిపించి నిధుల శాంక్షన్ పత్రాన్ని నాకు దేవాల్ల నాయక్ కలిపి అందజేయడం జరిగింది అనీ అన్నారు. కొన్ని దృష్టా శక్తులు పనికట్టుకొని రాజకీయ చదరంగం ఆడుతున్నారు. ఎమ్మెల్యే కు అపాకీర్తి తెచ్చేలా ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తే ఉరుకొనే ప్రసక్తే లేదని హెచ్చరించడం జరిగింది.

### ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపిన గ్రామ పంచాయతీ ప్రజలు:-

రేగులగూడెం గ్రామ పంచాయతీ ప్రజల రహదారి చిరకాల సమస్య దాదాపు 22 సంవత్సరాలనుండి ఎదురచుస్తున్నానము. ఎన్నో రోజులుగా ఈ రహదారి మార్గంలో ఎన్నో ఇబ్బంధులకు గురై, పిల్లల చదువు గడిలో పడిపోయే పరిస్థితి వచ్చింది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మా ఊరి రహదారులు, గ్రామ సమస్యలు, పిల్లల చదువులు, మా గృహ నిర్మాణాలు చక చక ముందుకు సాగుతున్నాయి. వీటిన్నింటికి కారణం రేవంత్ రెడ్డి సర్కార్ , మా నాయకుడు మా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మా పై , మా కారేపల్లి మండలం యావత్ ప్రజల పై పెంచుకున్న ప్రేమ, అభిమానం అనీ ఎమ్మెల్యే కు జె.. జె... లు కొడుతూ అభినందనలు తెపిపినారు.

## మెనూ ప్రకారమే విద్యార్థులకు న్యాయమైన పోషకాహారం అందించాలి

జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ .



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. మార్చి 11. ( లోకల్ గైడ్) మెనూ ప్రకారమే విద్యార్థులకు నాణ్యమైన పోషకాహారం అందించాలని జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్ సిబ్బందిని



ఆదేశించారు. బుధవారం నల్గొండ పట్టణంలోని ఎస్ ఎల్ బి సి మైనార్టీ వెల్ఫేర్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ హాస్టల్ లోని గదులను వంట గదిని పరిశీలించి, విద్యార్థులకు అందిస్తున్న ఆహారం నాణ్యతను పరిశీలించారు. విద్యార్థులను వంట బాగుందా? మెను ప్రతిరోజు అమలు చేస్తున్నారా? అని అడిగి తెలుసుకున్నారు. పాఠశాల సమీపంలో పాన్, గుట్కా షాపులు కనిపించడంతో పాఠశాలలకు వంద మీటర్ల దూరంలో పాన్, గుట్కా షాపులు లేకుండా చూడాలని డిఎస్పి కి సూచించారు. కలెక్టర్ వెంట జిల్లా మైనారిటీ అధికారి విజయెందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ వేణు గోపాల్, ఉపాధ్యాయులు, తదితరులు ఉన్నారు.

## మాజీ కేంద్ర మంత్రి డాక్టర్ కావూరు సాంబశివరావు కన్నుమూత



హైదరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): మాజీ కేంద్ర మంత్రి డాక్టర్ కావూరు సాంబశివరావు బుధవారం, మార్చి 11, 2026 హైదరాబాద్‌లో కన్నుమూశారు. ఆయన మరణ వార్తతో రాజకీయ, సామాజిక వర్గాలలో తీవ్ర విషాదం నెలకొంది. దేశ రాజకీయాలలో విశిష్ట సేవలు అందించిన ఆయనకు పలువురు నాయకులు, ప్రముఖులు సంతాపం తెలియజేస్తున్నారు. డాక్టర్ కావూరు సాంబశివరావు భౌతిక కాయాన్ని బుధవారం సాయంత్రం సుమారు 5:00 గంటలకు హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని ఆయన నివాసానికి తరలించనున్నారు. ప్రజలు, అభిమానులు, రాజకీయ నాయకులు ఆయనకు చివరి నివాళులు అర్పించేందుకు అక్కడికి చేరుకోనున్నారు. అంత్య క్రియలు గురువారం (మార్చి 12, 2026) హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ మహాప్రస్థానం శ్మశానవాటికలో నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. డాక్టర్ కావూరు సాంబశివరావు, కేంద్ర మంత్రిగా పనిచేసి దేశానికి సేవలు అందించారు. ప్రజాసేవకు అంకితభావంతో పనిచేసిన ఆయన మరణం రాజకీయ రంగానికి తీరని లోటుగా భావిస్తున్నారు.

## బిస్వాల్ కమిటీ సీఎంకు గుర్తు లేదా? ఉద్యోగాల భర్తీకి వెంటనే నోటిఫికేషన్లు

-విడుదల చేయాలి..ఎమ్మెల్సీ డాక్టర్ చిన్నమైల్ అంజిరెడ్డి



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): రాష్ట్రంలో ఖాళీగా ఉన్న అన్ని ప్రభుత్వ ఉద్యోగాలను తక్షణమే భర్తీ చేస్తూ నోటిఫికేషన్లు విడుదల చేయాలని ఎమ్మెల్సీ డాక్టర్ చిన్నమైల్ అంజిరెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం టీజీపీఎస్సీ కార్యాలయంలో చైర్మన్ బుర్ర వెంకటేష్‌ను కలిసి ఆయనకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అంజిరెడ్డి మాట్లాడుతూ..గత ఎన్నికల ముందు ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి తరచూ బిస్వాల్ కమిటీ గురించి ప్రస్తావించేవారని, అధికారంలోకి వచ్చిన తర్వాత మాత్రం ఆ కమిటీ విషయాన్ని మరిచిపోయినట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఎన్నికల ముందు నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు ఆ హామీలను నిలబెట్టుకోకుండా నిరుద్యోగులను దగా చేసిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడిచినా ఉద్యోగాల భర్తీ విషయంలో ఎలాంటి పురోగతి కనిపించడం లేదని, ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందన్నారు. రాష్ట్రంలో ప్రజావ్యతిరేక విధానాలను ప్రభుత్వం అమలు చేస్తోందని ఆయన విమర్శించారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటివరకు ఎన్ని ఉద్యోగాల నియామకాలు చేపట్టిందో ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3, గ్రూప్-4 ఉద్యోగాలతో పాటు సీడీపీవో, విద్యుత్ శాఖలో ఏఈ, ఏఈఈ, వ్యవసాయ శాఖలో ఏవో, ఏఈవో, రవాణా శాఖలో ఏఎంవీఐ, ఫారెస్ట్ శాఖలో ఎఫ్‌బీఓ, ఎఫ్ఎస్‌వో, ఎఫ్ఆర్‌వో పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కోరారు. అలాగే జూనియర్ లెక్చరర్ పోస్టులను కూడా త్వరితగతిన భర్తీ చేసి రాష్ట్రంలో ఉన్నత విద్యను బలోపేతం చేయాలని సూచించారు. ఏడాదిలో రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీకి రెండేళ్లు దాటినా అమలు చేయడం లేదని ఆయన విమర్శించారు. నిరుద్యోగుల పక్షాన తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని, వచ్చే బడ్జెట్ సమావేశాలలో నిరుద్యోగుల సమస్యలను మండలిలో ప్రస్తావిస్తామని తెలిపారు. ఈ అంశాలపై టీజీపీఎస్సీ చైర్మన్ బుర్ర వెంకటేష్ సానుకూలంగా స్పందించినట్లు అంజిరెడ్డి వెల్లడించారు.

## ఉత్తమ అంగన్వాడి టీచర్ గా రాధా.

- హర్షం వ్యక్తం చేసిన మాజీ కౌన్సిలర్.

- శాలువా పూలదండలతో ఘన సన్మానం



లోకల్ గైడ్/తాండూర్: వికారాబాద్ జిల్లా ఉత్తమ అంగన్వాడి టీచర్ గా రాధా ఎన్నికవ్వడం హర్షనీయమని మాజీ కౌన్సిలర్ సంగీత పేర్కొన్నారు. బుధవారం తాండూర్ పట్టణం గాంధీనగర్ అంగన్వాడి టీచర్ రాధా జిల్లా స్థాయిలో ఉత్తమ అవార్డు పొందినందుకు గాంధీనగర్ మహిళలు... శాలువ పూలదండలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ సంగీత అజయ్ సింగ్ ఠాకూర్ మాట్లాడుతూ.. నేను కౌన్సిలర్గా ఉన్నప్పుడు మహిళలకు డ్వాక్రా భవనం, అంగన్వాడీ భవనం మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి సహకారంతో నిర్మించడం జరిగిందన్నారు. కాగా గాంధీనగర్ నుంచి ఉత్తమ అంగన్వాడి టీచర్ గా రాధకు అవార్డు రావడం హర్షనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో గాంధీనగర్ మహిళలు ,తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 9 న ముఖ్యమంత్రి చేతుల మీదుగా గృహ ప్రవేశాలు జరుపుకోవాలి....

డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి, తుమ్మల

దళారులకు చెక్ పెడుతూ అర్హులకు అండగా నిలిచిన ప్రభుత్వం

వెలుగుమట్ల భూ నిర్వాసితుల్లో అర్హులకు ఇళ్ల పట్టాలు, ఇందిరమ్మ ఇండ్లు

311 మందికి భూదాన్ భూమిలో భూమి పట్టాతో పాటు ఇందిరమ్మ ఇండ్లు

101 మంది అర్హులకు వారి సొంతూర్లలో ఇందిరమ్మ ఇండ

దళారుల నుంచి బాధితులకు డబ్బు వసూలు చేసి అందిస్తాం

వెలుగుమట్ల భూ నిర్వాసితుల్లో అర్హులకు పట్టాలు, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను అందజేసిన డిప్యూటీ సీఎం, మంత్రులు

ఖమ్మం, మార్చి -11:లోకల్ గైడ్ :డిసెంబర్ 9 న సోనియాగాంధీ పుట్టిన రోజు సందర్భంగా వెలుగుమట్ల భూదాన్ భూముల లబ్ధిదారులు సామూహిక గృహప్రవేశం జరుపుకోవాలని, ఆ దిశగా ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన అవసరమైన చర్యలు చేపడుతుందని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావులు తెలిపారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావులు వెలుగుమట్ల భూ నిర్వాసితుల్లో అర్హులకు పట్టాలు, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను అందజేశారు.డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ ప్రతి నిరుపేద కుటుంబానికి సొంత ఇండ్లు ఉండాలని నిర్ణయం తీసుకుని తమ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. హౌసింగ్ శాఖ ద్వారా 4 లక్షల 50 వేల ఇందిరమ్మ ఇండ్లను 22 వేల 500 కోట్లతో మంజూరు చేశామన్నారు. ప్రతి వారం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రభుత్వం బిల్లులు విడుదల చేస్తుందని తెలిపారు. రాజకీయ దురుద్దేశాలు, ప్రభుత్వాన్ని విమర్శించారు అనే పట్టింపులు లేకుండా అర్హులైన 412 మంది నిరుపేద కుటుంబా లకు ఒకేసారి ఇందిరమ్మ ఇండ్లను నేడు మంజూరు చేస్తున్నామని తెలిపారు. పేదలను అనేకమంది అనేకసార్లు వచ్చి బెదిరించే వారని, భయాందోళనల మధ్య గతంలో వారు గడిపారని, ఆ పరిస్థితికి నేడు ప్రజా ప్రభుత్వం స్వస్తి పలికిందని తెలిపారు.ప్రభుత్వం అందించిన పట్టాలలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం భూమి పూజ కార్యక్రమం గురువారం జరుపుకోవాలని ఆయన సూచించారు. డిసెంబర్ 9 న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, ఇతర మౌళిక వసతులు పూర్తి చేసి ముఖ్యమంత్రి చేతుల మీదుగా గృహ ప్రవేశ కార్యక్రమం నిర్వహించు కోవాలన్నారు. పేదల పట్ల తమ ప్రభుత్వానికి ఉన్న కమిట్మెంట్ ను పది సంవత్సరాల పాటు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరిట మోసం చేసిన ప్రతిపక్షాలు ప్రశ్నించడం హాస్యాస్పదమని, ప్రభుత్వాన్ని ప్రశ్నించే అర్హత తమకు ఉందా అని ఆత్మవిమర్శ చేసుకోవాలని డిప్యూటీ సీఎం హితవు పలికారు.ప్రపంచ స్థాయి పోటీలకు సన్నద్ధమయ్యే విధంగా మన విద్యార్థులను తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ గురుకులాలను నిర్మిస్తుందని తెలిపారు. వెలుగు మట్ల భూదాన్ భూములలో పేదలకు పంచగా మిగిలిన భూమిలో తెలంగాణ పబ్లిక్ స్కూల్, స్కూల్స్ పక్క భవనాలకు ఆ స్థలం ఉపయోగిస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు. రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ మార్చి 1, 2026 నాడు ఇచ్చిన మాట ప్రకారం నిరుపేదలైన లబ్దిదారులకు సీఎం, కేబినెట్ సహచరుల సహకారంతో 311 మంది ఇంటి స్థలం లేని వారికి ఇండ్ల పట్టాలు, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రం, సొంత ఊరిలో స్థలం ఉన్న మరో 101 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లను ఎటువంటి భేషజాలు లేకుండా ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు.ఫిబ్రవరి 24న వెలుగుమట్ల ఇండ్ల కూల్చివేతలు జరిగిన తర్వాత ప్రధాన ప్రతిపక్ష నాయకులు వచ్చి మొసలి కన్నీరు కార్చారని మంత్రి ఎద్దేవా చేశారు. 2023 జూలై నెలలో ఎన్నికల కంటే ముందు వెలుగు మట్ల ప్రాంతంలో కూల్చివేతలకు గత ప్రభుత్వం పాల్పడింది వాస్తవం కాదా, 9 సంవత్సరాలుగా పేదలు ఎటువంటి వసతులు లేకుండా నివసిస్తుంటే చూస్తూ ఊరుకున్నారు తప్ప ఎటువంటి పట్టాలు పంపిణీ చేయలేదని తెలిపారు.పది సంవత్సరాలు రాష్ట్రాన్ని పరిపాలించే సమయంలో పేదలకు పట్టాలు ఇవ్వాలనే బుద్ధి జ్ఞానం ఎందుకు రాలేదని మంత్రి విమర్శించారు. ప్రతిపక్ష నాయకులు మా ప్రభుత్వం వస్తుందని పగటి కలలు కంటున్నారని, అనేక ఎన్నికల ఫలితాలు వస్తున్నప్పటికీ మార్పు చెందకుండా కక్ష పూరిత మనస్తత్వం తో ప్రవర్తిస్తున్నారని అన్నారు. 10 సంవత్సరాల పాటు పేదలను పట్టించు కోలేదని,






ప్రస్తుత ప్రజా ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు పేదలకు ఇస్తుందని అన్నారు.త్రాగునీరు, రోడ్లు, ఫంక్షన్ హాల్, షాపింగ్ కాంప్లెక్స్, స్కూల్, విద్యుత్ సరఫరా వంటి అనేక మౌళిక వసతుల వసతుల పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తామని అన్నారు. గత 8 సంవత్సరాలుగా పేదలు ఇబ్బందులు పడిన మాట వాస్తవమేనని, ఆ సమస్యలకు నేడు పరిష్కారం లభిస్తుందని, అర్హులైన బాధితులు ఎవరైనా ఇంకా మిగిలి ఉంటె వారికి కూడా తమ ప్రభుత్వం తప్పని సరిగా ఇండ్లు మంజూరు చేస్తుందని అన్నారువ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ పేదలను కొంత మంది ముఠాగా ఏర్పడి మోసం చేస్తే గత పాలకులు పట్టించుకోలేదన్నారు. తెలంగాణ భూదాన్ యజ్ఞ బోర్డు పేరిట ఇచ్చిన పత్రాలు బోగస్ అని, సిసిఎల్ఏ ఆ భూములు స్వాధీనం చేసుకోవాలని ఆదేశాలు జారీ చేసిండిసెంబర్ 9న సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా ముఖ్యమంత్రి గారిని తీసుకువచ్చి భూ దాన్ భూములలో నూతనంగా చేపట్టే 311 మంది లబ్ధిదారుల కాలనీ ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. నిరుపేదలకు న్యాయం చేయాలనే ఉద్దేశ్యంతో కొంత ఇబ్బంది పడటం జరిగిందని ఆయన తెలిపారు. అనధికారికంగా నిరుపేదలు నివసించే దుస్థితి రాకుండా అవసరమైన మౌళిక వసతులు కల్పిస్తామని అన్నారు. 311 మంది లబ్ధిదారులే కాకుండా మరో 101 మంది నిరుపేదలకు వారి సొంత ఊరిలో ఉన్న స్థలంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసామని అన్నారు. చివరి లబ్ధిదారుడి వరకు ఇండ్లు ఇచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, వెలుగుమట్ల కాలనీ అద్భుతంగా తీర్చి దిద్దుతామని, పేదల దగ్గర డబ్బులు వసూలు చేసిన దళారుల వివరాలు పోలీసులకు అందించాలని, వారికి కఠిన శిక్ష పడేలా చూస్తామని మంత్రి స్పష్టం చేశారు. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ వెలుగు మట్ల భూదాన్ భూములకు సంబంధించి పెద్ద భూ మాఫియా నడుస్తుందని, ప్రజల దగ్గర నుంచి డబ్బులు వసూలు చేసిన వారిపై కేసులు నమోదు చేయాలన్నారు. 311 మంది నిరుపేదలకు పట్టాలు, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. నిరుపేదలు నివసించే కాలనీలో ఇండ్లతో పాటు పార్క్, రోడ్డు, స్కూలు, విద్యుత్తు, త్రాగు నీరు వంటి మౌళిక సదుపాయాల పనులు కూడా వేగవంతంగా పూర్తి అయ్యేలా చూడాలన్నారు. ప్రత్యేక కేసు క్రింద పరిగణించి ఇంటి నిర్మాణానికి మంజూరు చేసే నిధులు పెంచాలని ఆయన విజ్ఞప్తి చేశారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ వెలుగుమట్ల భూదాన్ భూముల నిర్వాసితుల బాధితులలో పారదర్శకంగా చేపట్టిన సర్వే ద్వారా అర్హులుగా గుర్తించిన 311 మంది లబ్ధిదారులకు నేడు డిప్యూటీ సీఎం, మంత్రుల చేతుల మీదుగా వెలుగు మట్లలో ఇంటి స్థలాలతో పాటు ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు పంపిణీ చేస్తున్నామన్నారు. వెలుగుమట్ల భూదాన్ భూములలో లేఔట్ వేసి 311 ఫ్లాట్ లు చేశామని, లబ్ధిదారులకు పారదర్శకంగా సాఫ్ట్ వేర్ తో మానవ ప్రమేయం లేకుండా ర్యాండమైజేషన్ ద్వారా ప్లాట్ లు కేటాయించామని తెలిపారు. 1953 రికార్డుల ప్రకారం 147, 148, 149 సర్వే నెంబర్ లో 31 ఎకరాల 7 గుంటల భూమినీ రాజా రామారావు భూదాన్ ఉద్యమంలో దానం చేశారని తెలిపారు. ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ 2014లో కత్తి రామ చంద్రయ్య, ముత్తయ్య, కల్లూరి కృష్ణ, బాబురావు, ఇతరులు ఇలా 21 మంది సభ్యులు కలిసి ఒక సంఘం తయారు చేసి భూదాన్ భూములను కబ్జా చేసి పేదల దగ్గర నుంచి 30 వేల నుంచి మూడు లక్షల రూపాయల వరకు వసూలు చేసి భూమి పట్టాలు ఇస్తామని ఆక్రమణలు చేయించా రని, వీరిపై ఇప్పటివరకు 26 కేసులు నమోదు చేసి 11 మందిని అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. కల్లూరు కృష్ణ ఇంటిలో చేపట్టిన తనిఖీ లలో మూడు కోట్ల రూపాయల వరకు పేదల నుంచి వసూలు చేసినట్లు ఆధారాలు లభించాయని, వీరి ఆస్తులు వివరాలు సేకరించి వాటి ద్వారా పేదల నుంచి వసూలు చేసిన డబ్బు రికవరీ కు ప్రయత్నం చేస్తామని సిపి తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న వెలుగు మట్ల లబ్ధిదారులు మాట్లాడుతూ గత 8 సంవత్సరాలుగా భూదాన్ భూములలో ఉంటున్నప్పటికీ రోడ్లు, కరెంట్, త్రాగునీరు వంటి మౌళిక వసతులు లేక చాలా ఇబ్బందులు పడ్డామని, నేడు అన్ని వసతులతో కూడిన లేఔట్ లో తమకు ఇంటి స్థలాలు కేటాయించి ఇందిరమ్మ ఇండ్ల పథకానికి ఎంపిక చేయడం సంతోషంగా ఉందని, నిరుపేదలైన తమను అర్హులుగా ఎంపిక చేసి పట్టాలు పంపిణీ చేసినందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.దళారులు కొంతమంది పార్టీ ఫండ్, విద్యుత్ పోల్స్, భూమి రెగ్యులరైజ్ కోసమని తమ దగ్గర నుంచి డబ్బులు వసూలు చేశారని, ప్రజలను మోసం చేస్తున్న వారికి శిక్ష పడే విధంగా చూడాలని మంత్రులను లబ్ధిదారులు కోరారు.ఈ కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, కార్పొరేషన్ చైర్మన్లు రాయల నాగేశ్వరరావు, నాయుడు సత్యనారాయణ, ఖమ్మం మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, నగర డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు

# పాలమూరు బిడ్డలు కోహినూర్ వజ్రాలు ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి.

మహబూబ్ నగర్ మార్చ్ 11 (లోకల్ గైడ్ ప్రతినిధి జీ.వి గౌడ్)మహబూబ్‌నగర్‌లో పుట్టిన ప్రతి బిడ్డ అసాధారణమైన వారేనని, పాలమూరు బిడ్డలు లేబర్ కాదని, కోహినూర్ వజ్రాలు అని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. మహబూబ్‌నగర్ ఫస్ట్ మరియు వందేమాతరం ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో మహబూబ్‌నగర్‌లోని వైటిసి బిల్డింగ్ (ైజ దీబఅశ్రీ౦ఱఅస్త్ర)లో గత 45 రోజుల పాటు ఐఐఐటీ లక్ష్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి చదువుతున్న 150 మంది విద్యార్థులకు నిర్వహించిన ప్రత్యేక శిక్షణ శిబిరం ముగింపు సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలమూరు అంటే కేవలం శ్రామిక జిల్లా కాదని, ఎన్నో అన్యాయాలు, దగా, మోసాలకు గురైన జిల్లా అని అన్నారు. తెలంగాణ ఉద్యమానికి పాలమూరు చరిత్ర ఒక ప్రధాన ఆధారమని, తెలంగాణ ఉద్యమంలో పాలమూరుకు జరిగిన అన్యాయం గురించి చెప్పి రాష్ట్రాన్ని సాధించుకున్నామని ఆయన చెప్పారు . తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా పాలమూరు జిల్లాకు పూర్తి న్యాయం జరగలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే యువత తెలంగాణ చరిత్రను కొత్తగా రాసి , భవిష్యత్తుకు బాటలు వేయాలని ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తును నిర్ధారించే శక్తి యువతలోనే ఉందన్నారు. అందుకే విద్యార్థులు తమ లక్ష్యాన్ని స్పష్టంగా నిర్ణయించుకుని కష్టపడాల్సిన అవసరం ఉందన్నారు.ఎంత ఎత్తుకు ఎదగాలనుకుంటే అంత ఎత్తుకు ఎదగడానికి తెలంగాణ రాష్ట్రంలో అవకాశాలు చాలా ఉన్నాయని, అందుకు అవసరమైన సహాయ సహకారాలు ఎల్లవేళలా తాను అందించేందుకు సిద్ధంగా ఉన్నానని హామీ ఇచ్చారు.ఎన్నో దశాబ్దాలుగా మన ప్రాంతం ఎన్నో కష్టాలు, కరువు కాటకాలు ఎదుర్కొన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. మనకు వనరులు లేవని కేవలం మన పూర్వీకులు ఇచ్చిన జ్ఞానమే మనకు ఉన్న ఏకైక ఆస్తి అని ఆయన అన్నారు.మన డిఎన్ఎలో ఉన్న మేధస్సు, తెలివి, కష్టపడే మనస్తత్వం, ప్రేమతో పలకరించే గుణాన్ని మనం ఆయుధాలుగా చేసుకుని ముందుకు సాగాలని సూచించారు.ఈ శిబిరంలో పాల్గొన్న 150 మంది విద్యార్థులు తమ విజయాలతో తల్లిదండ్రులకు పేరుప్రఖ్యాతులు తేవాలని ఆకాంక్షించారు.బాగా కష్టపడి చదవాలని,అది తమకోసం మాత్రమే కాకుండా కుటుంబ భవిష్యత్తు కోసం కూడా అవసరమని సూచించారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి విద్య మరియు సాగునీటి రంగాలపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని తెలిపారు. గత రెండేళ్లుగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించడం జరిగిందని,ఇంకా చేయాల్సింది చాలా







ఉందన్నారు.ఈ విద్యా యజ్ఞంలో ప్రభుత్వ ఉపాధ్యాయులు వచ్చే పది సంవత్సరాలు కష్టపడాలని పిలుపునిచ్చారు. మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం చెప్పిన "హాశీష౯ాఅవ ఱం జతీఱఎవ" అనే సందేశాన్ని గుర్తుచేస్తూ, ఉన్నత లక్ష్యాలను ఎంచుకుని వాటి సాధన కోసం కష్టపడాలని విద్యార్థులకు సూచించారు. మహబూబ్‌నగర్ అభివృద్ధికి అవసరమైనన్ని నిధులు ఇవ్వడానికి ముఖ్యమంత్రి గారు సిద్ధంగా ఉన్నారని, ఇది జిల్లాకు లభించిన గొప్ప అవకాశమని, ఇదే మన పాలమూరుకు లభించిన స్వర్ణయుగమని ఆయన అన్నారు. పాలమూరు లేబర్ జిల్లా కాదని, సరస్వతి పుత్రుల అడ్డాగా నిలిపే బాధ్యత మనందరిదని పిలుపునిచ్చారు.గౌరవ అతిథిగా పాల్గొన్న జిల్లా ఎస్పీ డి జానకి మాట్లాడుతూ వ్యక్తి జీవితంలో విద్య వైద్యం రెండూ లభిస్తే జీవితం సాఫీగా ముందుకు సాగుతుందన్నారు. మీ తల్లిదండ్రులు మీ పైన పెట్టుకున్న ఆశలను వమ్ము చేయకుండా జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని,అందుకే కసిగా చదువుకోవాలని,లక్ష్యంలో ఆడ, మగ అనే తేడా ఉండదని చెప్పారు.తాను కూడా ప్రభుత్వ పాఠశాలల్లో చదివినప్పుడు నాడు ఇలాంటి ఎమ్మెల్యే లేరని,అయినా కాన్ఫిడెన్స్ తో చదివి,ఎస్పీగా ఎంపికైనట్లు ఆమె చెప్పారు. మహబూబ్‌నగర్ ఫస్ట్ వందేమాతరం ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిక్షణ పొందిన విద్యార్థులు పదవతరగతి లో ఉత్తమ మార్కులు సాధించి, ఐఐఐటీలో సీటు సాధించి, ఎమ్మెల్యే గారికి రిటర్న్ గిఫ్ట్ ఇవ్వాలని ఆమె ఆకాంక్షించారు.నగర మేయర్ గుమ్మాల మమత శ్రీనివాస్ మాట్లాడుతూ మహబూబ్‌నగర్ ను ఎడ్యుకేషనల్ హబ్ గా అభివృద్ధి చేయడంలో సఫలీకృతం అయిన ఎమ్మెల్యే గారు పేదింటి బిడ్డల కలలను సాకారం చేయడానికి చాలా కృషి చేస్తున్నారని ఆమె చెప్పారు. డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే గారు ఫాలోవర్స్ ను తయారు చేయడం లేదని,లీడర్లను తయారు చేస్తున్నారని ఆయన అన్నారు. ఇలాంటి ఎమ్మెల్యే తో కలిసి ప్రయాణం చేయడం జీవితంలో గొప్పని అనుభూతి కలుగుతుంది అని ఆయన చెప్పారు. వందేమాతరం ఫౌండేషన్ ఫౌండర్ రవీందర్ మాట్లాడుతూ, ఉమ్మడి రాష్ట్రంలోనే కాదు దేశంలో కూడా ఇలాంటి నాయకుడు దీపం పట్టి ఏ మూలన వెతికినా కనిపించడని, కోహినూర్ వజ్రం తనకు మాత్రం ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అని ఆయన చెప్పారు.ఈ సందర్భంగా చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్,డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, కార్పొరేటర్ గుముడాల రాధ గోవర్ధన్ గౌడ్,డిఇఓ ప్రవీణ్ కుమార్,ఐఐఐటీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రావణ్ కుమార్, ఎఎంఓ దుంకుడు శ్రీనివాస్, మహబూబ్‌నగర్ ఫస్ట్ పర్యవేక్షకులు గుండా మనోహర్, వందేమాతరం ఫౌండేషన్ కో ఆర్డినేటర్ రవీందర్ రెడ్డి , సోంబూపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక
తెలంగాణ
www.localguidenews.com
గురువారం - 12 - మార్చి - 2026

## ఇబ్రాహింబాద్‌లో శ్రీ శ్రీ శ్రీ చిరుతల మహాభారతము నాటక ప్రదర్శనలు




హన్వాడ, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): మహబూబ్‌నగర్ జిల్లా హన్వాడ మండలంలోని ఇబ్రాహింబాద్ గ్రామంలో సంప్రదాయ కళారూపమైన శ్రీ శ్రీ శ్రీ చిరుతల మహాభారతము నాటకము ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ నాటక ప్రదర్శనలు 2026 మార్చి 23 నుండి మార్చి 31, 2026 వరకు తొమ్మిది రోజులపాటు గ్రామంలో నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలియజేశారు. గ్రామీణ సాంప్రదాయాన్ని ప్రతిబింబించే ఈ నాటకంలో మహాభారతంలోని ప్రధాన పాత్రలు రంగస్థలంపై ప్రదర్శించబడతాయి. కార్యక్రమానికి యం.గోపాల్ రెడ్డి పంతులుగా వ్యవహరించనున్నారు. నాటకంలో ప్రధానంగా పాల్గొనే పాత్రలు ఇవి: దుర్యోధనుడు, దుశ్యాసనుడు, కర్ణుడు, చిత్రసేన, ధర్మరాజు, భీముడు (1వ, 2వ), అర్జునుడు (1వ, 2వ), నకులుడు, సహదేవుడు, ద్రోణాచార్యుడు, ధృతరాష్ట్రుడు, కీచకుడు, భీష్ముడు, అగ్నిదేవుడు, బలరాముడు, శ్రీకృష్ణుడు, ఆంజనేయుడు, ద్రౌపది (1వ, 2వ), శకుని, హిడింబాసురుడు, అభిమన్యుడు, మంత్రి పాత్రలు. అలాగే కార్యక్రమంలో బోడ శేఖర్ తబ్లిస్టుగా (వాద్యకారుడిగా) పాల్గొని నాటకానికి సంగీత వాతావరణాన్ని అందించనున్నారు. గ్రామస్థుల ఐక్యతతో జరుగుతున్న ఈ నాటక ప్రదర్శనలు భక్తి, సంప్రదాయం, గ్రామీణ సంస్కృతిని ప్రతిబింబించేలా ఉంటాయని నిర్వాహకులు తెలిపారు. స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో పాల్గొన్న 40వ డివిజన్ కార్పొరేటర్ పూజిత



మహబూబ్ నగర్ మార్చ్ 11 (లోకల్ గైడ్ ప్రతినిధి జీ.వి గౌడ్)ప్రజా పాలన ప్రగతి పాలన 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా, బుధవారం 40వ డివిజన్ కార్పొరేటర్ సిబి పూజిత డివిజన్ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రాల పరిశుభ్రతను పరిశీలించి, చిన్నారులకు శుభ్రమైన మరియు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు కళారంజని, పద్మ, లలిత గారు మరియు ఆయాలు ప్రమీల, సువర్ణ, కమలాభాయి గారు పాల్గొని కేంద్రం నిర్వహణ మరియు పిల్లలకు అందిస్తున్న సేవల గురించి వివరించారు. చిన్నారుల సంక్షేమం కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయాలని ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం వార్డ్‌లోని మున్సిపల్ శానిటేషన్ పరిస్థితులను కూడా పరిశీలించారు. ముఖ్యంగా నాలా క్లీనింగ్ పనులను ప్రత్యక్షంగా పరిశీలించి, వార్డ్‌లో పరిశుభ్రతను మెరుగుపరచాలని మున్సిపల్ సిబ్బందికి సూచనలు చేశారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మురుగునీటి పారుదల సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వార్డ్ అభివృద్ధి, పరిశుభ్రత మరియు ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు.

## త్రివేణి విద్యార్థులకు సి.వి.రామన్ యంగ్ జీనియస్ అవార్డ్స్




ఖమ్మం లోకల్ గైడ్ :సుచిర్ ఇండియా ఫౌండేషన్ వారు నిర్వహించిన సర్ సివి రామన్ యంగ్ జీనియస్ నేషనల్ ఒలంపియాడ్ టెస్ట్ లో స్థానిక త్రివేణి పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థిని విద్యార్థులకు ఈ యంగ్ జీనియస్ అవార్డును సొంతం చేసుకున్నారు. అందులో భాగంగా 10వ తరగతి విద్యార్థిని కే రిషిత జిల్లా ఫస్ట్ ర్యాంకును, 9వ తరగతికి చెందిన బి పూజ శ్రీ జిల్లా రెండో ర్యాంకును, 8వ తరగతి చెందిన ఎం నిహారిక జిల్లా సెకండ్ ర్యాంకును, ఏడవ తరగతి చెందిన ఎం కృష్ణ తేజ జిల్లా సెకండ్ ర్యాంకును, ఆరవ తరగతికి చెందిన యు .గౌతమ్ సిద్ధార్థ జిల్లా ఫస్ట్ ర్యాంక్ ను కైవసం చేసుకున్నారు. తన పాఠశాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు జిల్లా స్థాయి ర్యాంకులను కైవసం చేసుకోవడం ఎంతో గర్వంగా ఉందని పాఠశాల డైరెక్టర్ వీరేంద్ర చౌదరి తెలియజేశారు. ర్యాంకు సాధించిన విద్యార్థిని విద్యార్థులను అభినందిస్తూ భవిష్యత్తులో జాతీయస్థాయి ర్యాంకులు కూడా సాధించాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ ముస్తఫా, స్వప్న ,ఐఐటీ ఇంచార్జ్ నయీమ్, క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్, సందీప్ మరియు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం..

దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలోని స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం వద్ద ఈనెల 12 నుంచి 17 వరకు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ప్రకృతి వైద్య ఉచిత శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని అధ్యక్షులు కన్నయ్య, ఆర్యవైశ్య యువజనసంఘం పట్టణ అధ్యక్షులు హరికాంత్, బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ రకాల సంబంధించి వైద్యులు చికిత్సలు చేయడం జరుగుతుందని మందులు కూడా పంపిణీ చేయడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారి కోరారు.

## పదో తరగతి పరీక్షలు భవిష్యత్తుకు పునాది..

విద్యార్థులకు 10వ తరగతి పరీక్షలు భవిష్యత్తుకు పునాది లాంటివని అందుకు విద్యార్థులు లక్ష్యంతో చదవాలని మున్సిపల్ చైర్ పర్సన్ దమయంతి ,అన్నారు. బుధవారం మున్సిపాలిటీ కేంద్రంలో స్థానిక బాలుర పాఠశాల వద్ద పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,పై అంతస్తుల భవనం నిర్మించడానికి గట్టి పునాది ఎంత అవసరమో..అలాగే విద్యార్థుల ఉన్నత చదువులు కొనసాగించ డానికి పదో తరగతి పరీక్షలు ఎంతో ముఖ్యమని ఆమె చెప్పారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుపై దృష్టి సారించాలి, ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని వాటిని సాధించేందుకు నిరంతరం శ్రమించాలని ఆమె సూచించారు. వైస్ చైర్మన్ యుగంధర్ రెడ్డి మాట్లాడుతూ పేదరికం నుంచి వచ్చిన మనం చదువు ద్వారానే జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని, అందుకే విద్యను ఎప్పటికీ నిర్లక్ష్యం చేయకూడదని ఆయన అన్నారు. మెరుగైన సమాజ నిర్మాణంలో ఉపాధ్యా యుల పాత్ర ఎంతో కీలకమని ఆయన పేర్కొన్నారు. పదో తరగతి చదువుతున్న విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించి జిల్లాలో మంచి ఫలితాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై నాగన్న, నాయకులు పాఠశాల ప్రధానోపాధ్యాయు లు ఉపాధ్యాయులు తదితరులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అలెన్ కెరీర్ ఇన్స్టిట్యూట్ ప్రైవేట్ లిమిటెడ్

### బిఆమె కలలు కనడానికి ధైర్యం చేయండి": అల్లెన్ సౌత్ ఇండియా

### బిబాలికా ఆశావహులకు సాధికారత కల్పించడానికి మహిళా దినోత్సవ ప్రచారాన్ని ప్రారంభించింది




కుత్బుల్లాపూర్ మార్చి 11 (లోకల్ గైడ్ ప్రతినిధి)భారతదేశంలోని పోటీ పరీక్షల నిర్వహణకు ప్రముఖ సంస్థల్లో ఒకటైన అల్లెన్ కెరీర్ ఇన్‌స్టిట్యూట్, బాలికల విద్యను ప్రోత్సహించడానికి మరియు బాలికలను శక్తివంతం చేయడానికి మార్చి 8 నుండి మార్చి 14 వరకు ఒక ప్రత్యేక ప్రచారాన్ని ప్రకటించింది. ఈ ప్రచారం యొక్క ముఖ్య సందేశం: జస్ట్ డేర్ హర్ టు డ్రీమ్, అల్లెన్‌తో, ఇది సాధ్యమే."ఇటీవలి విద్యా ధోరణుల ప్రకారం, నీట్ మరియు జేఈఈ వంటి జాతీయ పోటీ పరీక్షలకు హాజరయ్యే బాలికల సంఖ్య క్రమంగా పెరుగుతోంది, ఇది సైన్స్ మరియు టెక్నాలజీ రంగాలలో ఎక్కువ మహిళా భాగస్వామ్యం వైపు బలమైన మార్పును ప్రతిబింబిస్తుంది. ఈ చొరవ ముఖ్యంగా నీట్ యు జి మరియు జేఈఈ వంటి పోటీ పరీక్షలకు సిద్ధం కావాలని కోరుకునే బాలికలకోసంరూపొందించబడింది. యువతులకు అధిక-నాణ్యత విద్యా మార్గదర్శకత్వం, విశ్వాసం మరియు అర్థవంతమైన అవకాశాలను అందించడం ద్వారా వారి విద్యా ఆశయాలను కొనసాగించడానికి మద్దతు ఇవ్వడం మరియు ప్రోత్సహించడం ఈ ప్రచారం లక్ష్యం. ఈ కార్యక్రమం గురించి మాట్లాడుతూ, అలిన్ కెరీర్ ఇన్స్టిట్యూట్ సౌత్ జోన్ హెడ్ మహేష్ యాదవ్ ఇలా అన్నారు: "అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా, అలెన్ బాలికల సాధికారతకు అంకితమైన ప్రత్యేక ప్రచారాన్ని ప్రారంభిస్తోంది. ఈ కార్యక్రమం కింద, విద్యార్థులు అనేక విద్యా మరియు ప్రవేశ ప్రయోజనాలను పొందుతారు, వీటిలో ఉచిత పూర్తి విద్యా విశ్లేషణ పరీక్ష, నమోదుపై సుమారు 30,000 విలువైన రికార్డ్ చేసిన ఉపన్యాసాలు మరియు వేడుక వారంలో విలువైన ప్రత్యేక ప్రవేశ ప్రయోజనాలు ఉన్నాయి. అదనంగా, బాలిక విద్యార్థులు 90% వరకు మెరిట్ ఆధారిత ప్రవేశ స్కాలర్‌షిప్‌లకు అర్హులు. ప్రత్యేక మహిళా దినోత్సవ చొరవగా, ఈ ప్రచార కాలంలో స్కాలర్‌షిప్‌లకు అదనంగా 8% ప్రవేశ రుసుము ప్రయోజనాన్ని కూడా ఇ న్స్టిట్యూట్ అందిస్తోంది. విద్యార్థులు తమ సన్నాహక ప్రయాణాన్ని సమర్థవంతంగా ప్లాన్ చేసుకోవడంలో సహాయపడటానికి అనుభవజ్ఞులైన విద్యా సలహాదారుల నుండి అంకితమైన కౌన్సెలింగ్ మద్దతు మరియు మార్గదర్శకత్వం కూడా పొందుతారు."సరైన విద్యా మార్గదర్శకత్వం మరియు నాణ్యమైన విద్యతో, బాలికలు సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్ మరియు వైద్యం వంటి రంగాలలో రాణించగలరని మరియు నాయకత్వానికి కొత్త ప్రమాణాలను నిర్దేశించగలరని ఈసంస్థవిశ్వసిస్తుంది. సంవత్సరాలుగా, అలెన్ యొక్క దక్షిణ కేంద్రాల నుండి చాలా మంది బాలికలు జాతీయ వైద్య మరియు ఇంజనీరింగ్ ప్రవేశ పరీక్షలలో అగ్రశ్రేణి ర్యాంకులు సాధించారు, పోటీ రంగాలలో మహిళా అభ్యర్థుల పెరుగుతున్న భాగస్వామ్యం మరియు విజయాన్ని ప్రదర్శిస్తున్నారు. ఈ మహిళా దినోత్సవ ప్రచారం సమాన విద్యా అవకాశాలను ప్రోత్సహించడంలో మరియు తదుపరి తరం మహిళా సాధకులకు సాధికారత కల్పించడంలో అలెన్ యొక్క నిరంతర నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. ఈ చొరవ బెంగళూరు, చెన్నై, పుదుచ్చేరి, హైదరాబాద్, విజయవాడ, వైజాగ్ మరియు ఇతర సౌత్ జోన్ నగరాల్లోని అలెన్ కేంద్రాలలో అమలు చేయబడుతుంది, మరిన్ని మంది బాలికలు ప్రతిష్టాత్మక విద్యా లక్ష్యాలను సాధించడానికి మరియు సైన్స్ మరియు టెక్నాలజీలో విజయవంతమైన కెరీర్‌లను నిర్మించడానికి ప్రోత్సహిస్తుంది...

## సైబరాబాద్‌లో 10వ విడత మొబైల్ ఫోన్ల పంపిణీ -1,016 ఫోన్లు బాధితులకు అందజేసిన..సైబరాబాద్ సిపి డాక్టర్ రమేష్



సైబరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): సైబరాబాద్ పోలీస్ కమిషనర్ కార్యాలయంలో మంగళవారం దొంగిలించబడిన, పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ల 10వ విడత పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం.రమేష్ స్వాధీనం చేసుకున్న మొబైల్ ఫోన్లను బాధితులకు అందజేశారు. సీఈఐఆర్ పోర్టల్ ద్వారా గుర్తించిన మొత్తం 1,016 మొబైల్ ఫోన్లను పోలీసులు రికవరీ చేసి యజమానులకు తిరిగి అందజేశారు. వీటి మొత్తం విలువ సుమారు రు. 3,04,80,000. రికవరీలో భాగంగా సీసీఎస్ శంషాబాద్ 265, సీసీఎస్ శేరిలింగంపల్లి 255, సీసీఎస్ కుత్బుల్లాపూర్ 181, సీసీఎస్ కూకట్పల్లి 160, సీసీఎస్ రాజేంద్రనగర్ 155 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా సీపీ డాక్టర్ ఎం.రమేష్ మాట్లాడుతూ..కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ (సిఈఐఆర్) పోర్టల్ ద్వారా పోయిన



ఫోన్లను సులభంగా ట్రాక్ చేసి యజమానులకు తిరిగి అందజేస్తున్నామని తెలిపారు. ఫోన్ పోగొట్టుకున్న వెంటనే సంబంధిత పోర్టల్‌లో నమోదు చేసుకోవాలని ప్రజలకు సూచించారు. అనంతరం సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని, అధిక లాభాల పేరుతో వచ్చే పెట్టుబడి పథకాలు, అనుమానాస్పద లింకుల పట్ల జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. తెలంగాణ వ్యాప్తంగా నిర్వహిస్తున్న "ఆపరేషన్ క్రాక్డౌన్" ద్వారా సైబర్ నేరగాళ్లకు సహకరించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. క్రైమ్స్ డీసీపీ ఎ. ముత్యం రెడ్డి మాట్లాడుతూ.. ఫోన్ పోయిన వెంటనే సిమ్ కార్డును బ్లాక్ చేయించడంతో పాటు బ్యాంక్ ఖాతాలను తాత్కాలికంగా నిలిపివేయాలని సూచించారు. మొబైల్ ఫోన్లకు బలమైన పాస్‌వర్డ్‌లు లేదా బయోమెట్రిక్ లాక్స్ ఉపయోగించాలని సూచించారు. సైబర్ క్రైమ్ డీసీపీ టి.సాయి మనోహర్ మాట్లాడుతూ..ఫోన్లు సైబర్ నేరగాళ్ల చేతికి చిక్కితే యూపీఐ ద్వారా ఖాతాల నుండి డబ్బులు ఉపసంహరించుకునే ప్రమాదం ఉంటుందని తెలిపారు. ఈ నేపథ్యంలో గతంలో ఫ్రీజ్ చేసిన ఖాతాలను పరిశీలించి, సైబర్ నేరాలకు సంబంధం లేని 103 బ్యాంక్ ఖాతాలను అన్‌ఫ్రీజ్ చేసినట్లు వెల్లడించారు. ఫోన్లు తిరిగి అందుకోవడంతో పలువురు బాధితులు సైబరాబాద్ పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రైమ్స్ డీసీపీ ఎ. ముత్యం రెడ్డి, సైబర్ క్రైమ్స్ డీసీపీ టి.సాయి మనోహర్, క్రైమ్స్ ఏసీపీ వై.నాగేశ్వర్ రావు, ఇన్స్పెక్టర్లు బి.భూపాల్ గౌడ్, కె. రవి కుమార్, పి.దాలి నాయుడు, ఎ.రవి కుమార్, పి.రాజేష్, ఐటి ఇన్స్ పెక్టర్, నరసింహ, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పలు పాఠశాలలను సందర్శించిన ఎమ్మెల్యే జారే....

త్వరలో జరగనున్న పదవ తరగతి చివరి పరీక్షల నేపథ్యంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ దమ్మపేటమండలంలోని పలు పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా పార్కలగండి గిరిజన బాలుర ఆశ్రమపాఠశాల పెద్దగొల్లగూడెం గిరిజన బాలికలఆశ్రమపాఠశాల మల్కారం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలనుపరిశీలించారు. పరీక్షలు సమీపిస్తున్నందున విద్యార్థులు భయపడకుండా ధైర్యంగా చదువుకోవాలని సూచించారు, ప్రతిరోజూ చదివిన పాఠాలను పునర్విమర్శ చేసుకుంటూ సమయపాలనతో చదివితే మంచి ఫలితాలు సాధించవచ్చని తెలిపారు లక్ష్యంతో చదివి పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులను ప్రోత్సహించారు. ఉపాధ్యాయులతో మాట్లాడిన నేపథ్యంలో పదవతరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని నూరు శాతం ఉత్తీర్ణత సాధించేలా ప్రత్యేక తరగతులు నిర్వహించాలని సూచించారు. వెనుకంజలో ఉన్న విద్యార్థులను గుర్తించి ప్రత్యేకంగా ప్రణాళిక ద్వారా వారిని చైతన్యవంతంగా తీర్చిదిద్దాలని తెలిపారు.

## సత్తుపల్లి డివిజన్ స్థాయిలో టాలెంట్ స్కూల్ విద్యార్థులకు బహుమతులు....

శ్రీ రామకృష్ణ వివేకానంద భావ ప్రచార పరిషత్ తెలంగాణ మరియు శ్రీ రామకృష్ణ సేవా సమితి సత్తుపల్లి వారి ఆధ్వర్యంలో భారతీయ మహిళా అనే పుస్తకం పై నిర్వహించిన పరీక్షలో సత్తుపల్లి డివిజన్ స్థాయిలో ప్రథమ బహుమతి ముప్పాళ కావ్య, తృతీయ బహుమతి కొట్టే మౌనిష, చిన్నంశెట్టి లాస్య శ్రీ, అదేవిధంగా అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన షేక్ ఆస్పియా, షేక్ ఆరీఫా, ఎండి సానియాలకు ప్రశంసా పత్రమును సాధించి గంగారాం 15వ బెటలియం కమాండంట్ అంజయ్య , సత్తుపల్లి మండల విద్యాశాఖ అధికారి రాజేశ్వరరావు చేతుల మీదగా బహుమతులు అందుకోవడం జరిగింది . విజేతలను టాలెంట్ స్కూల్ కరెస్పాండెంట్ పులి శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ పులి అరుణ అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్కూల్ ఇంచార్జ్ శంకర్, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## హెచ్ పి వి వ్యాక్సిన్ నువినియోగించుకోండి... బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాయుడు రాఘవరావు....

భారతీయ జనతా పార్టీ సత్తుపల్లి పట్టణ అధ్యక్షులు బాణావత్ విజయ్ ఆధ్వర్యంలో సత్తుపల్లి పట్టణంలోని ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి బిజెపి సత్తుపల్లి నియోజకవర్గ నాయకులు పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా ప్రధాన కార్యదర్శి నాయుడు రాఘవరావు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటినుంచి మహిళా సాధికార దిశగా అనేక సంక్షేమ కార్యక్రమాలు అందించడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం మహిళల్లో గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్ రాకుండా నిరోధించే హెచ్ పి వి వ్యాక్సిన్ 14 సంవత్సరాల బాలికలకు ఉచితంగా అందించడం జరుగుతుందన్నారు. ఈ వ్యాక్సిన్ భవిష్యత్తులో గర్భాశయ క్యాన్సర్ రాకుండా 95% నిరోధిస్తుందని కాబట్టి తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవలసిందిగా కోరారు. ప్రైవేటు హాస్పిటల్ లో దీని విలువ 7000 నుంచి 10,000 రూపాయల వరకు ధర ఉంటుందని, కాబట్టి ఇంత విలువైన టీకా తమ పిల్లలకు వేయించాలన్నారు. అన్ని ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో ప్రస్తుతం ఈ వ్యాక్సిన్ అందించడం జరుగుతుందన్నారు. తమ పిల్లల ఆధార్ కార్డు తీసుకుని ప్రభుత్వ హస్పటల్ కు వెళ్లాలన్నారు. కాబట్టి ప్రధాని నరేంద్ర మోడీ గారు ఉచితంగా అందజేస్తున్న ఈ విలువైన అవకాశాన్ని తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇంత విలువైన వ్యాక్సిన్ అందిస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా కి, కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వానికి ధన్యవాదాలు ,కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సుదర్శన్ మిశ్రా, జిల్లా కార్యదర్శి పాల నాగ సురేందర్ రెడ్డి, ఈ వ్యాక్సిన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ఏఎన్ఎంలు, బిజెపి స్టేట్ కౌన్సిల్ మెంబర్ జొన్నలగడ్డ నరేష్ ,సత్తుపల్లి మండల ప్రధాన కార్యదర్శి వేముల లక్ష్మీనారాయణ, పట్టణ ప్రధాన కార్యదర్శి మందా శివ సాయి, జిల్లా కౌన్సిల్ మెంబర్ ఆచంట నాగస్వామి, పట్టణ కార్యదర్శి జోనబోయిన కార్తీక్, జోనబోయిన అరుణ ,సీనియర్ నాయకులు మన్నెని నరసింహమూర్తి, ఆచంట సుబ్రహ్మణ్యం, మండల నాయకులు డాక్టర్ పెద్దిరాజు మరియు పెద్ద సంఖ్యలో బాలికలు పాల్గొన్నారు.

## అయిదు గంటల్లో అయిదు సాధారణ కాన్పులు.... అశ్వారావుపేట ఏరియా ఆసుపత్రిలో అపురూప ఘట్టం...

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట స్థానిక ఏరియా ఆసుపత్రి సిబ్బంది అయిదు గంటల్లో అయిదు సుఖ ప్రసవాలు చేసి రికార్డ్ నెలకొల్పారు. వీరిలో ముగ్గురు మగ పిల్లలు, ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు . తల్లి బిడ్డ అందరూ క్షేమంగా ఉన్నారని వైద్యులు తెలిపారు . నిన్న అర్ధరాత్రి 12 నుంచి నేడు తెల్లవారు జామున 5 గంటలలోపు ఈ సాధారణ కాన్పులు జరిగాయి అని వైద్యులు తెలిపారు. మెడికల్ సూపరడెంట్ డాక్టర్ రాధా రుక్మిణి మాట్లాడుతూ సాధారణ కాన్పుల కు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నామని, ఇక్కడ రోగులకు ప్రభుత్వ సేవల మీద నమ్మకం కలిగేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. గతంలో సురక్షిత సుఖప్రసవాలు కోసం 80 కిలోమీటర్ల దూరంలో ఉన్న కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రి కి వ్యయ ప్రయాసలోర్చి గర్భిణి స్త్రీలు వారి కుటుంబ సభ్యులు వెళ్లేవారని, కానీ ఇప్పుడు జిల్లా కలెక్టర్ , శాసనసభ్యులు జారే ఆదినారాయణ, డి సి హెచ్ ఎస్ రవి బాబు సహాకారాలతో 24 గంటల ప్రసూతి వైద్యుల పర్యవేక్షణ, ఆపరేషన్ థియేటర్, మెటర్నిటీ వార్డులలో ఏసీ సౌకర్యం,

## హెల్త్ క్యాంప్ లో డాక్టర్లు ఎక్కడా..? : ఎమ్మెల్యే జారే..

:భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండల కేంద్రంలో ప్రజా పాలన హెల్త్ క్యాంప్ లో డాక్టర్ లు సమయపాలన పాటించలేదు..హెల్త్ క్యాంపు అంటూ ఊరంతా ప్రచారం చేసిన వైద్యశాఖ అధికారులు స్థానిక ఎమ్మెల్యే ని కూడా ఆహ్వానించడంతో క్యాంపు ప్రారంభోత్సవానికి వచ్చిన ఎమ్మెల్యే డాక్టర్లు లేకపోవడంతో షాక్ అయ్యారు.డాక్టర్ లు లేకుండా హెల్త్ క్యాంప్ ఏంటంటూ సిబ్బందిపై మండిపడ్డారు. వైద్య పరీక్షల కోసం రోగులు వందమందికి పైగా వచ్చినప్పటికీ డాక్టర్లు లేకపోవడంతో ఎమ్మెల్యే తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. డాక్టర్లు సమయానికి రానప్పుడు నన్ను ఎందుకు పిలిచారు?? ప్రజలను ఎందుకు పిలిచి ఇబ్బంది పెడుతున్నారంటూ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.గైరాజరైన డాక్టర్లపై చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్యాధికారులతో ఫోన్ లో మాట్లాడారు. ప్రజలకు సంక్షేమం అందివ్వడమే లక్ష్యంగా ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలను ప్రభుత్వ ఉద్యోగులు కచ్చితంగా పాటించాలని లేదంటే షో కాజ్ నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకునే పరిస్థితి ఉండదని,విధుల్లో అలసత్వం వహించే ఉద్యోగులపై కచ్చితంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఉపాధి హామీ కూలీలకు వెంటనే కూలి డబ్బులు చెల్లించాలి... సిఐటియు డిమాండ్

దమ్మపేట మండలం మందలపల్లి ఉపాధి హామీ కూలీలకు రావలసిన రెండు నెలల పెండింగ్ కూలి డబ్బులు ఇవ్వాలని ఉపాధి కూలీల సంతకాలను సేకరించి సమస్యలతో కూడిన వినసపత్రాన్ని బుధవారం ఎంపీడీవోకి సిఐటియు ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కన్వీనర్ మురహరి రఘు మాట్లాడుతూ నిరుపేద కూలీలు ఎండలో కటిక నేలపై ఉపాధి హామీ కందకం పనులు చేశారని అయినా ఉపాది హామి చట్టం ప్రకారం నెలలోపు చెల్లించాల్సిన కూలి డబ్బులు నెలల తరబడి కూలీల బ్యాంక్ అకౌంట్లో జమ కావడం లేదని అన్నారు. ఉపాధి హామీ పని దినాలను 200 రోజులకు పెంచాలని రోజుకూలి ఎనిమిది వందల రూపాయలు ఇవ్వాలని విపిజి రాంజి చట్టాన్ని వెనక్కి తీసుకోవాలని కేంద్ర బడ్జెట్లో ఉపాధి హామీ కి సరిపడా నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు రామకృష్ణ యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా డి హెచ్ పి ఎస్ నూతన కమిటీ ఎన్నిక

:దళిత హక్కుల పోరాట సమితి (డిహెచ్ పిఎస్) మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో బుధవారం జరిగిన జిల్లా రెండవ మహాసభల లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్, సహాయ కార్యదర్శి లక్ష్మీపతి సమక్షంలో జిల్లా కమిటీ ని ఎన్నుకోవడం జరిగింది. జిల్లా అధ్యక్షునిగా సురేష్, ఉపాధ్యక్షులుగా పతి శ్రీనివాసులు,దివ్య, రాకమయ్యాప్రధాన కార్యదర్శిగా జి. శ్రీనివాసులు, సహాయ కార్యదర్శులుగా జి.అంజి, డి.రాజు, కోశాధికారిగా పతి అంజి మరో ఎనిమిది మంది కౌన్సిల్ సభ్యులుగా భార్గవి , వెంకట్ రాములు, ఆర్. ఆంజనేయులు ను ఎన్నుకున్నారు.

## వాసవి క్లబ్ భక్త రామదాసు కపుల్స్ వారి ఆధ్వర్యంలో..

### పదవ తరగతి చదువుతున్న 56 మంది విద్యార్థి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ కిడ్స్ అందించడం జరిగినది.

వాసవి క్లబ్ భక్త రామదాసు కపుల్స్ నేలకొండపల్లి అధ్యక్షులు .దోసపాటి కల్పనా అధ్యక్షతన జోన్ చైర్మన్ వి ఎన్. కేసీజీఫ్ నాగు బండి శ్రీనివాసరావు క్లబ్ విజిటింగ్ సందర్భంగా స్థానిక నేలకొండపల్లి హైస్కూల్లో పదవ తరగతి చదువుతున్న 56 మంది విద్యార్థిని విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ మరియు కిట్స్ అందజేయడం జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా నేలకొండపల్లి ఎంఈఓ చలపతిరావు, మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి ఇంటర్నేషనల్ కార్పొరేటు అడ్మినిస్ట్రేటివ్ వైస్ ప్రెసిడెంట్ వి ఎన్ గోల్డెన్ స్టార్ కేసీజీఫ్ రేగూరి హనుమంతరావు మాట్లాడుతూ ఎగ్జామ్స్ కి మంచిగా ప్రిపేర్ అయి జిల్లాస్థాయి రాష్ట్రస్థాయిలో నెంబర్ వన్ పొజిషన్లో ర్యాంకులు తెచ్చుకోవాలని స్కూల్ ఫస్ట్ వచ్చిన వారికి 10,000 సెకండ్ 5,000 3,000 వాసవి క్లబ్, తరుపున బహుమతి ప్రధానం అందజేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి గ్రామ ఉపసర్పంచ్ మద్దినేని మహేష్,స్కూల్ హెడ్మాస్టర్ రమేష్ వార్డ్ మెంబర్స్ వంగవేటి పవన్, రాయపూడి రోహిత్, లింగం ఎలమంద,కొల్లి అన్నపూర్ణ, సింధు, ప్రమీల, భాను, ఈశ్వరి, రాంబాయి, వెంకటమ్మ, సుప్రజ, కోటేశ్వరరావు, వినోద్ ఆల్ వార్డ్ మెంబర్స్ మరియు క్లబ్ ఫాస్ట్ ప్రెసిడెంట్స్ కొత్త కరుణ, అత్తులూరి నాగలక్ష్మి ,సుబ్బయ్య, దోసపాటి వెంకటేశ్వరరావు, సెక్రటరీ దేవరశెట్టి స్రవంతి, ట్రెజరర్ దోసపాటి కళ్యాణి, స్కూల్ ఉపాధ్యాయులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు ఈ కార్యక్రమానికి విచ్చేసిన అతిథులకు క్లబ్ తరపున ధన్యవాదాలు తెలియజేసి శిరు సత్కారం చేసినారు ఒక మంచి కార్యక్రమం క్లబ్ తరపున చేసినందుకు డిస్టిక్ గవర్నర్ చారుగుల్ల శ్రీనివాసరావు,అభినందనలు తెలియజేశారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ప్రభుత్వ స్థలం కేటాయించాలి..

భారతీయ జనతా పార్టీ నేలకొండపల్లి మండల అధ్యక్షులు పాగర్తి సుధాకర్ ఆధ్వర్యంలో బీజేపీ నేలకొండపల్లి మండల కమిటీతో పాటు చేర్వుమాదారం గ్రామంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్నీ పరిశీలించడం జరిగింది, ఈ సందర్భంగా బిజెపి,అధ్యక్షులు పాగర్తి సుధాకర్ మాట్లాడుతూ గతంలో ఉన్న పల్లె దవాఖానను వాడుకోవడం చాలా,బాధాకరమని,ప్రభుత్వ స్థలాలు ఉన్న రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పట్ల చిన్న చూపుచూస్తుందని,ఈ రాష్ట్ర ప్రభుత్వం పేదల పట్ల నిర్లక్ష్యం ఉందనీ అర్థం అవుతుందని, చేర్వుమాదారం గ్రామ చుట్టు పక్కల ప్రాంతాల్లో ప్రజలు, పేదలు ప్రాథమిక ఆరోగ్య

# ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో చదువుల శిఖరం దీవెనల సభ

ప్రభుత్వ పాఠశాల పదో తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్ అందజేత

కేకే కృష్ణ ఫౌండేషన్ సహకారంతో 400 మంది పేద విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్ లు అందజేత



( లోకల్ గైడ్ షాద్ నగర్)షాద్నగర్ నియోజకవర్గంలో ఉన్నటువంటి మూడు ప్రభుత్వ పాఠశాలల్లో దాదాపు 400 మంది విద్యార్థులకు ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం రాష్ట్ర సమితి సభ్యుడు ఆకాష్ నాయక్ ఆధ్వర్యంలో కేకే కృష్ణ ఫౌండేషన్ వారి సహకారంతో ఎగ్జామ్ ప్యాడ్ పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఎం పవన్ చౌహాన్ మరియు యూత్ కాంగ్రెస్ నాయకుడు నరేందర్ ఎగ్జామ్ ప్యాడ్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఏఐఎస్ఎఫ్ నాయకులు, అశోక్,రాజేష్ యూత్ కాంగ్రెస్ నాయకులు ఫయాజ్, డ్యానిల్, ప్రసాద్ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# బూర్గుల లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం




( లోకల్ గైడ్ షాద్ నగర్)ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 ప్రణాళిక లో భాగంగా ఫరూక్ నగర్ మండలం బూర్గుల గ్రామంలో మంచి నీటి ట్యాంకు ను మరియు ఫిల్టర్ వాటర్ ట్యాంకును గ్రామ పంచాయతీ అధికారులు మరియు గ్రామపంచాయతీ సిబ్బందితో కలిసి రెండు ట్యాంకులను శుభ్రపరిచి బ్లీచింగ్ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జగదీష్ జిపిఓ సరిత గ్రామ సర్పంచ్ రాజగోపాల్ రెడ్డి మరియు డిప్యూటీ సర్పంచ్ శివ లీల వార్డు సభ్యులు కవిత సత్యనారాయణ స్వప్న తేజశ్రీ పవన్ కుమార్ సంతోష్ కుమార్ గౌడ్ హరీశ్వర్ శేఖర్ జంగయ్య మరియు మాజీ సర్పంచ్ పరశు రాం జంగయ్య రాము చెన్నయ్య, మాసయ్యగౌడ్, చంద్రయ్య, సాయి తదితరులు పాల్గొన్నారు.

# లింగారెడ్డిగూడెంలో ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

### ఎమ్మెల్యే శంకర్ కు మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులు స్వాగతం

### మాజీ ఎమ్మెల్యే బక్కని, ఎమ్మెల్యే శంకర్ ల అన్యోన్యత

### లింగారెడ్డిగూడెం సర్పంచ్ ఎంసి రాజు, ఉపసర్పంచ్ ఎర్రోళ్ల అశోక్ ల కృతజ్ఞతలు

### రూ.30 లక్షలతో సిసి రోడ్డు, అండర్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన





( లోకల్ గైడ్ షాద్ నగర్) ఇందిరమ్మ ఇల్లు గూడు లేని నిరుపేదలకు వరాల జల్లు అని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ఫరూక్ నగర్ మండలం లింగారెడ్డిగూడెం గ్రామంలో లబ్ధిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పూర్తయిన నేపథ్యంలో బుధవారం గృహప్రవేశం అంగరంగ వైభవంగా చేయించారు. కార్యక్రమం కోసం లింగారెడ్డిగూడెం గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ రావడంతో గ్రామవాసి స్థానిక మాజీ ఎమ్మెల్యే టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు బక్కని నర్సింహులు ఎమ్మెల్యేకు స్వాగతం పలుకుతూ తన ఆప్యాయతను చాటారు. ఎమ్మెల్యే శంకర్ సైతం అంతే వినమ్రంగ ఆయనకు నమస్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ ఇందిరమ్మ గృహ లబ్ధిదారు దంపతులకు నూతన వస్త్రాలు పెట్టి ఆశీస్సులు అందించారు. అనంతరం మాట్లాడుతూ నిరుపేదలను ఇంటి యజమానులను చేసే కార్యక్రమానికి కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని దానిని అంకితభావంతో నిర్వహిస్తున్నామని వెల్లడించారు. మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు మాట్లాడుతూ నిరుపేదలకు ఇందిరమ్మ ఇంటిని అందించి వారికి గూడు చూపించే కార్యక్రమం మంచి కార్యక్రమం అని అభినందించారు. సర్పంచ్ ఎంసీ రాజు, ఉప సర్పంచ్ ఎర్రోళ్ల అశోక్ కార్యక్రమంలో హాజరైన ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించి వారికి కృతజ్ఞతలు తెలిపారు.

**ప్రగతి పనులకు శంకుస్థాపన..**

అదేవిధంగా గ్రామంలో 30 లక్షల రూపాయలతో సిసి రోడ్డు, అండర్ డ్రైనేజీ పనులకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ శంకుస్థాపన చేశారు. గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు పూర్తి స్థాయిలో కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. వార్డు సభ్యులు మల్లేష్ యాదవ్, దీపిక, వీరేష్ గౌడ్, మమత, అరుణ్, సాయికుమార్, బాలమణి, యాదయ్య, మాధవి, గణేష్, మెహరాజ్, శశాంక్, గ్రామ పెద్దలు కందూరి అంజయ్య గౌడ్, రంగంపల్లి రమేష్, భాస్కర్ రెడ్డి, పంతులు, లక్ష్మయ్య, లక్ష్మీకాంత్ రెడ్డి, సుధాకర్, ధనాల రాజు యాదవ్, ధనుంజయ గౌడ్, పక్కని శీను, యాదయ్య గౌడ్, మంగలి మల్లేష్, శంకరయ్య, అంజయ్య ప్రతాపరెడ్డి, దాదేమియా, జంగయ్య, నారాయణ, శీను, శేఖర్, యాదగిరి, ఖదీర్ ,యాదయ్య తదితరులు పాల్గొన్నారు..

# డిసెంబర్ 9 న ముఖ్యమంత్రి చేతుల మీదుగా గృహ ప్రవేశాలు జరుపుకోవాలి....

## డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి, తుమ్మల



(ఖమ్మం: లోకల్ గైడ్)దళారులకు చెక్ పెడుతూ అర్హులకు అండగా నిలిచిన ప్రభుత్వంవెలుగుమట్ల భూ నిర్వాసితుల్లో అర్హులకు ఇళ్ల పట్టాలు, ఇందిరమ్మ ఇండ్లు 311 మందికి భూదాన్ భూమిలో భూమి పట్టాతో పాటు ఇందిరమ్మ ఇండ్లు101 మంది అర్హులకు వారి సొంతూర్లలో ఇందిరమ్మ ఇండ్లుయుద్ధ ప్రాతిపదికన మౌళిక వసతుల కల్పన పనులుదళారుల నుంచి బాధితులకు డబ్బు వసూలు చేసి అందిస్తాం వెలుగుమట్ల భూ నిర్వాసితుల్లో అర్హులకు పట్టాలు, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను అందజేసిన డిప్యూటీ సీఎం, మంత్రులుఖమ్మం,డిసెంబర్ 9 న సోనియాగాంధీ పుట్టిన రోజు సందర్భంగా వెలుగుమట్ల భూదాన్ భూముల లబ్ధిదారులు సామూహిక గృహప్రవేశం జరుపుకోవాలని, ఆ దిశగా ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన అవసరమైన చర్యలు చేపడుతుందని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావులు తెలిపారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావులు వెలుగుమట్ల భూ నిర్వాసితుల్లో అర్హులకు పట్టాలు, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను అందజేశారు.డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూలి ప్రతి నిరుపేద కుటుంబానికి సొంత ఇండ్లు ఉండాలని నిర్ణయం తీసుకుని తమ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. హౌసింగ్ శాఖ ద్వారా 4 లక్షల 50 వేల ఇందిరమ్మ ఇండ్లను 22 వేల 500 కోట్లతో మంజూరు చేశామన్నారు. ప్రతి వారం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రభుత్వం బిల్లులు విడుదల చేస్తుందని తెలిపారు. పేదలకు న్యాయం జరగాలనే ఉద్దేశ్యంతో పనిచేస్తున్న ప్రభుత్వంపై కొంత మంది కావాలని బురద చల్లుతున్నారని తెలిపారు. పేదల నిస్సహాయత ఆసరాగా తీసుకొని సమాంతరమైన వ్యవస్థ ఏర్పాటు చేసి త్రాగునీరు, బడి, విద్యుత్ సదుపాయం వంటి సౌకర్యాలు లేకుండా పేదలు భయం లోనే బ్రతికేలా విష వలయం పన్నారని డిప్యూటీ సీఎం అన్నారు. పేదలు ఆత్మగౌరవంతో జీవించాలనే లక్ష్యంతో తమ ప్రభుత్వం నేడు పట్టాలు అందిస్తుందని అన్నారు. పేదల కోసం పనిచేస్తున్న ప్రభుత్వంపై కొంతమంది కావాలని దురుద్దేశంతో సామాజిక మాధ్యమాలలో విష ప్రచారం చేస్తున్నారని, ఎవరు ఏం ప్రచారం చేసిన పేదలకు న్యాయం జరగాలనీ అంతిమ లక్ష్యాన్ని సాధించే దిశగా తాము పని చేస్తున్నట్లు తెలిపారు.రాజకీయ దురుద్దేశాలు, ప్రభుత్వాన్ని విమర్శించారు అనే పట్టింపులు లేకుండా అర్హులైన 412 మంది నిరుపేద కుటుంబా లకు ఒకేసారి ఇందిరమ్మ ఇండ్లను నేడు మంజూరు చేస్తున్నామని తెలిపారు. పేదలను అనేకమంది అనేకసార్లు వచ్చి బెదిరించే వారని, భయాందోళనల మధ్య గతంలో వారు గడిపారని, ఆ పరిస్థితికి నేడు ప్రజా ప్రభుత్వం స్వస్తి పలికిందని తెలిపారు.ప్రభుత్వం అందించిన పట్టాలలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం భూమి పూజ కార్యక్రమం గురువారం జరుపుకోవాలని ఆయన సూచించారు. డిసెంబర్ 9 న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, ఇతర మౌళిక వసతులు పూర్తి చేసి ముఖ్యమంత్రి చేతుల మీదుగా గృహ ప్రవేశ కార్యక్రమం నిర్వహించు కోవాలన్నారు. పేదల పట్ల తమ ప్రభుత్వానికి ఉన్న కమిట్మెంట్ ను పది సంవత్సరాల పాటు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరిట మోసం చేసిన ప్రతిపక్షాలు ప్రశ్నించడం హాస్యాస్పదమని, ప్రభుత్వాన్ని ప్రశ్నించే అర్హత తమకు ఉందా అని ఆత్మవిమర్శ చేసుకోవాలని డిప్యూటీ సీఎం హితవు పలికారు. పేదల నిస్సహాయతను ఆసరాగా చేసుకుని డబ్బులు వసూలు చేసిన ప్రతి ఒక్కరికి కఠిన శిక్ష పడేలా చూస్తామని, ప్రతి ఒక్క రూపాయి నిందితుల నుంచి వసూలు చేసి బాధితులకు పంపిణీ చేసేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రపంచ స్థాయి పోటీలకు సన్నద్ధమయ్యే విధంగా మన విద్యార్థులను తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ గురుకులాలను నిర్మిస్తుందని తెలిపారు. వెలుగు మట్ల భూదాన్ భూములలో పేదలకు పంచగా మిగిలిన భూమిలో తెలంగాణ పబ్లిక్ స్కూల్, స్కూల్స్ పక్క భవనాలకు ఆ స్థలం ఉపయోగిస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు. వెలుగుమట్ల లబ్ధిదారులు నేటి నుంచి నిర్భయంగా ఉండాలని, మోడల్ కాలనీగా తయారు చేసి అందించే బాధ్యత తాము తీసుకుంటామని తెలిపారు.రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూలి మార్చి 1, 2026 నాడు ఇచ్చిన మాట ప్రకారం నిరుపేదలైన లబ్ధిదారులకు సీఎం, కేబినెట్ సహచరుల సహకారంతో 311 మంది ఇంటి స్థలం లేని వారికి ఇండ్ల పట్టాలు, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రం, సొంత ఊరిలో స్థలం ఉన్న మరో 101 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లను ఎటువంటి భేషజాలు లేకుండా ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు.ఫిబ్రవరి 24న వెలుగుమట్ల ఇండ్ల కూల్చివేతలు జరిగిన తర్వాత ప్రధాన ప్రతిపక్ష నాయకులు వచ్చి మొసలి కన్నీరు కార్చారని మంత్రి ఎద్దేవా చేశారు. 2023 జూలై నెలలో ఎన్నికల కంటే ముందు వెలుగు మట్ల ప్రాంతంలో కూల్చివేతలకు గత ప్రభుత్వం పాల్పడింది వాస్తవం కాదా, 9 సంవత్సరాలుగా పేదలు ఎటువంటి వసతులు లేకుండా నివసిస్తుంటే చూస్తూ ఊరుకున్నారు తప్ప ఎటువంటి పట్టాలు పంపిణీ చేయలేదని తెలిపారు.పది సంవత్సరాలు రాష్ట్రాన్ని పరిపాలించే సమయంలో పేదలకు పట్టాలు ఇవ్వాలనే బుద్ధి జ్ఞానం ఎందుకు రాలేదని మంత్రి విమర్శించారు. గత పాలకులకు విశాల హృదయం లేదని, తమ ప్రభుత్వం ప్రజల కష్టాలను చూసి చలించి నేడు పట్టాలు పంపిణీ చేస్తున్నామని అన్నారు. ప్రజా ప్రభుత్వం గురించి మాట్లాడే నైతిక హక్కు ప్రతిపక్షానికి లేదని స్పష్టం చేశారు.ప్రతిపక్ష నాయకులు మా ప్రభుత్వం వస్తుందని పగటి కలలు కంటున్నారని, అనేక ఎన్నికల ఫలితాలు వస్తున్నప్పటికీ మార్పు చెందకుండా కక్ష పూరిత మనస్తత్వం తో ప్రవర్తిస్తున్నారని అన్నారు. 10 సంవత్సరాల పాటు పేదలను పట్టించు కోలేదని, ప్రస్తుత ప్రజా ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు పేదలకు ఇస్తుందని అన్నారు.త్రాగునీరు, రోడ్లు, ఫంక్షన్ హాల్, షాపింగ్ కాంప్లెక్స్, స్కూల్, విద్యుత్ సరఫరా వంటి అనేక మౌళిక వసతుల వసతుల పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తామని అన్నారు. గత 8 సంవత్సరాలుగా పేదలు ఇబ్బందులు పడిన మాట వాస్తవమేనని, ఆ సమస్యలకు నేడు పరిష్కారం లభిస్తుందని, అర్హులైన బాధితులు ఎవరైనా ఇంకా మిగిలి ఉంటె వారికి కూడా తమ ప్రభుత్వం తప్పని సరిగా ఇండ్లు మంజూరు చేస్తుందని అన్నారు. పేదలను మోసం చేసి దళారులు వసూలు చేసిన డబ్బు ఒక్క రూపాయి కూడా వదలకుండా పూర్తి స్థాయిలో వసూలు చేసి బాధితులకు అందించాలని మంత్రి పోలీస్ కమీషనర్ ను ఆదేశించారు. వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూలి పేదలను కొంత మంది ముఠాగా ఏర్పడి మోసం చేస్తే గత పాలకులు పట్టించుకోలేదన్నారు. తెలంగాణ భూదాన్ యజ్ఞ బోర్డు పేరిట ఇచ్చిన పత్రాలు బోగస్ అని, సిసిఎల్ఏ ఆ భూములు స్వాధీనం చేసుకోవాలని ఆదేశాలు జారీ చేసిందన్నారు. లాఠీ ఛార్జ్ లేకుండా అక్రమ నిర్మాణాలు కూల్చివేసి దగా కోరులను తరిమివేశామని మంత్రి తెలిపారు. నిరుపేదలకు వెలుగు మట్ల భూదాన్ భూములలో భూ పట్టాలు పంపిణీ చేస్తున్నామని, పిల్లల భవిష్యత్తు కోసం ఇక్కడ మోడల్ స్కూల్ నిర్మిస్తామని చెప్పారు. యుద్ధ ప్రాతిపదికన రహదారులు, విద్యుత్, మంచి నీరు, రోడ్లు, డ్రైయిన్ వంటి మౌళిక వసతుల కల్పన పనులు పూర్తి చేస్తామన్నారు.డిసెంబర్ 9న సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా ముఖ్యమంత్రి గారిని తీసుకువచ్చి భూ దాన్ భూములలో నూతనంగా చేపట్టే 311 మంది లబ్ధిదారుల కాలనీ ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. నిరుపేదలకు న్యాయం చేయాలనే ఉద్దేశ్యంతో కొంత ఇబ్బంది పడట జరిగిందని ఆయన తెలిపారు. అనధికారికంగా నిరుపేదలు నివసించే దుస్థితి రాకుండా అవసరమైన మౌళిక వసతులు కల్పిస్తామని అన్నారు. 311 మంది లబ్ధిదారులే కాకుండా మరో 101 మంది నిరుపేదలకు వారి సొంత ఊరిలో ఉన్న స్థలంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసామని అన్నారు. చివరి లబ్ధిదారుడి వరకు ఇండ్లు ఇచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, వెలుగుమట్ల కాలనీ అద్భుతంగా తీర్చి దిద్దుతామని, పేదల దగ్గర డబ్బులు వసూలు చేసిన దళారుల వివరాలు పోలీసులకు అందించాలని, వారికి కఠిన శిక్ష పడేలా చూస్తామని మంత్రి స్పష్టం చేశారు. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మాట్లాడుతూలి వెలుగు మట్ల భూదాన్ భూములకు సంబంధించి పెద్ద భూ మాఫియా నడుస్తుందని, ప్రజల దగ్గర నుంచి డబ్బులు వసూలు చేసిన వారిపై కేసులు నమోదు చేయాలన్నారు. 311 మంది నిరుపేదలకు పట్టాలు, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. నిరుపేదలు నివసించే కాలనీలో ఇండ్లతో పాటు పార్క్, రోడ్డు, స్కూలు, విద్యుత్తు, త్రాగు నీరు వంటి మౌళిక సదుపాయాల పనులు కూడా వేగవంతంగా పూర్తి అయ్యేలా చూడాలన్నారు. ప్రత్యేక కేసు క్రింద పరిగణించి ఇంటి నిర్మాణానికి మంజూరు చేసే నిధులు పెంచాలని ఆయన విజ్ఞప్తి చేశారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి వెలుగుమట్ల భూదాన్ భూముల నిర్వాసితుల బాధితులలో పారదర్శకంగా చేపట్టిన సర్వే ద్వారా అర్హులుగా గుర్తించిన 311 మంది లబ్ధిదారులకు నేడు డిప్యూటీ సీఎం, మంత్రుల చేతుల మీదుగా వెలుగు మట్లలో ఇంటి స్థలాలతో పాటు ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు పంపిణీ చేస్తున్నామన్నారు. వెలుగుమట్ల భూదాన్ భూములలో లేఔట్ వేసి 311 ప్లాట్ లు చేశామని, లబ్ధిదారులకు పారదర్శకంగా సాఫ్ట్ వేర్ తో మానవ ప్రమేయం లేకుండా ర్యాండమైజేషన్ ద్వారా ప్లాట్ లు కేటాయించామని తెలిపారు. 1953 రికార్డుల ప్రకారం 147, 148, 149 సర్వే నెంబర్ లో 31 ఎకరాల 7 గుంటల భూమినీ రాజా రామారావు భూదాన్ ఉద్యమంలో దానం చేశారని తెలిపారు. ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్ మాట్లాడుతూలి 2014లో కత్తి రామ చంద్రయ్య, ముత్తయ్య, కల్లూరి కృష్ణ, బాబురావు, ఇతరులు ఇలా 21 మంది సభ్యులు కలిసి ఒక సంఘం తయారు చేసి భూదాన్ భూములను కబ్జా చేసి పేదల దగ్గర నుంచి 30 వేల నుంచి మూడు లక్షల రూపాయల వరకు వసూలు చేసి భూమి పట్టాలు ఇస్తామని అక్రమణలు చేయించా రని, వీరిపై ఇప్పటివరకు 26 కేసులు నమోదు చేసి 11 మందిని అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. కల్లూరు కృష్ణ ఇంటిలో చేపట్టిన తనిఖీ లలో మూడు కోట్ల రూపాయల వరకు పేదల నుంచి వసూలు చేసినట్లు ఆధారాలు లభించాయని, వీరి ఆస్తులు వివరాలు సేకరించి వాటి ద్వారా పేదల నుంచి వసూలు చేసిన డబ్బు రికవరీ కు ప్రయత్నం చేస్తామని సిపి తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న వెలుగు మట్ల లబ్ధిదారులు మాట్లాడుతూలి గత 8 సంవత్సరాలుగా భూదాన్ భూములలో ఉంటున్నప్పటికీ రోడ్లు, కరెంట్, త్రాగునీరు వంటి మౌళిక వసతులు లేక చాలా ఇబ్బందులు పడ్డామని, నేడు అన్ని వసతులతో కూడిన లేఔట్ లో తమకు ఇంటి స్థలాలు కేటాయించి ఇందిరమ్మ ఇండ్ల పథకానికి ఎంపిక చేయడం సంతోషంగా ఉందని, నిరుపేదలైన తమను అర్హులుగా ఎంపిక చేసి పట్టాలు పంపిణీ చేసినందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.దళారులు కొంతమంది పార్టీ ఫండ్, విద్యుత్ పోల్స్, భూమి రెగ్యులరైజ్ కోసమని తమ దగ్గర నుంచి డబ్బులు వసూలు చేశారని, ప్రజలను మోసం చేస్తున్న వారికి శిక్ష పడే విధంగా చూడాలని మంత్రులను లబ్ధిదారులు కోరారు.ఈ కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, కార్పొరేషన్ చైర్మన్లు రాయల నాగేశ్వరరావు, నాయుడు సత్యనారాయణ, ఖమ్మం మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, నగర డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.





# "ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక" కార్యక్రమాన్ని బాధ్యతగా కొనసాగించాలి

జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.



నిర్మల్ : లోకల్ గైడ్ :ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని బాధ్యతగా కొనసాగించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, లక్ష్మణచందా మండలం పొట్టపల్లి (కె) గ్రామంలో ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో చేపట్టిన ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. స్థానికులతో కలిసి చీపురుతో పరిసరాలు శుభ్రం చేశారు. కొడవలితో పిచ్చి మొక్కలను తొలగించారు. ప్రతిరోజు బాధ్యతగా ప్రజలంతా తమ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అనంతరం గ్రామస్తులతో కలెక్టర్ మాట్లాడుతూ, 99 రోజుల ప్రత్యేక కార్యక్రమాలలో గ్రామస్తులు, అధికారులు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున భాగస్వామ్యం కావాలని తెలిపారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల వ్యాధులు రాకుండా ఉంటాయని తెలిపారు. అర్హత ఉన్న మహిళలందరూ మహిళా సంఘాల్లో చేరి, తద్వారా లభించే రుణాల వల్ల ఆర్థికంగా ఎదగాలని పేర్కొన్నారు. 99 రోజుల ప్రత్యేక కార్యక్రమాల్లో భాగంగా, గ్రామస్తులకు ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఆసక్తి ఉన్న మహిళా సంఘాల సభ్యులకు వివిధ వస్తువుల తయారీలో శిక్షణను ఇప్పించి, మార్కెటింగ్ చేసుకునే విధంగా ప్రోత్సహిస్తామని అన్నారు. గ్రామస్తులు ఎవరూ కూడా తమ పిల్లలకు నిర్ణీత వయసు దాటనిదే వివాహాలు చేయరాదని సూచించారు. ఆ తర్వాత, నర్సరీలో పెంచుతున్న మొక్కలను పరిశీలించారు. ప్రతిరోజు సమయం ప్రకారం మొక్కలకు నీటిని అందిస్తూ, మొక్కలను సరిగ్గా పెంచాలని పేర్కొన్నారు. మొక్కల పెంపకం కు సంబంధించి రిజిస్టర్ పరిశీలించారు. సమీపంలోనే గల మండల ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేశారు. విద్యార్థులతో మాట్లాడి, రోజు పాఠశాలకు రావాలని చెప్పారు. బోర్డుపై రాసిన అక్షరాలను వారితో చదివించారు. పిల్లలకు ప్రతిరోజు మెనూ ప్రకారం మంచి ఆహారాన్ని అందించాలన్నారు. చిన్నారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. పాఠశాల మరమ్మత్తుల విషయమై ఉపాధ్యాయులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిపిఓ శ్రీనివాస్, డీఈఓ భోజన్న, జెడ్పి సిఈఓ శంకర్, ఆర్డబ్ల్యూఎస్ ఈఈ సందీప్, తహసిల్దార్ సరిత, ఎంపీడీవో రాధా రాథోడ్, గ్రామ సర్పంచ్ ముఖేష్, పంచాయతీ కార్యదర్శి ప్రియాంక, ఇతర అధికారులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# నేటి. బాలలే రేపటి పౌరులు

. రాధికా లక్ష్మారెడ్డి



లోకల్ గైడ్ నాగర్ కర్నూల్ జిల్లా లోకల్ గైడ్ : నాగర్ కర్నూల్ జిల్లా తాడూర్ మండల పరిధిలోని ఇతోల్ గ్రామం లో 8లక్షలరూపాయలతో జిల్లా పరిషత్ పాఠశాల లో భోజన శాల సమావేశ మందిరం నాగర్ కర్నూల్ పట్టణం లోని రాఘవేంద్ర హాస్పిటల్ యాజమాన్యం ఐతీ రాధికా లక్ష్మారెడ్డి వారి



తండ్రి సత్తవరం శ్రీనివాస్ రెడ్డి జ్ఞాపకార్థమ్ నిర్మాణం చేయించి ప్రారంభించారు ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ విద్యార్థుల అభ్యున్నతికి తమ వంతు కర్తవ్యంగా ఉడుతా భక్తి గా ఈ కార్యక్రమం తీసుకున్నట్లు తెలిపారు తాము చిన్న తనం లో వున్న సమయంలో పాఠశాలలో ఎన్నో సమస్యలు ఉండేవని అన్నారు నేటిబాలలే రేపటి పౌరులు అనే సూక్తి తనను ఎంతగానో ప్రభావితం చేసిందని అన్నారు అందుకే ఇంత ఖర్చు తో మా స్వగ్రామంలో ఈ అభివృద్ధి కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు నేడు మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులకు వసతులు కల్పించి విద్యార్థులు రాణించేలా గ్రామంలో వున్న పెద్దలు నిర్ణయం తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ సంధ్య, ఉప సర్పంచ్ లక్ష్మి, గ్రామ పూజారి వెల్దండ హరి కృష్ణ, గ్రామ పెద్దలు నర్సింహా రెడ్డి, లక్ష్మయ్య, రాంరెడ్డి తిరుపతి రెడ్డి రామ్ కిషన్ అఖిల్ శివాజీ తదితరులు పాల్గొన్నారు

# ప్రజాపాలన అట్టర్ ఫ్లాప్ - ప్రగతి ప్రణాళిక' ఓ పెద్ద ట్రాప్!

పాత దరఖాస్తులకే దిక్కులేదు - మళ్ళీ కొత్త నాటకాలా?


కాంగ్రెస్ సర్కార్‌పై విరుచుకుపడ్డ బీఆర్ఎస్ యువజన నాయకుడు నారం రాజశేఖర్



అశ్వారావుపేట, లోకల్ గైడ్ : కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక అంతా పచ్చి అబద్ధమని, ప్రజలను మరోసారి వంచించేందుకే ఈ కొత్త డ్రామాకు తెరలేపారని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గ బీఆర్ఎస్ యువజన నాయకులు, మాజీ సర్పంచ్ నారం రాజశేఖర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మల్లాయిగూడెంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వ తీరును ఎండగట్టారు. అధికారంలోకి వచ్చిన కొత్తలో ఆరు గ్యారెంటీల పేరుతో ఊరూరా తిరిగిన ప్రభుత్వం, లక్షలాది దరఖాస్తులను సేకరించింది. తీరా చూస్తే ఆ దరఖాస్తులన్నీ ఇప్పుడు అధికారుల అల్మారాల్లో, చెత్తబుట్టల్లో మూలుగుతున్నాయన్నారు. పాత దరఖాస్తులకే అతీగతీ లేనప్పుడు, మళ్ళీ ప్రగతి ప్రణాళిక 99 రోజులు అంటూ ప్రజల ముందుకు వెళ్లడం సిగ్గుచేటని రాజశేఖర్ విమర్శించారు. వైఫల్యాలను కప్పిపుచ్చేందుకు, ప్రభుత్వంపై ప్రజల్లో పెరుగుతున్న వ్యతిరేకతను పక్కదారి పట్టించేందుకే ఈ కొత్త కార్యక్రమాలు చేపడుతున్నారని ఆయన ఆరోపించారు. అసాధ్యమైన హామీలతో అధికారంలోకి వచ్చి, రెండేళ్లు గడుస్తున్నా ప్రజలకు ఒరిగిందేమీ లేదని, ఇచ్చిన వాగ్దానాల అమలుపై చిత్తశుద్ధి లేని ప్రభుత్వం, కేవలం కాలయాపన చేసేందుకే ఇలాంటి ప్రచార కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తోందని, ప్రగతి ప్రణాళిక ఒక అబద్ధమని, ఇది అబద్ధాల పునాదులపై నిర్మించిన ప్రచారమని, దీనిని నమ్మడానికి ప్రజలేమీ అమాయకులు కారని ఆయన తెలిపారు. అసమర్థ పాలనతో ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీయాల్సిన సమయం వచ్చిందని రాజశేఖర్ పిలుపునిచ్చారు. ప్రగతి పేరుతో చేసే ఆర్భాటాలను ప్రజలు నమ్మవద్దని, వాగ్దానాల అమలు కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని ఆయన కోరారు.

# రాజేంద్రనగర్ జోన్ పరిధిలో మున్సిపల్ కార్మికుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న అధికారులు.

-తెలంగాణ కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి.



రాజేంద్ర నగర్, ( లోకల్ గైడ్ ): నేషనల్ హైవే మీద ఎలాంటి భద్రత లేకుండా పారిశుధ్య కార్మికులతో అధికారులు పనులు చేయించడంతో ప్రమాదం జరిగి ప్రాణాలు పోయే ప్రమాదముందని తెలంగాణ కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ యూనియన్ (ఏ ఐ టి యూ సి ) రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి అన్నారు బుధవారం ఉదయం మేడ్చల్ జిల్లా జవహర్ నగర్ లో తెల్లవారుజామున పారిశుధ్య విధులు నిర్వహిస్తున్న కార్మికుల పైకి ఓ కారు స్పీడ్ తో వచ్చి ఇద్దరు కార్మికులను డీ కొట్టడంతో తీవ్రంగా గాయపడ్డారని తెలిపారు.రాజేంద్రనగర్ జోన్ పరిధిలోని రాజేంద్రనగర్ సర్కిల్ పారిశుధ్య ఇన్చార్జి డిఈఈ రాంచందర్ రాజు, ఏఈఈ రాజేష్ లతో పారిశుధ్య కార్మికుల సమస్య పై మాట్లాడారు. నేషనల్ హైవే మీద ప్రమాదాలు జరుగుతే మిరే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని తెలిపారు.బెంగళూరు నేషనల్ హైవే మీద శంషాబాద్ ఎయిర్పోర్ట్ కు వాహనాలు శంషాబాద్ నుండి హైదరాబాద్ పోయే వాహనాలు అన్ని సుమారు 120 మరియు 130 స్పీడ్ తో వెలుతాయని, అనుకోకుండా కార్మికులకు వాహనాలు తగిలితే మాత్రం కార్మికుల ప్రాణాలు పోయే ప్రమాదం ఉందన్నారు. ఇప్పటికే రాజేంద్రనగర్ జోన్ పరిధిలోని కార్మికులను ప్రమాదాలు జరిగి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.అధికారులు ఇప్పటికైనా నేషనల్ హైవే మీద సెంటర్ డివైడర్లలో స్వీపింగ్ మిషన్లతో పారిశుధ్య పనులు చేయించాలి. పారిశుద్ధ కార్మికులతో విధులు నిర్వహించే దాంట్లో మాకు ఎలాంటి అభ్యంతరం లేదు కానీ వారి ప్రాణాలకు హాని కలగకుండా వారికి భద్రత కల్పిస్తూ విధులు చేయించుకోవాలి. లేనియెడల మా యొక్క యూనియన్ ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.



# నేడు పూసల్ పహాడ్ టాలెం ట్ టెస్ట్ బహుమతుల ప్రదానం



నారాయణపేట మార్చి 11:లోకల్ గైడ్ :జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన 2026 పుసల్ పహాడ్ టాలెంట్ టెస్ట్ విజేతలకు ఈ నెల 12న ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1:00 వరకు పట్టణంలోని శీలా గార్డెన్ లో బహుమతుల ప్రదానం ఇవ్వనున్నట్లు నిర్వాహకులు శ్రీ కృష్ణారెడ్డి తెలియజేశారు.ప్రభుత్వ పాఠశాలలో విభాగంలో 110 మార్కులతో మద్దూరు విద్యార్థిని పూర్వీక ప్రథమ స్థానం, 104 మార్కులతో ఎస్.భాస్కర్ ద్వితీయ స్థానం,వంద మార్కులతో వై.ఆంజనేయులు మూడో స్థానం పొందారు.ప్రైవేటు పాఠశాలల విభాగంలో కోసి శాంతి నికేతన్ విద్యార్థి జే. నికిత 109 మార్కులతో ప్రథమ స్థానం,నారాయణపేట రవితేజ విద్యార్థి ఎస్.వర్షిణి 108 మార్కులతో ద్వితీయ స్థానం,మద్దూరు గీతాంజలి విద్యార్థి బి.నందిని 107 మార్కులతో తృతీయ స్థానాన్ని పొందారు. వీరికి ప్రభుత్వ ప్రైవేటుకు వేరువేరుగా క్యాష్ అవార్డులు ఇవ్వనున్నట్లు తెలియజేశారు. 3000,2000,1000 నగదుతో పాటుజిల్లాలో టాలెంట్ టెస్ట్ లో పాల్గొన్న 119 పాఠశాల టాపర్లకు కు బహుమతి ఉంటుందని తెలియజేశారు. విజేతలు అందరూ తప్పక పాల్గొని ఇక్కడ పెద్దల మోటి వేషన్ మాటల ద్వారా ఇంకా ఎక్కువ మార్కులు తెచ్చు కునే విధంగా ఉపయోగ కరంగా ఉంటుందనీ తప్పక హాజరుకావాలని కోరారు.

# ఆర్థిక అక్షరాస్యతతో వృద్ధిలోకి రావాలి మహేశ్వర్ రెడ్డి



నారాయణపేట మార్చి 11:లోకల్ గైడ్ :ఆర్థిక అక్షరాస్యతతోనే అభివృద్ధి సాధ్యమని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఎఫ్ ఐ సి మహేశ్వర్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని వర్కూరు గ్రామంలో ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ ఐ సి మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ద్వారా అందిస్తున్న జనరల్ పాలసీలను ఖాతాదారులు అందరూ తీసుకోవాలని సూచించారు.అలాగే సైబర్ నేరాలపై అవగాహన కల్పి స్తూ, బ్యాంకు నుంచి ఎవరైనా ఫోన్ చేసి ఓ టి పి అడిగితే ఎట్టి పరిస్థితుల్లోనూ చెప్పకూడదని హెచ్చరించా రు. చిన్నపిల్లల చేతికి మొబై ల్ ఫోన్ ఇవ్వకూడదని, అనుమానాస్పదమైన లింకులు వస్తే వాటిని ఓపెన్ చేయకూడదని తెలిపారు. అలా చేస్తే ఖాతాల్లో ఉన్న డబ్బులు కోల్పోయే ప్రమా దం ఉంటుందని చెప్పారు.బ్యాంకు ద్వారా అందిస్తున్న పీఎం జీ జే బి వై ,పీఎం ఎస్ బి వై ఇతర బీమా పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతి ఖాతాదా రు ఈ పాలసీలను బ్యాంక్ మిత్ర వద్ద లేదా తమ హోమ్ బ్రాంచ్‌లో తప్పనిసరిగా చేసు కోవాలని సూచించారు. కళా జాత బృందం మ్యాజిక్ ప్రద ర్శన ద్వారా గ్రామ ప్రజలకు మోసగాళ్ల నుంచి జాగ్రత్తగా ఉండాలని అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ సార్ మాట్లాడుతూ బ్యాంకులో పెండింగ్‌లో ఉన్న ఆర్ ఈ కే వై సి ప్రక్రియను ఖాతాదా రులు అందరూ త్వరగా పూర్తి చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఎఫ్ ఓ బ్యాంకు అధికారులు కలిసి పసుల శాంతమ్మ కు బీమా క్లెయిమ్ కింద రెండు లక్షల రూపాయలు చెక్కును అంద జేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బి. లక్ష్మప్ప, ఉప సర్పంచ్ బన్నమ్మ, రవీందర్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు కే. అంజప్ప, బ్యాంక్ మిత్ర జి. కృష్ణ, తాయప్ప, కేశవరెడ్డి, రామచంద్రారెడ్డి, పతికిష్టయ్య, అనిల్ కుమార్ రెడ్డి, ఉషనోళ్ల వెంకటప్ప మరియు ఇతర గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ఆదివాసీల ఆకలి కేక - పాలకుల చెవికి ఎక్కేనా?

రామన్నగూడెం

భూపోరాటంలో తేలని పంచనామా!

మార్చి 16 నుండి కలెక్టరేట్ ముట్టడికి సన్నద్ధం!



అశ్వారావుపేట, లోకల్ గైడ్ : తమ భూమి కోసం వారు చేస్తున్నది పోరాటం కాదు, అది వారి ఉనికి కోసం సాగిస్తున్న యుద్ధం. అశ్వారావుపేట మండలం రామన్నగూడెం గ్రామ ఆదివాసీలు దశాబ్దాలుగా సాగిస్తున్న భూపోరాటం ఇప్పుడు మరో కీలక దశకు చేరుకుంది. అటవీ, రెవెన్యూ అధికారుల దోబూచులాట మధ్య నలిగిపోతున్న గిరిజన రైతులు, ఈ నెల 16 నుండి జిల్లా కలెక్టరేట్ సాక్షిగా 'చావో రేవో' తేల్చుకోవడానికి సిద్ధమయ్యారు. గత ఏడాది అక్టోబరులో జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఆదివాసీలు చేపట్టిన నిరవధిక దీక్షకు తలొగ్గిన యంత్రాంగం, సర్వే నెంబర్లు 30, 36, 39 లలో జాయింట్ సర్వేకు ఆదేశించింది. అక్టోబర్ 6 నుండి 15 వరకు సాగిన ఈ సర్వేలో అటవీ, రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపారు. సర్వే అనంతరం వెంటనే పంచనామా పత్రాలు సిద్ధం చేసి, అర్హులైన ఆదివాసీలకు భూములు అప్పగించాలని అప్పటి కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. కానీ, నెలలు గడుస్తున్నా ఆ పంచనామా పత్రాలు కార్యాలయాల ఫైళ్లలోనే మగ్గిపోతున్నాయి తప్ప, రైతు చేతికి అందడం లేదు. ఫిబ్రవరి 24న మరోమారు కలెక్టర్, ఐటీడీఏ పీఓ సహా సంబంధిత అధికారులందరికీ వినతి పత్రాలు సమర్పించినా పరిస్థితిలో మార్పు రాలేదు. మా భూమిలో మమ్మల్ని సాగు చేసుకోనివ్వడం లేదు. సర్వే అయిపోయింది, అన్నీ తేలాయి, అయినా పట్టా భూమి మాకు అప్పగించడానికి అధికారులకు మనసు రావడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మార్చి 15లోపు సమస్య పరిష్కారం కాకపోతే, 16వ తేదీ నుండి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ ఎదుట శాంతియుతంగా నిరవధిక నిరాహార దీక్ష చేపట్టనున్నట్లు ఆదివాసీలు ప్రకటించారు. ఈ పోరాటం ఈసారి కేవలం రైతులకు మాత్రమే పరిమితం కాదు మహిళలు, వృద్ధులు, యువత భారీ సంఖ్యలో పాల్గొంటున్నారు. అంగన్‌వాడీ, గిరిజన పాఠశాలల విద్యార్థులు సైతం తమ తల్లిదండ్రుల హక్కుల కోసం దీక్షా శిబిరానికి తరలివస్తున్నారు. పగలు, రాత్రి తేడా లేకుండా సమస్య పరిష్కారమయ్యే వరకు వెనక్కి తగ్గేదే లేదని గిరిజన లోకం హెచ్చరిస్తోంది. సర్వే పూర్తయిన తర్వాత పంచనామా పత్రాలు ఇవ్వడానికి అభ్యంతరం ఏమిటి? ఆదివాసీల హక్కుల గురించి వేదికల మీద మాట్లాడే పాలకులు, క్షేత్రస్థాయిలో వారిని ఎందుకు విస్మరిస్తున్నారు? చిన్న పిల్లలను కూడా రోడ్డు మీదకు తెచ్చే పరిస్థితిని యంత్రాంగం ఎందుకు కొనితెచ్చుకుంటోంది? రామన్నగూడెం ఆదివాసీల భూసమస్య కేవలం రెవెన్యూ లెక్కల వ్యవహారం కాదు, అది వారి జీవనాధారం. ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం స్పందించి, 16వ తేదీ లోపు సానుకూల నిర్ణయం తీసుకోకపోతే, కలెక్టరేట్ ప్రాంగణం ఆదివాసీల ఆక్రందనలతో దద్దరిల్లక తప్పదని రామన్నగూడెం ఆదివాసి గిరిజనులు హెచ్చరిస్తున్నారు.

# దొంతికుంటను మింగేస్తున్న రియల్ రాబందులు?

35 ఎకరాల చెరువు 23కు కుదింపు!

ఆయకట్టు రైతుల నోట్లో మట్టి!

మినీ ట్యాంక్ బండ్ ముసుగులో ఆక్రమణలకు చట్టబద్ధత?

అధికారుల మౌనం - అశ్వారావుపేట అస్తిత్వం ప్రశ్నార్థకం!



అశ్వారావుపేట, లోకల్ గైడ్ :అశ్వారావుపేటకు గుండెకాయ లాంటి దొంతికుంట చెరువు ఇప్పుడు అక్రమార్కుల కబంధ హస్తాల్లో చిక్కుకొని విలవిలలాడుతోంది. ఒకప్పుడు ఊరి దాహాన్ని తీర్చి, భూగర్భ జలాలను కాపాడిన ఈ జలవనరు, ఇప్పుడు కాసుల కక్కుర్తికి బలైపోతోంది. సుమారు 35 ఎకరాల విస్తీర్ణంలో అలరారిన ఈ చెరువు, నేడు కేవలం 23 ఎకరాలకు పరిమితమైందంటే ఆక్రమణలు ఏ స్థాయిలో జరిగాయో అర్థం చేసుకోవచ్చు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం చెరువు గరిష్ట నీటి మట్టం పరిధిలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టకూడదు, కానీ అశ్వారావుపేటలో ఈ నిబంధనలు కేవలం కాగితాలకే పరిమితమయ్యాయి. శిఖం భూములను రాత్రికి రాత్రే మట్టితో పూడ్చివేసి, భారీ అపార్ట్‌మెంట్లు, షాపింగ్ కాంప్లెక్స్‌లు నిర్మించారు. పేదవాడు చిన్న గుడిసె వేసుకుంటే జెసిబిలతో దూసుకొచ్చే యంత్రాంగం, కోట్ల విలువైన అక్రమ కట్టడాల వైపు కన్నెత్తి కూడా చూడకపోవడం వెనుక ముడుపుల మత్తు ఉందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దొంతికుంట కింద ఉన్న సుమారు



80 ఎకరాల ఆయకట్టు రైతుల పరిస్థితి ఇప్పుడు అగమ్యగోచరంగా మారింది. 11 ఎకరాల సాగు భూమిని రియల్ ఎస్టేట్ వెంచర్లుగా మార్చే క్రమంలో, పొలాలకు నీరందించే ప్రధాన కాలువలను 7 అడుగుల మేర మట్టి పోసి పూడ్చివేశారు. పక్కనే ఉన్న రైతుల అనుమతి లేకుండా, సాగునీటి రక్షణను విస్మరించి ఇరిగేషన్ శాఖ వారు 'నో అబ్జెక్షన్ సర్టిఫికేట్' ఎలా ఇచ్చారని రైతులు ప్రశ్నిస్తున్నారు. ఆర్ అండ్ బి రహదారి వెంబడి ఉన్న డ్రైనేజీలను మూసివేయడంతో, వర్షపు నీరు వెళ్లే దారి లేక నేరుగా పంట పొలాల్లోకి చొచ్చుకువస్తోంది. మినీ ట్యాంక్ బండ్ అభివృద్ధి కోసమా? అక్రమాలను కప్పిపుచ్చేందుకా అని రైతుల ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వం రూ. 5 కోట్లతో చేపట్టిన మినీ ట్యాంక్ బండ్ పనులు ఇప్పుడు అనేక అనుమానాలకు తావిస్తున్నాయి. ఫుల్ ట్యాంక్ లెవెల్, బఫర్ జోన్లను పక్కాగా నిర్ధారించి సర్వే రాళ్లు పాతకుండానే పనులు మొదలుపెట్టడం ఆక్రమణదారులను రక్షించడానికేనని స్పష్టమవుతోంది. ఆక్రమణలు బయటపడకుండా ఉండేందుకే యుద్ధ ప్రాతిపదికన చెరువులోని నీటిని తోడివేస్తున్నారని, దీనివల్ల భూగర్భ జలాలు అట్టడుగుకు పోయి భవిష్యత్తులో జల సంక్షోభం తలెత్తుతుందని పర్యావరణ ప్రేమికులు హెచ్చరిస్తున్నారు. అశ్వారావుపేట అస్తిత్వానికి ప్రతీక అయిన దొంతికుంటను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. ప్రజలు మరియు రైతులు ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నారు. యుద్ధ ప్రాతిపదికన ఎఫ్ టి ఎల్, బఫర్ జోన్లను నిర్ధారించి హద్దులు ఏర్పాటు చేయాలని, చెరువు భూమిని ఆక్రమించిన బడా బాబులపై, వారికి సహకరించిన అధికారులపై 'వాల్టా' చట్టం కింద చర్యలు తీసుకోవాలనీ, పూడ్చివేసిన పంట కాలువలను వెంటనే తెరిపించి, రైతులకు సాగునీటి భరోసా కల్పించాలని.అక్రమార్కుల ధన దాహానికి అశ్వారావుపేట భవిష్యత్తు బలికాకూడదని, ప్రజాధనం కబ్జాకోరుల అక్రమాలను సక్రమం చేయడానికి ఖర్చు కాకూడదని, జిల్లా కలెక్టర్



తక్షణమే జోక్యం చేసుకొని ఈ చెరువు దోపిడీకి అడ్డుకట్ట వేయాలని అశ్వారావుపేట రైతాంగం, ప్రజలు కోరుకుంటున్నారు.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499